www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 325 | శనివారం | 26-10-2024 | కరీంనగర్ Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00

నేడు మంత్రివర్గ సమావేశం

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం శనివారం సాయంత్రం 4 గంటలకు జరగనుంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో జరిగే మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉద్యోగులకు సంబంధించిన డిఎ ప్రకటన, జిఒ 317పైన మంత్రివర్గ ఉప సంఘం సమర్పించిన నివేదికను మంత్రివర్గం ఆమోదించే అవకాశం ఉన్నది. నూతన రెవెన్యూచట్టంతో పాటు నూతన రెవెన్యూ గ్రామ వ్యవస్థపై కూడా మంత్రివర్గం నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

పోలీసు కుటుంబ సభ్యుల విజయం

కానిస్టేబుళ్ల సెలవుల రద్దు తాత్కాలిక నిలిపివేత

ప్రజాపక్షం/హైదరాబాద్

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో ఉన్న విధానాన్ని అమలు చేయాలని కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల నుంచి చేస్తున్న ఆందోళన ఫలించింది. తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసు (బెటాలియన్ కానిస్టేబుళ్ళ)ల సెలవుల రద్దు నిర్ణయాన్ని పోలీసు శాఖ తాత్కాలికంగా వాయిదా వేసింది. కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల ఆందోళనల నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆందోళనలో భాగంగా ఆయా జిల్లాలతో పాటు శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడం, ఉద్రిక్తలకు దారి తీసింది. దీంతో పాటు రాత్రి 8 గంటలకు కొండాపూర్ లోని జాతీయ రహదారిపై వారి కుటుంబాలు ఒక్కసారిగా బైఠాయించడంతో ఆందోళన మరింత ముదిరింది. తమ భర్తలతో పోలీసు విధులు కాకుండా కూలీ పనులు చేయిస్తున్నారని కుటుంబ సభ్యులు ప్రధానంగా ఆరోపణలు చేశారు. పోలీసు విధులకు వాళ్లు చేస్తున్న పనికి సంబంధం లేదని పండగలకు కూడా ఇంటికి రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో డిజిపి జితేందర్ ప్రభుత్వంతో చర్చలు జరపడంతో సెలవుల రద్దు నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకూ ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. నేడో రేపో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ విషయంపై చర్చలు జరపాలని డిజిపి జితేందర్ నిర్ణయించారు.

దక్షిణాదికి ఏం చేశారు?

ఉత్తర, దక్షిణ భారతం మధ్య విభజనకు ప్రధాని మోదీ యత్నం

దేశ ప్రజలకోసం ఏ విప్లవం తీసుకువచ్చారు?

'ఎబిపి సదరన్ రైజింగ్ సమ్మిట్'లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లో గాంధీ ఐడియాలజీ సెంటర్

పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం

ప్రజాపక్షం / హైదరాబాద్

గతంలో కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో దక్షిణాదితో పాటు ఉత్తరాదికి మేలు జరిగింది, కానీ ప్రస్తుతం ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ఎబిపి సదరన్ రైజింగ్ సమ్మిట్‌ను సిఎంరేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దేశ అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్ర, ఆవశ్యకతపై సిఎం రేవంత్ రెడ్డి కీలకోపన్యాసం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశం అనే విభజన తేవడానికి ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప ప్రధాని మోదీ చేసిందేమిటని ప్రశ్నించారు. నెహ్రూ నుంచి మొదలుకుంటే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పి.వి.నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి అనేక మంది కాంగ్రెస్ ప్రధానులు దేశంలో అనేక సంస్కరణలు, విప్లవాలు తీసుకువచ్చారని, మరి మూడో సారి ప్రధాని అయిన మోదీ ఈ దేశ ప్రజల కోసం ఏ విప్లవం తీసుకువచ్చారని, దేశానికి ఏమి సేవలు చేశారని, ఎవరికి ప్రయోజనం చేకూర్చారో చెప్పాలని రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. పార్టీలను, ప్రభుత్వాలను మోదీ విడగొట్టారని, ప్రభుత్వాలు ఏర్పాటు చేసేందుకు పనిచేశారే కానీ ప్రజలకు మాత్రం ప్రధాని మోదీ పార్టీ ఏమీ చేయలేదని, కనీసం రైతులను కూడా పట్టించుకోవడంలేదని విమర్శించారు. గతంలో ఉత్తర భారతం నుంచి ప్రధాని అయితే, దక్షిణ భారతం నుంచి రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందని, కానీ ప్రధాని మోదీ హయాంలో ఇలాంటి సంప్రదాయాన్ని తుంగలో తొక్కారన్నారు. ఎన్‌డిఎ హయాంలో కేవలం అధికారంలోకి రావడానికి మాత్రమే ప్రధాని మోదీ పార్టీ ప్రయత్నాలు చేసిందే తప్ప దక్షిణాదికి తరువాయి 2లో

''తెలంగాణలో నాలుగు కోట్ల ప్రజలు ఎన్నుకుంటేనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మీకు నచ్చకుంటే ఇంట్లో కూర్చోండి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పనిచేయనివ్వండి. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలు అంతా గమనిస్తున్నారు. ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సర్కార్‌ను పడగొట్టాలని అనుకున్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలే నాకు మద్దతుగా నిలిచారు''

– సిఎం రేవంత్‌రెడ్డి

భారత్–చైనా సేనల ఉపసంహరణ షురూ

న్యూఢిల్లీ: తూర్పు లడాఖ్‌లోని డెమ్చోక్, దెస్పాంగ్ రెండు ఘర్షణ ప్రాంతాలలో మోహరించి ఉన్న భారత్–చైనా సేనలు వెనక్కు తరలివెళ్ళడం ప్రారంభమైంది. దీంతో నాలుగు సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య పరిష్కార పురోగతిలో పెద్ద పరిణామం సంభవించినట్లయింది. ఈ ప్రాంతాల నుండి ఇరు దేశాల సైన్యాలు వెనక్కు వెళ్ళిపోయే ఉపసంహరణ ప్రక్రియ మూడు, నాలుగు రోజుల్లో పూర్తికాగలదని అంచనావేస్తున్నారు. అక్టోబరు 28–29 తేదీ నాటికి ప్రక్రియ పూర్తవుతుందని భారత సైనిక వర్గాలు శుక్రవారంనాడు చెప్పాయి. తూర్పు లడాఖ్‌లో వాస్తవాధీన రేఖ వద్ద నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదంలో ప్రతిష్టంభన నెలకొంది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈనెల తరువాయి 2లో

జమ్ము కశ్మీర్ భద్రతలో కేంద్రం విఫలం : కాంగ్రెస్

న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో ఎన్‌డిఎ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విరుచుకుపడింది. భద్రతను కల్పించడంలో ఈ ప్రభుత్వ విధానాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించింది. ఘటనకు బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని, తక్షణమే ఆర్మీ సిబ్బందికి, సామాన్య పౌరులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది. గురువారం ఉగ్రవాదులు చేసిన దాడుల్లో ఇద్దరు జవాన్లు, ఇద్దరు ఆర్మీ పోర్టర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో జవాన్, పోర్టర్ గాయపడ్డారు. అఫ్రవాట్ రేంజ్ నుంచి నాగిన్ పోస్టువైపు వెళ్తున్న ఆర్మీ వాహనంపై బోట పథ్రి ప్రాంతంలో తరువాయి 12లో

మూసీ పరీవాహకంలోని పేదల ఇళ్లల్లో ఉంటా..

సిఎం సవాల్ స్వీకరిస్తున్నా

కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

మూసీ పునరు జీవానికి బిజెపి వ్యతిరేకం కాదని, పేదల ఇళ్లు కూల్చాలని చూస్తే మాత్రం ప్రతిఘటిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి హెచ్చరించారు. వస్తే మాత్రం ఊరుకోబోమన్నారు. మూసీ ప్రాంతంలోని ఇళ్లలో తాను నివసించాలన్న సిఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నామన్నారు. పేదల ఇళ్లను కూల్చే అలోచనను తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మూసీ పరీవాహక ప్రాంత పేదల ఇళ్లను తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ శుక్రవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బిజెపి ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎంపి ఈటెల రాజేందర్, బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎంఎల్ఎలు, కార్పొరేటర్లు, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మూసీకి ఇరువైపుల తరువాయి 2లో

మంత్రులు, ప్రతిపక్ష నేతల

ఫోన్ ట్యాపింగ్ : కెటిఆర్

ప్రజాపక్షం / హైదరాబాద్

సొంత మంత్రులు, ఎంఎల్ఏలతో పాటు ప్రతిపక్ష నేతల ఫోన్లను సిఎం రేవంత్‌రెడ్డి టాప్ చేయిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ఆరోపించారు. దీనిపై కెమెరాల ముందు లై డిటెక్టర్ పరీక్షకు రావాలని, లేదంటే బహిరంగంగా ఫోన్ ట్యాప్ చేయడం లేదని ప్రకటించాలన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఎబిపి న్యూస్ సదరన్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఎంపిక అనే కంటే మా ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని కెటిఆర్ అన్నారు. ఎక్కువ మంది పిల్లలను కనాలన్న చంద్రబాబు వ్యాఖ్యలపై స్పందిస్తూ ప్రస్తుత జనాభాకు తగ్గట్టుగా మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు.

ఒబిసి బిల్లు పెట్టేందుకు

కేంద్రంపై ఒత్తిడి తేండి

సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజాకు బిసి సంఘాల వినతి

ప్రజాపక్షం /హైదరాబాద్

పార్లమెంట్ లో ఒ బిసి బిల్లు ప్రవేశపెట్టడంతోపాటు , ఒబిసి కులగణన చేపట్టడం, కేంద్రంలో ఒబిసిల అభివృద్ధికి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపి వి. హనుమంత రావు నేతృత్వంలో తరువాయి 2లో

అభివృద్ధి ఫలాలు అందితేనే

గిరిజనుల్లో వెలుగులు

అందుకు అంతా భాగస్వాములు కావాలి : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ప్రజాపక్షం/భద్రాచలం

అభివృద్ధి ఫలాలు సమాజంలో అందరికీ అందాలని, ప్రధానంగా మారుమూల ప్రాంతాల్లో నిరుపేద గిరిజనులకు అందిననాడే వారి బతుకుల్లో వెలుగులు నిండి మెరుగైన జీవనం సాగుతుందని, ఇందుకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. కొత్తగూడెం భద్రాద్రి జిల్లా సమీకృత జిల్లా తరువాయి 2లో



హైడ్రా ఆర్డినెన్స్‌పై హైకోర్టులో పిటిషన్

ప్రజాపక్షం /హైదరాబాద్

హైడ్రాకు పలు విస్తృతాధికారాలు కట్టబెడుతూ ఈ నెల 4న ఆర్డినెన్స్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తరువాయి 12లో

2019 నుంచే సమస్యలు



ప్రజాపక్షం / హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ వద్ద గత 2019 నుంచే పలు సమస్యలు వచ్చాయని , ఈ క్రమంలోనే మేడిగడ్డ,

● అందుకే కుంగిపోయిన మేడిగడ్డ, లక్ష్మీ బ్యారేజీలు ● కాళేశ్వరం కమిషన్ ఎదుట నల్లా వెల్లడి

లక్ష్మీ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయని రామగుండం మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సి) నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. 18వ పిల్లర్ నుంచి 21వ పిల్లర్ వరకు బ్రిడ్జ్ వంగి పోయిందన్నారు. కాళేశ్వరం తరువాయి 12లో

నోబెల్ శాంతి బహుమతి విజేతకు జైలు శిక్ష పొడిగింపు!

టెహ్రాన్: నోబెల్ శాంతి బహుమతి పొందిన మహిళా హక్కుల కార్యకర్త నర్గీస్ మహమ్మదీకి ఇరాన్ కోర్టు జైలు శిక్షను మరో ఆరు నెల లు పొడిగించిందని సమాచారం.. నర్గీస్‌ను విడుదల చేయాలన్న డిమాండ్‌తో ఏర్పడిన 'ఫ్రీ నర్గీస్ కొయలేషన్' విడుదల ప్రకటనను అనుసరించి, ఆమెకు తొలుత 30 నెలల జైలు శిక్ష విధించారు. ఈ ఏడాది జనవరిలో మరో 15 మరో నెలలు జత కలిపారు. తాజాగా ఆరు నెలల జైలు శిక్షను ఖాయం చేశా రు. గత ఏడాది నోబెల్ శాంతి మహుమతి పొందిన నర్గీస్ ఇరాన్‌లో మహిళా హక్కుల కోసం పోరాడుతున్నది. హిజాబ్ (తలపై ముసుగు) ధరించలేదని ౨౨ ఏళ్ల మషా అమీనీని పోలీసులు అరెస్టు చేయడం, కస్టడీలో ఉండగానే ఆమె మృతి చెందడం వంటి ఘటనలకు వ్యతిరేకంగా ఆమె గళం విప్పింది. దేశ వ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. ప్రభుత్వ నిర్ణయాలను ధిక్కరిస్తున్నదన్న కారణంగా అమెను అరెస్టు చేయగా, కోర్టు జైలు శిక్ష విధించింది. అధికారులు ఆమెను ఎవిన్ జైలుకు తరలించారు. కాగా, ఈ ఏడాది ఆగస్టు 6న తన వార్డులోనే ఉన్న ఒక మహిళను అధికారులు ఉరి తీయడాన్ని నర్గీస్ వ్యతిరేకించింది. జైలు లోనే నిరసన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై కోర్టు ఆమె జైలు శిక్షను మరో ఆరు నెలలు పొడిగించింది. నోబెల్ శాంతి బహుమతి పొందిన 19వ మహిళగా, ఇరాన్ తరఫున 2003లో షిరిన్ ఇబాదీ తర్వాత ఈ పురస్కారాన్ని అందుకున్న రెండో మహిళగా గుర్తింపు తెచ్చుకున్న 52 ఏళ్ల నర్గీస్ ఎన్నో అడ్డంకులను, శిక్షలను ఎదుర్కొన్నప్పటికీ తన పోరాటాన్ని ఆపలేదు. 52ఏళ్ల ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నదని, కాబట్టి వెంటనే విడుదల చేయాలని 'ఫ్రీ నర్గీస్ కొయలేషన్' తన ప్రకటనలో డిమాండ్ చేసింది. మహిళా హక్కులు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరింది.

లెబనాన్‌లో ముగ్గురు జర్నలిస్టులు.. గాజాలో 38 మంది పౌరులు..

ఇజ్రాయెల్ దాడుల్లో పెరుగుతున్న మృతులు

బీరూట్

గాజా

బీరూట్/గాజా: హిజ్బొల్లా ఏరివేత పేరుతో లెబనాన్ పై, హమాస్ అణచివేత పేరుతో గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తునే ఉంది. లెబనాన్‌పై జరిపిన తాజా దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులు మృతి చెందగా, గాజాలో 38 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయా రు. ఈ ఘటనలపై అంతర్జాతీయ సమాజం తీవ్రంగా స్పందించింది.

తక్షణమే కాల్పుల విరమణ పాటిం చి, చర్చలు మొదలుపెట్టాలని మరోసారి ఇజ్రాయెల్‌కు సూచించింది. అసోసియేటెడ్ ప్రెస్ (ఎపి) ఫుటేజీలను పరిశీలిస్తే, దాడి జరిగిన భవనం పాక్షికంగా ధ్వంసమైంది. 'ప్రెస్' అని రాసివున్న వాహనాలు శిథిలాల్లో కూరుకుపో యి కనిపిస్తున్నాయి.

ఇజ్రాయెల్ సైన్యం ఎలాంటి హెచ్చరికలు చేయకుండానే దాడి జరిపిందని అల్ జజీరా ఇంగ్లీష్ చానెల్ సీనియర్ కరస్పాండెంట్ ఇమ్రాన్ ఖాన్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్టులో తెలిపారు. తామంతా నిద్రలో ఉన్నామని, హఠాత్తుగా బాంబు శబ్దం వినిపించిందని అన్నారు. కాగా, బీరూట్ కేంద్రంగా పని చేస్తున్న పాన్ అరబ్ అల్ మయాదీన్ టివి తమ చానెల్‌కు చెందిన ఘస్సన్ నజర్, మహమ్మద్ రిదా మృతి చెందినట్టు ప్రటించింది.లెబనాన్‌కు చెందిన హిజ్బొల్లా గ్రూప్ నిర్వహిస్తున్న అల్ మనర్ టివి తమ చానెల్ కెమెరా ఆపరేటర్ విస్సమ్ ఖాసిమ్ ఈ దాడిలో ప్రాణా లు కోల్పోయాడని ప్రకటించింది.

జర్నలిస్టులు ఉన్నారని తెలిసి, ఉద్దేశపూర్వకంగానే ఇజ్రాయెల్ సైన్యం దాడి చేసిందని అల్ మయాదీన్ డైరెక్టర్ ఘాసన్ బిన్ జిద్దో ఆరోపించారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని తెలిపిన ఆయన, తమ చానెల్ కార్యక్రమాలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇలాంటి దాడులతో ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు పాల్పడుతున్నదని లెబనాన్ సమాచార శాఖ మంత్రి జియాద్ మకారీ విమర్శించారు. దాడి జరిగిన సమయంలో, భవనంలో 18 మంది పాత్రికేయులు ఉన్నారని 'ఎక్స్' వేదికగా ఆయన తెలిపారు. అయితే, దాడికి సంబంధించి ఇజ్రాయెల్ సైన్యం ఎలాంటి ప్రకటన చేయలేదు.

ఇలావుంటే, హమాస్ కీలక నీత సిన్వర్‌తోసహా పలువురు కీలక నేతలు హతమైన తర్వాత కూడా ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తునే ఉంది. గాజాలోని ఖాన్ యూనిస్‌లో నిత్యావరాలు కొనుగోలు చేయడానికి ఒకే ఒక దుకాణం తెరచి ఉంది. వందలాది మంది అక్కడ సరుకుల కోసం వేచిచూస్తున్న సమయంలో, ఇజ్రాయెల్ సైనికులు జరిపిన దాడిలో 38 మంది ప్రాణాలు కోల్పోయారు. యుద్ధం కారణంగా గాజాలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు మానవతా సాయం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించిన 24 గంటల్లోపే, ఇజ్రాయెల్ పౌరులనే లక్ష్యంగా చేసుకొని మారణకాండ కొనసాగించడం గమనార్హం.

ప్రపంచం

ఫిలిప్పీన్స్‌లో 'ట్రామీ' బీభత్సం

మరో 33 మంది మృతి.. భారీగా ఆస్తి నష్టం

మనీలా: ఫిలిప్పీన్స్‌లో ట్రామీ తుఫాను బీభత్సం సృష్టిస్తున్నది. కొండచెరియలు విరిగిపడడం, ఆకస్మిక వరదలతో తాజాగా మరో 33 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనితో తుఫాను కారణంగా మరణించిన వారి సంఖ్య 65కు చేరిదం.ఇ ఈనంస 13 మంది గల్లంతయ్యారు. బటాంగస్ పోలీస్ చీఫ్ కల్నల్ జసింటో మలినావో జూనియర్ మీడియాతో మాట్లాడుతూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొండచెరియలు విరిగిపడడంతో మరణాల సంఖ్య పెరిగిందని అన్నారు. ఆకస్మిక వరదలు ముంచెత్తడంతో, బటాంగస్ ప్రాంతం బురదలో కూరుకుపోయిందని చెప్పారు. శిథిలాలను తొలగించే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నదని అన్నారు.

లెబనాన్‌కు 100 మిలియన్ యూరోల సాయం : ఫ్రాన్స్

పారిస్ : లెబనాన్ దేశానికి వంద మిలియన్ యూరోల(108 మిలియన్ డాలర్‌ల) సహాయ ప్యాకేజీని అందజేస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుల్ మాక్రాన్ ప్రకటించారు. లెబనాన్‌లో హెజ్బొల్లా , ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం లో పది లక్షల మంది నిరాశ్రయులుగా మారారని, 2,500 మంది హతమయ్యారని, ఆ దేశం తీవ్ర సంక్షోభం కూరుకున్నదని ఆయన అన్నారు. అందుకే ఆ దేశానికి భారీ సహాయం అవసరమని పేర్కొన్నారు. పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో మాక్రాన్ ప్రసంగిస్తూ లెబనాన్ ప్రజలను తక్షణమే ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

ఇప్పటికే ఇటలీ గత వారం లెబనాన్‌కు 10 మిలియన్ల యూరోలు, జర్మనీ బుధవారం నాడు అదనంగా 60 మిలియన్ యూరోల సహాయాన్ని లెబనాన్ ప్రజల కోసం ప్రకటించాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ మిలిటరీ చర్యలను మాక్రాన్ తీవ్రంగా ఖండించారు. బీరూట్‌లో, అనేక ఇతర చోట్ల అనేక మంది పౌరులు బాధితులుగా మారితున్నారని, వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందన్నారు. తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని ఆయన పునరుద్ఘాటించారు. లెబనాన్ సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించి, వ్యవస్థలను బలోపేతం చేయాలని కోరారు. లెబనాన్ గతంలో ఫ్రాన్స్‌కు వలసదేశంగా ఉండేది.

'ఉక్రేన్'కు సభ్యత్వంపై ఏడు నాటో దేశాల వ్యతిరేకత

బ్రస్సెల్స్ : ఉక్రేన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ డిమాండ్ మేరకు ఆ దేశానికి తక్షణం నాటో సభ్యత్వం ఇవ్వడంపై అమెరికా, జర్మనీ సహా ఏడు నాటో దేశాలు సంసిద్ధంగా లేవని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక 'పొలిటికో' ప్రచురించింది. ఉక్రేన్‌ను నాటో చేర్చుకోవడం ద్వారా రష్యాతో ప్రత్యక్ష వివాదాన్ని కొనితెచ్చుకోవడమే అవుతుందని ఆ దేశాలు భావిస్తున్నట్లు పేరు చెప్పేందుకు ఇష్టపడని అమెరికా, నాటో అధికారులు, రాయబారులు చెప్పిన ట్లు పేర్కొంది. ఉక్రేన్‌ను నాటో చేర్చుకోవడంలో జాప్యానికి జర్మనీ, అమెరికాలే ప్రథమ కారణమని వారు అన్నటుపైలిపింది. బెల్జియం, స్లోవేనియా, స్పెయిన్‌లు ఆరెండు దేశాల వెనకే ఉండి, కీవ్‌కు సభ్యత్వం ఇచ్చేందు కు అయిష్టంగా ఉన్నాయని ఒక అధికారి వెల్లడించారు. హంగేరి, స్లోవేకియాలు ఉక్రేన్ చేరికను వ్యతిరేకించాయి.

కేంద్రంపై ఒత్తిడి తెండి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి టి. నందగోపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. రాఘవేంద్ర, కార్యదర్శి జి. విజయ్ కుమార్ లు న్యూఢిల్లీలోని సిపిఐ కేంద్ర కార్యాలయం అజయ్‌భవన్‌లో డి. రాజా ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డి. రాజా మాట్లాడుతూ దేశ వ్యాప్త కుల గణనకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. గతంలో సిపిఐ జాతీయ సమితి సమావేశాల్లో దేశవ్యాప్త కుల గణన కోసం తీర్మానం సైతం చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో చేపట్టాల్సిన జనాభాతో పాటు కుల గణనను వాయిదా వేయడం ద్వారా మోదీ ప్రభుత్వం ఒబిసిలతో పాటు సమాజంలోని ఇతర అట్టడుగు వర్గాలను మోసం చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నబడుగుబలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. దేశవ్యాప్త ంగా కులగణను శాస్త్రీయ విధానంలో వివరణాత్మక సామాజికఆర్థిక డేటాను కలిగి ఉంటేలా చేపట్టాలన్నారు. తద్వారా కులాల అసమానత సమస్యను పరిష్కరించేందుకు, సంక్షేమ పథకాలను, సామాజిక న్యాయాన్ని అందించేందుకు సులభతరం అవుతుందని అయన చెప్పారు. ఒబిసిల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ లు కల్పిస్తే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తొంబై శతం సమస్యలు పరిస్కారమయ్యే అవకాశం ఉందన్నారు. ఇది జరగాలంటే పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని అయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒబిసి ల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేక ఒబిసి మంత్రుత్వ శాఖ ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందేనని డి. రాజా స్పష్టం చేశారు.

ఉపసంహరణ షురూ

(మొదటి పేజీ తరువాయి)

21వ తేదీన మాట్లాడుతూ, రెండు దేశాలమధ్యా అనేక వారాలుగా సంప్రదింపులు జరిగిన తర్వాత ఈ ఒప్పందాన్ని ఖరారు చేశామని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య రష్యా తాతరన్ రిపబ్లిక్ నగరం కజన్‌లో 'బ్రిక్స్' శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఈనెల 23న జరిగిన ద్వైపాక్షిక సంభాషణల్లో సరిహద్దు గస్తీ–సేనల వెనక్కు మళ్ళింపు విషయాలపై ఒప్పందాన్ని ఆమోదిస్తూ అంగీకారం కుదుర్చుకున్న తర్వాత లఢఖ్ నుండి ఈ ఉపసంహరణ ప్రక్రియ ప్రారంభమైంది. వాస్తవాధీన రేఖ వెంబడి ఇరువైపులా మోహరించిన రెండు దేశాల సైన్యాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తియిన తర్వాత అతి సున్నితమైన, ఘర్షణకు అవకాశం ఉన్న డెమ్చోక్, దెస్పాంగ్ ప్రాంతాలలో సాధారణ గస్తీ నిర్వహణ కార్యకలాపాలు పునఃప్రారంభమవుతాయని సైనిక వర్గాలు తెలియజేశాయి. భారత్–చైనా సైన్యాలు ఈ రెండు ప్రాంతాలలో తాత్కాలికంగా చేసుకున్న నిర్మాణాలను ధ్వంసం చేసి ఇరు దేశాల సేనలు తమ తమ పూర్వ ప్రదేశాలకు చేరుకున్న తర్వాత వాస్తవాధీనరేఖవద్ద ఈ రెండు ప్రాంతాలలో సాధారణ గస్తీ తిరిగి మొదలవుతుంది. 2020 ఏప్రిల్‌లో రెండు దేశాల సైన్యాలు ఏ ఏ స్థానాలలో ఉన్నాయో ఆ పూర్వ స్థానాల నుండే గస్తీ పునరుద్ధరణ జరుగుతుంది. ఐతే ఈ ఒప్పందం మొదట దౌత్యస్థాయిలో తర్వాత సైన్యం స్థాయిలో జరిగింది. ఐతే ఈ పరిస్థితి కి సంబంధించిన అతి ముఖ్యమైన వైఖరులను,ఆచరణాత్మక వివరాలను సేనల కమాండర్ల స్థాయిలో నిర్ధారించారు. రెండు వైపులా ఈ అంగీకారాల కు కట్టుబడి భారత సేనలు ఈ ప్రాంతాల నుండి తన యుద్ధ సామాగ్రిని పూర్వస్థితికి తరలించడం ప్రారంభించింది. 2020 జూన్ నెలలో గాల్వాన్ లోయలో భారత్ – చైనా సైన్యాలమధ్య ముష్టిఘాతాలతో బాహాబాహీ కొట్లా ట జరిగిన తర్వాత రెండు దేశాలమధ్య సంబంధాలు క్షీణించాయి. చాలా దశాబ్దాల తర్వాత రెండు దేశాల సేనల మధ్య ఇంత తీవ్ర ఘర్షణ జరిగింది.

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

ఐదుగురు మావోయిస్టులకు గాయాలు కొనసాగుతున్న కూంబింగ్

ప్రజాపక్షం/భద్రాచలం : ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి తుపాకుల మోత మోగింది. పోలీసులు మావోయిస్టుల నడుమ సాగిన ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనను సుకుమా జిల్లా ఎస్‌పి కిరణ్ చౌహాన్ ధృవీకరించారు. శుక్రవారం బిజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని కంగల్ టాగ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో సాయుధ మావోయిస్టు పార్టీ తారసపడింది. దీంతో లొంగిపోవాలంటూ హెచ్చరించినప్పటికీ మావోయిస్టులు ఏక పక్షంగా కాల్పులకు దిగడం తో గత్యంతరంలేని పరిస్థితిల్లో ఆత్మరక్షణ కోసం కాల్పులకు పూనుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య సుమారు రెండు గంటల పాటు ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో సుమారు ఐదుగురు మావోయిస్టులు తీవ్ర గాయాల పాలైనట్లు సమాచారం. గాయాల పాలైన మావోయిస్టులను సహచర మావోయిస్టులు దట్టమై అడవిలోని ఎత్తుకుని పారిపోయినట్లుగా తెలుస్తోంది. పరారైన మావోయిస్టుకోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. వరుస ఘటనలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న మావోయిస్టు పార్టీకి క్రమంగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మొన్న జరిగిన ఎన్ కౌంటర్ లో ఏకంగా 32మందికి పైగా మావోయిస్టులు హతమైన విషయం విధితంకాగా, ఇప్పటికే జన జీవన స్రవంతిలో కలిసేందుకు పలువురు పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని చూపిస్తామంటూ కేంద్ర హోమ్ శాఖా మంత్రి అమీత్ షా పలుమార్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత ముమ్మరంగా సాగుతోంది.

భూదాన్ యజ్ఞ బోర్డ్ ఏర్పాటు చేస్తాం

తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్

ప్రజాపక్షం/హైదరాబాద్ : తెలంగాణలో ఉన్న భూదాన భూములు అన్యాక్రాంతం అవుతుంటే పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని సర్వ సేవాసంఘ్(తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్ అన్నారు. ఆచార్య వినోబాభావే నామి ని అయిన సర్వ సేవా సంఘ్(తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్) ద్వారా వెంటనే తెలంగాణ రాష్ట్రంలో భూదాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేసి, భూదాన భూములను కాపాడుతామని ఆయన ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సర్వోదయ మండల్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఆర్. శంకర్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ తాము ఏర్పాటు చేసే భూదాన్ యజ్ఞ బోర్డుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కోరారు. భూదాన్ యజ్ఞం బోర్డు లేకపోవడంతో ఇప్పటికే ఇష్టారాజ్యంగా ప్రభుత్వ అధికారులు పని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి విషయంపై విచారణ కూడా జరుగుతుందన్నారు. ఈ విషయంపై తీవ్రంగా స్పందించిన సర్వసేవా సంఘ్, సర్వోదయ మండల్ సమావేశంలో భూదాన భూమి ఎక్కడ ఉన్నా వాటిలో ప్రభుత్వం ఇది భూధాన్ భూమి అని బోర్డు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. భూదాన భూము లు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా వాటి దగ్గరికి రాష్ట్ర సర్వోదయం మండల్ కమిటీ వెళ్లాలని తీర్మానించామన్నారు. అనంతరం సర్వోదయ మండల్ గౌరవ అధ్యక్షులు హన్మను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ రావు, లత, యువజన అధ్యక్షుడు భాస్కర్, మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, సుజాత, రాము, కృష్ణ, రూప్‌సింగ్, మల్లేష్, మహేశ్, ఖాదర్ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సవాల్ స్వీకరిస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)

వస్తే మాత్రం ఊరుకోబోమన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లలో తాను నివసించాలన్న సిఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నామన్నారు. పేదల ఇళ్ల ను కూల్చే అలోచనను తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మూసికి ఇరువైపుల రిటైర్నింగ్ వాల్ నిర్మించి ఆ తర్వాత మూసీకి పునరు జ్జీవనం చేసినా, సుందరీంచుకున్నా తమకు అభ్యంతరం లేదని కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మూసీ దుస్థితికి ప్రధాన కారణం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలేనని ఆరోపించారు. 1997 మూసీ ప్రక్షాళన పేరుతో మొదలైన డ్రామాలు ఇకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. కెసిఆర్ పాలనలో రూ.16,634 కోట్లతో మూసీ సుందరీకరణ డ్రామాకు తెరతీసిన బిఆర్ఎస్ మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటుతో రాజకీయ పునరావాసం కల్పించిందని విమర్శించారు. మూసీ సుందరీకరణ అంటూ 8,500 పై చిలుకు అక్రమ కట్టడాలగుర్తింపు 15 వేల మంది నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఇస్తామన్న హామీ ఒక అడుగు ముందుకు పడలేదన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి మూసీ పునర్ జ్జీవనం అంటూ లక్షన్నర కోట్లు చేసి లండన్‌లోన థేన్స్ మాదిరిగా మారుస్తాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంటుంటే మంత్రులు మాత్రం దక్షిణ కొరియా సియెల్‌లోని చంగ్ ఎచంగ్ నదిలా మారస్తామంటున్నారని ఎద్దేవా చేశారు. పేదల ఇళ్ల జోలికి వస్తేమాత్రం ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ పేదలు ఎక్కడ అక్రమించుకుని ఇళ్లు నిర్మించుకోలేదని, పట్టాభూములల్లోనే ఇళ్లు కట్టుకున్నారని వాటిని కూల్చడం దారుణమన్నారు. ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోతుగ్లక్‌గా వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. ఏలాంటి ప్రణాళిక లు లేకుండా డిపిఆర్ లేకుండా ఇళ్లను కూల్చుతామంటూ మార్కింగ్ ఏలా చేస్తారంటూ ప్రశ్నించారు. పేదల జోలికి వస్తే ఖబద్దార్ అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

గిరిజనుల్లో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల భవన సముదాయ కార్యాలయంలో కళాకారులు, రచయితలతో శుక్రవారం నిర్వహించిన ముఖాముఖిలో ఆయన పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్‌కు కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, మహబూబాబాద్, ఖమ్మం ఎంపిలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురామిరెడ్డి, భద్రాచలం ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్, ఎస్‌పి రోహిత్ రాజ్‌తో పాటు పలువురు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రాముఖ్యత, సంస్కృతి సంప్రదాయాలు, అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుని అభినందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజన గ్రామాల్లో రక్తహీనత శాతం తగ్గుముఖం పట్టడంపై హర్షంవ్యక్తం చేశారు. జిల్లాను దారిద్ర్య రేఖ పైకి తెచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కవులు, కళాఖారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రతీ ఒక్కరూ అభివృద్ధిలో బాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో నదులు, అటవీ సంపదన, పరిశ్రమలు, గనులు ఉన్నాయని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే జీవనోపాధి పెరుగుతుందన్నారు.

భద్రాచలం, పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాల పరంగా పర్యాటక శాఖను అభివృద్ధి చేసుకుని ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవచ్చన్నారు. కొండ రెడ్ల గిరిజనుల విషయంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని, జిల్లాలో గిరిజన రైతులే కాకుండా ఇతర రైతులు కాలానుగుణంగా పంటలు పండించుకుని వృద్ధిలోనికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంకటేష్ శ్యాం, జిల్లా అటవీశాఖాధికారి కృష్ణగౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానికి సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్‌డిఓ మధు, భద్రాచలం ఆర్‌డిఓ దామోదర్ రావు, జిల్లా, ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రామయ్యను దర్శించుకున్న గవర్నర్

భద్రాచల శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం ఇఓ, అర్చకులు మేళతాళాలు భాజాభజంత్రీలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి వరివట్టం ధరింపజేశారు. అనంతరం బలిపీఠం వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఆయన గర్భగుడిలోని స్వామికి శాస్త్రోక్త పూజాధికార్యక్రమాలు చేశారు.

దక్షిణాదికి ఏంచేశారు?

(మొదటి పేజీ తరువాయి)

చేసిందేమీ లేదన్నారు. దక్షిణాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని, కానీ ఇప్పుడు ఎన్‌డిఏ మాత్రం దక్షిణాది నుంచి పెద్దఎత్తున పన్నులు తీసుకుంటోంది కానీ తిరిగి ఇచ్చింది ఏమీ లేదన్నారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, దక్షిణా ది రాష్ట్రాలకు ఎన్‌డిఏ ప్రభుత్వం పెద్దగా నిధులు ఇవ్వకపోయినా ఇక్కడి ఓట్లు కావాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఉత్తర భారత రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నప్పటికీ వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువేనన్నారు. కేంద్రాని కి మేం ఒక్క రూపాయి పంపిస్తే కేవలం రూ.40 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయి. అదే యూపి నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే రూ.7, బిహార్‌కు రూ.6 వెనక్కి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా నిధుల విషయంలో మాత్రం వివక్ష కొనసాగుతూనే ఉందన్నా రు. ప్రధాని మోదీ ఉత్తర భారత దేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణమన్నారు.

మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బిజెపి వ్యతిరేకిస్తోంది

మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బిజెపి వ్యతిరేకిస్తోందని, గాంధీ వారసులుగా తాము బాపూ ఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామన్నారు. దీన్ని బిఆర్ఎస్, బిజెపి ఎందుకు అడ్డుకోవాల ని చూస్తున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బిజెపి గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ మేము మూసీ

భూతగాదాల పరిష్కారానికి

'రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ట్రిబ్యునల్స్'

సాదా బైనామాల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ మొదలు

'ప్రజాపక్షం' ఇంటర్వ్యూలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి

(బొమ్మలపల్లి అంజన్ కుమార్ యాదవ్)

''ధరణి పేరుతో పెద్ద భూ కుంభకోణం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు రైతుల భూములను చెరబట్టి వారి జీవితాలతో చెలగాటమాడారు. లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితాలో చేర్చి రైతులకు తీవ్ర అన్యాయం చేశారు. అసైన్డ్, ప్రభుత్వ, భూదాన భూములు మొదలు నోరులేని నిరుపేద రైతుల భూములను అన్యాక్రాంతం చేశారు. విఆర్ఎ, విఆర్ఒ వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఈ భూమాఫియా ఆ భూములను కొల్లగొట్టింది'' అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి ఆరోపించారు. భూతగాదాల పరిష్కారానికి 'రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ట్రిబ్యునల్స్' ఏర్పాటు చేస్తామని కోదండరెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ధరణి, రైతు భరోసా, నకిలి ఎరువులు, విత్తనాలు ఇతర సమస్యలు వాటి పరిష్కారంపై కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డితో 'ప్రజాపక్షం' ప్రతినిధి ఇంటర్వ్యూ ఈ విధంగా ఉంది.

ప్రశ్న: 'ధరణి'తో రైతులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

కోదండరెడ్డి : ధరణి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీ 5 నెలల పాటు అన్ని శాఖల అధికారులతో చర్చించింది. చివరికి ధరణి నిర్వహిస్తున్న విదేశీ కంపెనీ టెరాసిస్ గురించి కమిటీ పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి సైతం అందజేసింది. చట్ట పరిధిలోకి రాని 2లక్షల ఎకరాల భూములు ఉన్నట్లు కమిటీ గుర్తించింది. ప్రభుత్వం ఈ భూములను స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆన్‌లైన్ చేసింది. ఇప్పటికీ 18 లక్షల ఎకరాల భూములు పార్ట్ బి (నిషేధిత జాబితా)లో ఉన్నాయి. దానిని పరిష్కరించాలంటే కంపెనీ కొత్తది కావాలి. అందుకే ధరణి నిర్వహణ కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విదేశీ కంపెనీని తప్పించి కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసి)కి అప్పగించింది. తెలంగాణలో డిసెంబర్ 1 నుంచి ఎన్ఐసి సంస్థ భూ రికార్డుల నిర్వహణను చేపట్టనుంది.

ప్రశ్న : కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎలా ఉండబోతుంది?

కోదండరెడ్డి : గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ''భూహక్కుల చట్టం–2020'' ఆర్ఓఆర్ చట్టం దేశంలోనే అత్యంత లోపభూష్టమైన చట్టం. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన ''తెలంగాణ రికార్డ్స్ ఆఫ్ రైట్స్–2024'' కొత్త చట్టం ముసాయిదాను సిద్ధం చేసింది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఆర్ఓఆర్ చట్టాలను పూర్తిగా అధ్యయనం చేసి ముసాయిదా చట్టాన్ని ప్రభుత్వం రూపొందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రజాభిప్రాయం సేకరించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. దానిని పూర్తిగా పబ్లిక్ డొమెయిన్‌లో పెట్టి వివిధ రంగాల నిపుణులు, మేధావులు, రెవెన్యూ శాఖలో ఉన్నత పదవులు నిర్వహించిన రిటైర్డ్ అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతుల అభిప్రాయం సేకరించి సంపూర్ణమైన చట్టాన్ని రూపొందించాం. చట్టం పరిధిలోకి రాని అనేక సమస్యల పరిష్కారాలపై దృష్టిసారించింది. ఇందులో కీలకమైన సాదాబైనామాలు, మ్యుటేషన్ సమస్యలు కూడా ఉన్నాయి. నూతన ఆర్ఓఆర్ చట్టం అమల్లోకి రాగానే చట్ట పరిధిలో ఒక్కొకటిగా అన్ని సమస్యలను పరిష్కరిస్తాం.

ప్రశ్న: గత ప్రభుత్వ హయంలో జరిగిన భూ కుంభకోణాలను ఏమైనా గుర్తించారా ?

కోదండరెడ్డి : గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న భూకుంభకోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సియోల్ పర్యటనలో ఉన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూకుంభకోణాల గురించి వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్‌గా పని చేసిన ఐఎఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఇప్పటికే ఇడి అధికారులు ప్రశ్నిస్తున్నారు. దీంతో గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి భూ కుంభకోణాలకు పాల్పడిందో రూఢీ అవుతోంది.

ప్రశ్న: బిఆర్ఎస్ 'రైతుబంధు'లో అవకతవకలు జరిగాయంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'రైతు భరోసా'ను ఎలా అమలు చేయనుంది?

కోదండరెడ్డి : గత ప్రభుత్వం 'రైతుబంధు' పేరుతో వేలాది కోట్ల రూపాయాలను భూసేకరణలో భూములు కోల్పోయిన వారికి, రియల్ ఎస్టేట్ వెంచర్ల భూములకు, రోడ్డు విస్తరణలో పోయిన భూములకు, అనర్హులకు పంచిపెట్టిందని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, కొద్దిగా ఆలస్యమైనప్పటికీ 'రైతు భరోసా'ను నిజమైన రైతులు, సాగు భూములకే ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. 'రైతు భరోసా' అమలు కోసం వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలు, భూముల వివరాలను సేకరిస్తున్నారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా రైతు భరోసాను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రశ్న : సాదా బైనామాల సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

కోదండరెడ్డి : రాష్ట్రంలో 9 లక్షల ఎకరాల భూములు సాదా బైనామాల కింద ఉన్నాయి. ఇది ప్రధాన సమస్య. దీనిని పరిష్కరించేందుకు కార్యాచరణ మొదలు పెట్టనున్నాం. సాదా బైనామాలకు సంబంధించి ప్రతి గ్రామానికి అధికారులు వెళ్లి అమ్మిన వారిని, కొన్నవారితో పాటు సాక్షులను కూడా విచారించి ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించాం.

ప్రశ్న: గ్రామ స్థాయి రెవెన్యూ వ్యవస్థ ఎలా ఉండాలని భావిస్తున్నారు?

కోదండరెడ్డి : గ్రామల్లో భూములు, రైతుల సమస్యలను పరిష్కరించాలంటే గ్రామ స్థాయి రెవెన్యూ అధికార వ్యవస్థ అత్యంత కీలకం. అందుకే

అప్పట్లో గ్రామస్థాయిలో ఉన్న పట్వారీ వ్యవస్థను తొలగించిన తర్వాత విఆర్ఎ, విఆర్ఒ వ్యవస్థను తీసుకువచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. గ్రామస్థాయి నుంచి మెరుగైన రెవెన్యూ పాలన అందించాలన్నా, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాలన్నా ఈ వ్యవస్థ ఉండాల్సిందే. అందుకు విఆర్ఎ, విఆర్ఒ తహసీల్దార్, ఆర్‌డిఒ, కలెక్టర్ ఇలా అన్ని వ్యవస్థలు కీలకం. వీటిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ప్రశ్న : భూతగాదాల పరిష్కారానికి ఏమి చేయనున్నారు?

కోదండరెడ్డి : భూ హక్కులకు సంబంధించి ఎలాంటి వివాదాలు ఉన్నా రైతులు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు పొందకపోగా, అవసరానికి అమ్ముకునే హక్కు కూడా లేకుండా పోతోంది. అందుకే వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నాం. ఇందుకు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సమస్యలను బట్టి వాటికి కాల పరిమితి విధించి ట్రిబ్యునల్స్ ద్వారా భూ సమస్యలను పరిష్కరించనున్నాం.

ప్రశ్న : ఇటీవల నకిలీ విత్తనాలు, ఎరువులతో రైతులు చాలా నష్టపోతున్నారని వార్తలొస్తున్నాయి.. దీనిపై కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటి?

కోదండరెడ్డి : ఎవరైనా రైతులు నకిలీ విత్తనాలు ఎరువుల వల్ల మోసపోయామని ఫిర్యాదులు చేస్తే వెంటనే కమిషన్ యాంత్రాంగం శాస్త్రవేత్తల బృందంతో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి నకిలీ అని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం.

నవంబర్ నెలాఖరులోగా స్పోర్ట్స్ పాలసీ

దేశంలోనే అత్యుత్తమమైనదిగా ఉండాలి

స్పోర్ట్స్ యూనివర్సిటీ బిల్లు సత్వరమే రూపొందించాలి

వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా చూడాలి

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర క్రీడా విధానానికి (స్పోర్ట్స్ పాలసీ) సంబంధించిన తుది ముసాయిదాను నవంబరు నెలాఖరులోగా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ దేశంలోనే అత్యుత్తమ పాలసీగా ఉండాలని, అందుకు విస్తృత అధ్యయనం, నిపుణులు, క్రీడాకారులతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీపై తన నివాసంలో సిఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అందుబాటులో ఉన్న క్రీడా వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని, ఇప్పటికే ఉన్న స్టేడియంలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఆధునిక అవసరాలకు అనుగుణంగా మెరుగుపర్చాలని ముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లు సాధ్యమైనంత త్వరగా రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో భాగమైన యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (వైఐపిఈఎస్‌యు), యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ (వైఐఎస్ఎ), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు (ఎస్ఎటిజి) సంబంధించి పలు వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అందులో చేయాల్సిన మార్పులు చేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తన దక్షిణ కొరియా పర్యటన సందర్భంగా అక్కడి కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా గుర్తించిన అంశాలను ముఖ్యమంత్రి తెలియజేశారు. రెండు రోజుల కింద రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి దక్షిణ కొరియా క్రీడా వర్సిటీ ప్రతినిధులతో చర్చించిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దక్షిణ కొరియా క్రీడా వర్సిటీతో పాటు క్రీడా రంగంలో ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా గుర్తింపు పొందిన ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్ యూనివర్సిటీ అనసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేయాలన్నారు. మరో పది రోజుల్లోనే స్పోర్ట్స్ పాలసీకి సంబంధించిన పాలకమండలిని ఖరారు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు సంబంధించిన క్యాలెండర్‌ను వెంటనే తయారు చేయాలన్నారు. వచ్చే రెండేళ్లలో నేషనల్ గేమ్స్‌కు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యం ఇచ్చేలా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌ను సంప్రదించాలని అధికారులను సిఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర మంత్రులు ఎన్.ఉత్తంకుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఎపి.జితేందర్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ఓఎస్‌డి వేముల శ్రీనివాసులు, రాష్ట్ర క్రీడల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన

రూ.20లక్షలతో నిర్మించిన శ్రీనగర్ జిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి : లక్ష్మీ దేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ, ఎదురుగడ్డ, గౌండ్ల రామవరం గ్రామాల్లో రూ.29లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన్‌ల నిర్మాణానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నారమన్నారు. ఇజివిస్,డిఎంఎఫ్టి, ఎస్‌డిఎఫ్ తదితర నిధులతో గడిచిన పదకుండు నెలలల కాలంలో కోట్లాది రూపాయల వ్యయంతో రోడ్లు, డ్రైన్‌లు నిర్మించడం జరిగిందని, ప్రతిపాదనలు పంపిన అభివృద్ధి పనులను త్వరలో అనుమతులు లభిస్తాయని తెలిపారు. నూతనంగా శ్రీనగర్ గ్రామపంచాయతీకి నిర్మించిన కార్యాలయంతో ప్రజలు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. సాయిబాబా

గుడి వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ఆ ప్రాంతాలకు వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని, త్వరలో పూర్తిస్థాయిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. తహశీల్దార్ కెవి.ప్రసాద్, ఎంపిడివో చలపతిరావు, పంచాయతీరాజ్ డిఈ రామకృష్ణ, ఎంపివో శ్రీనివాస్, ఎఇ శివలాల్ నాయకులు ఇరిగేషన్ ఎఇ వెంకటస్వామి, షేక్ సాబీర్‌పాషా, కంచర్ల చంద్రశేఖర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, చాంద్, పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, పూర్ణచందర్‌రావు, ఉపేందర్, రమేస్ పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : మూసీ ప్రక్షాళనకు మద్దతుగా పిల్లాయిపల్లి ప్రజా చైతన్య యాత్రకు రైతులు, కులవృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న మూసీ పునరుజ్జీవానికి మద్దతు తెలుపుతూ శనివారం ఉదయం 10 గంటలకు ప్రజా చైతన్య యాత్ర పిలాయిపల్లి చౌరస్తా నుండి పాదయాత్రగా బయలుదేరి పిలాయిపల్లి, మక్త అనంతారం గ్రామాల మధ్య మూసీ బ్రిడ్జిపై మూసీ పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, కుల వృత్తుల వారితో స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పునరుజ్జీవన అవగాహన యాత్రలో పాల్గొంటామని చెప్పారు. కావున ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, రైతులు, కులవృత్తుల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ నెల 28న హైదరాబాద్‌లో ..

జనగణనలో బిసి కులగణన రాష్ట్ర సదస్సు

బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఎన్.బాలమల్లేష్

ప్రజాపక్షం/హైదరాబాద్ : బిసిలకు జనాభా దామాషా ప్రకారం బిసిలకు విద్యా, ఉద్యోగాల్లోనే కాకుండా చట్టసభల్లో రిజర్వేషన్లను కల్పించడం ద్వారానే బిసి కొంతైనా సామాజిక న్యాయం దక్కుతుందని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఎన్.బాలమల్లేష్ అన్నారు. వీటిని సాధించుకోవడమే లక్ష్యంగా బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న 'జనగణనలో బిసి కులగణన' రాష్ట్ర సదస్సులో బిసి కులాల ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో బిసి హక్కుల సాధన కమిటీ మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు సి.హెచ్.దశరథ అధ్యక్షతనబిసి. హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు విచ్చేసిన ఎన్. బాలమల్లేష్ మాట్లాడుతూ గత 77 సంవత్సరాల స్వాతంత్ర్య పాలనలో బిసిలు అన్ని రంగాలలో వెనుకబడిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో బిసిలను వెనుకబడిన కులాలుగా కాకుండా వెనుకబడిన తరగతులుగా గుర్తించి బిసిలకు సామాజిక న్యాయం అందించడంలో సంక్లిష్ట పరిస్థితులు సృష్టించిందని అన్నారు. దీంతో బిసిలు సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా, రాజకీయంగా సాంస్కృతికపరంగా తీవ్రంగా నష్టపోయారని, పాలకులు అందినట్లు చెబుతున్న అరకొర సామాజిక న్యాయం సైతం అందడం లోను తరాల కాలం గడిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులు ధ్వంసమై నూతన ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను అందుకోలేక నేడు దుర్భర జీవితాలను గడుపుతున్నారని, విధిలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేకపోవడం, బిసిల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీచేయకపోవడం అలాగే ప్రమోషన్లలలో నిబంధనలు లేకపోవడం.. మండల్ కమిషన్ నివేదిక పూర్తిగా అమలు చేయకపోవడం వల్ల బిసిల దుస్థితికి కారణమని విమర్శించారు. ఈ సమస్యలపై రాష్ట్ర సదస్సుల్లో చర్చించి కార్యచరణ ప్రకటిస్తామని బాలమల్లేష్ వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఆర్. కృష్ణమూర్తి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు కె.ప్రమీల, జిల్లా ప్రధాన కార్యదరి కానోజు మహాలక్ష్మి, రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఈనెల 28న ప్రెస్ క్లబ్ జనగణనలో బిసి కులగణన, సెమినార్ జనగణనలో బిసి కులగణన అనే అంశంపై ఈనెల 28న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న రాష్ట్ర సెమినార్ నిర్వహించనున్నట్లు ఎన్.బాలమల్లేష్ తెలిపారు. ఈ సెమినార్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి.చిరంజీవులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, జాజు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సెమినార్‌లో బిసిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ వాది

జీవన్ నీవు ఒంటరి కాదు, మీ వెంట నేనున్నా

ఎంఎల్‌సికి మద్దతుగా జగ్గారెడ్డి ప్రకటన

జీవన్ రెడ్డిని కలిసిన మధుయాష్కీ గౌడ్

హైదరాబాద్ : కాంగ్రెసు సీనియర్ నేత, మాజీమంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నిజమైన కాంగ్రెసు వాదీ అని కాంగ్రెసు సీనియర్ నేత, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. 40 ఏళ్లుగా కాంగ్రెసు పార్టీలో కొనసాగుతున్నారని కష్ట కాలంలో కాంగ్రెసు పార్టీకి, కార్యకర్తలకు జీవన్ రెడ్డి అండగా నిలిచారని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మద్దతుగా జగ్గారెడ్డి శుక్రవారం ప్రకటన చేశారు. కాంగ్రెసు పార్టీలోఎం జరుగుతుందో అర్థం కావడం లేదన్నారుజీవన్ రెడ్డి ఆవేదన చూసి బాధనిపించిందని, జగిత్యాలలో ఏం జరుగుతుందో నాకు అర్థం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. జీవన్‌రెడ్డికి అవసరమైనప్పుడు అండగా నేను ఉంటానని స్పష్టంచేశారు.జీవన్‌రెడ్డి కాంగ్రెస్ వాదని చెబుతూ ఆయన జీవితమంతా కష్టాలేనని పేర్కొన్నారు.జీవన్ రెడ్డి ఎప్పుడూ జనాల్లో ఉంటారు, ఈ వయసులో జీవన్‌రెడ్డి ఆవేదన చూసి మనసు కలుక్కుమందని జగ్గారెడ్డి బాధపడ్డారు. జీవన్‌రెడ్డి ఒంటరి అనుకోవద్దు. మీ వెంట నేనుంటానని ఆయన భరోసా ఇచ్చారు. జీవన్ రెడ్డి సమస్యకు పరిష్కారం చూపించాలని అధిస్థానానికి సూచించారు. నిత్యం జనం మధ్య ఉండే జీవన్ రెడ్డిని జగిత్యాలలో , సంగారెడ్డిలో నన్ను ప్రజలు ఎందుకు ఓడగొట్టారో అర్థం కావడం లేదని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన మధుయాష్కీ నిజామాబాద్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మధు యాష్కీ గౌడ్ శుక్రవారం. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డి హత్య గురించి అడిగి తెలుసుకున్నారు. జీవన్ రెడ్డి అభ్యంతరాలను కాంగ్రెసు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

జిఒ 317లోని లోపాలను సవరించి..

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ఉద్యోగ జెఎసి

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిఒ 317లోని లోపాలను సవరించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జెఎసి ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిఒ 317 సమస్యల అంశంపైన హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని జెఎసి ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస రావు ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం శుక్రవారం సమావేశమైంది. ఈ సందర్భంగా ఉద్యోగ సమస్యలు, 317జిఒ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జెఎసి అదనపు చైర్మన్ శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సదానందం గౌడ్, చావారవి, లింగారెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం వంగరవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఖాదర్,డిప్యూటీ సెక్రటరీ జనరల్ లో ఎస్ఎం హుస్సేని ముజీబ్, సత్యనారాయణ, ఫైనాన్స్ సెక్రెటరీ కస్తూరి వెంకటేశ్వర్లు, పబ్లిసిటీ సెక్రెటరీ శ్యామ్,ఉపాధ్యాయ సంఘాల నేతలు అబ్దుల్లా, పంచాయతీరాజ్ నేతలు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సమావేశనంతరం వారు సచివాలయ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. 317 జిఒ ద్వారా నష్టపోయిన ఉద్యోగులకు చెందిన ప్రతి దరఖాస్తునూ పరిశీలించి న్యాయం చేయాలని, అవసరమైతే సూపర్ న్యూమరి పోస్టులను ఏర్పాటు చేసి, సర్దుబాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 317 జిఒ చాలా లోపభూయిష్టంగా ఉన్నదని ఉద్యోగ సంఘాలు నెత్తినోరు కొట్టుకున్నప్పటికీ గత ప్రభుత్వం నిరంకుశంగా ఉద్యోగుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిఒను ఉద్యోగుల నెత్తి మీద రుద్దారని ఆరోపించారు.

'జిఒ 317' సమస్య వెంటనే పరిష్కరించండి : లచ్చిరెడ్డి

రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న జిఒ నంబర్ 317 సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జెఎసి ప్రతిధులు హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిను కలిసి, జిఒ నెంబర్ 317తో పాటు పలు విషయాలపై ఉద్యోగ జెఎసి ప్రతినిధి బృందం శుక్రవారం చర్చించింది. సమావేశనంతరం మీడియా పాయింట్ వద్ద లచ్చిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఎదుర్కొంటున్న 317 సమస్యపై క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం, సకాలంలోనే కమిటీ నివేదిక ఇవ్వలేపోయింది, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలో 317 జిఒ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 317 జిఒను నాడు అడ్డుకోవడంలో ఉద్యోగ సంఘాల నేతలు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. 2018 లో జోనల్ వ్యవస్థ అవగాహన లేకుండా అంతకు ముందు ఉన్న 5, 6 జోన్ లను ఏ జోన్ కు సంభందించిన జిల్

ఫోకస్

వానపాములల్లో వేల రకాలు!

వానపాములు గురించి దాదాపు అందరికీ తెలిసే ఉంటుంది. వాటి చూడడం, పట్టుకోవడం కూడా చేసే ఉంటారు. ఫిష్ అక్వేరియం ఉన్నవాళ్లు అందులోని చేపలకు వానపాములను ఆహారంగా ఇవ్వడం సాధారణం. మనిషికి ఎన్నో విధాల మేలు చేసే వానపాముల్లో వేల వేకాలు ఉన్నాయంటే ఆశ్చర్యం కలగక మానదు. ప్రకృతి సేద్యం.. సేంద్రియ ఎరువులు.. ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారిన నేపథ్యంలో, వానపాముల ప్రాధాన్యం మరింత పెరిగింది. సేంద్రియ ఎరువుల తయారీలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. కాగా, ప్రపంచ వ్యాప్తంగా కనీసం 30,000 రకాల వానపాములు ఉన్నాయని అంచనా. ఒలిగోచెటా (ఫైలమ్ అన్నెలిడా) జాతికి చెందిన భూ సంబంధమైన పురుగులుగా వీటిని పేర్కొవచ్చు. ముఖ్యంగా లంబ్రికన్ జాతికి చెందుతాయి. ఇప్పటి వరకూ మనిషి గుర్తించిన రకాలు తక్కువే. అన్ని జాతులను గుర్తించి, విశ్లేషించడానికి వంద సంవత్సరాలు పడుతుంది. వానపాములు ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉంటాయి. ఇవి ఎలాంటి హాని చేయవు. నేలను గుల్లగా మార్చి, తద్వారా పంట ఉత్పత్తి పెరగడానికి తోడ్పడతాయి. తేమ, ప్రకృతిపరమైన పదార్థాలు ఉన్న చోట ఇవి నివాసం ఉంటాయి. వానపాము శరీరం వలయాకార భాగాలుగా విభజింపడివుంటుంది. విసర్జన అవయవాలతోసహా కొన్ని అంతర్గత అవయవాలు ప్రతి విభాగంలోనూ ప్రత్యామ్నాయంగా ఉంటాయి. వానపాములకు ఊపిరితిత్తులు ఉండవు. ఇవి చర్మం ద్వారా ఊపిరిపీల్చుకుంటాయి. వీటికి కళ్లు కూడా లేవు. అందుకే కాంతిని, స్పర్శను గ్రహించడానికి వాటి చర్మంలో గ్రాహకాలు ఉపయోగపడతా యి. వాన పాములకు ఐదు 'హృదయాలు' ఉంటాయి. వాటి ద్వారా రక్తప్రసరణ జరుగుతుంది. కుళ్లిపోతున్న మొక్కలు, ఇతర పదార్థాలే వీటి ఆహారం. ఇవి తినే సమయంలో పెద్ద మొత్తంలో మట్టి, ఇసుక, సూక్ష్మ మైన గులకరాళ్లను కూడా తీసుకుంటాయి. వానపాములు చనిపోయినప్పుడు భూమిలో కలిసిపోయి, మట్టిని సారవంతమైం గా మారుస్తాయి. వీటి శరీరంలోని వ్యర్థాలను కాస్టింగ్ అంటారు. ఈ కాస్టింగ్‌ల నుంచి మొక్కలు తమకు అవసర మైన పోషకాలను తీసుకుంటుంది. ఇవి మట్టిని గుల్లగా మార్చి, భూసారం పెరగడానికి తోడ్పడతాయి.

యాంటీమేటర్‌తో మహాశక్తి!



మేటర్ లేదా పదార్థం లేదా ద్రవ్యము అనేవి తరచు వాడే పదమే. కానీ, యాంటీ మేటర్ (విరుద్ధ పదార్థం అనాలేమో!) అనే పదం ఇటీవల కాలంలో ఎక్కువగా వినిపిస్తున్నది. ఒకప్పుడు కేవలం సైన్స్ విద్యార్థులు, ఆ రంగంలో ప్రవేశం ఉన్న వారికి మాత్రమే పరిమితమైన ఈ పదం ఇప్పుడు అనేకానేక సందర్భాల్లో వినిపిస్తున్నది. ఇంతకీ యాంటీ మేటర్ అంటే ఏమిటి? సూక్ష్మంగా చెప్పాలంటే, విరుద్ధ కణాలతో కూడిన పదార్థం లేదా ద్రవ్యం. ఉదాహరణకు హైడ్రోజన్ పరమాణువు కేంద్రకంలో ధనావేశంగల ఒక ప్రోటాన్ ఉంటే, దాని చుట్టూ రుణావేశంగల ఒక ఎలక్ట్రాన్ పరిభ్రమిస్తూ ఉంటుంది. అదే విరుద్ధ హైడ్రోజన్ పరమాణువు కేంద్రంలో రుణావేశం ఉండే విరుద్ధ ప్రోటాన్ ఉంటే, దాని చుట్టూ ధనావేశంగల పాజిట్రాన్ పరిభ్రమిస్తూ ఉంటుంది. విరుద్ధ హైడ్రోజన్‌ను కృత్రిమంగా లాబొరేటరీలో సృష్టించారు. విరుద్ధ ద్రవ్యంలోని కణాల ఉనికిని రిలేటివిస్టిక్ క్వాంటం మెకానిక్స్‌గా పేర్కొంటారు. ఇది భౌతిక శాస్త్రంలో ఒక విభాగం.

కొత్త సాలీడు జాతి 'జయమంగళి'

కర్నాటకలోని దేవరాయనదుర్గ రిజర్వ్ ఫారెస్ట్‌లో కొత్త సాలీడు జాతిని గుర్తించారు. దీని జాడను జయమంగళి నది వద్ద కనిపెట్టడంతో, ఆ నది పేరే ఖరారు చేశారు. టెంకన జాతికి చెందిన ఈ సాలీడుకు టి అర్కావతి, టి మనులతో దగ్గరి సంబంధాలు ఉన్నాయి. ఇది దక్షిణ ఆసియాకు చెందిన టెంకనా జంపింగ్ స్పైడర్ (సాల్టిసిడే, ప్లెక్సిప్పినా) జాబితాలో చోటు సంపాదించుకుంది. భారతదేశంలోని దక్షిణ రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ)తోపాటు శ్రీలంక ఉత్తర ప్రాంతంలో ఈ జాతి సాలీళ్లు కనిపిస్తాయి. జయమంగళి జాతి సాలీడు తరచుగా నీడలో పెరిగే పొట్టి గడ్డితో కూడిన సంక్లిష్టమైన మైక్రోహాబిటాట్‌లలో, పొడి ఆకు చెత్తలో, పొడి ఆవాసాలలో, బహిరంగ ప్రదేశాల్లోని రాళ్లలో నివాసం ఉంటుంది. గడ్డితో కూడిన సాధారణ సూక్ష్మ ప్రదేశాలను వీడి దూరం వెళ్లవు.

సైన్స్

శాస్త్రవేత్త వింత వాదన!



శాస్త్రవేత్తలు ఎవరైనా కొత్త విషయాన్ని కనుగొన్నప్పుడు లేదా కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పుడు కాదని వాదించేవాళ్లు, తప్పని నిరూపించడానికి ప్రత్నించేవారు ఎక్కువగానే ఉంటారు. అప్పటి వరకూ తాము నమ్ముతూ వచ్చిన సిద్ధాంతానికి పూర్తి భిన్నంగా నూతన సిద్ధాంతం పుట్టుకొస్తే, దానిన అంత సులభంగా జీర్ణించుకోలేరు. ఇలాంటి వితండవాదం చేసే వారి జాబితాలో మొదటి స్థానం బవేరియాకు చెందిన రసాయన శాస్త్రవేత్త మాక్స్ జోసెఫ్ వాన్ పెట్టెంకొఫర్‌కే దక్కుతుంది. 'విబ్రియా కలరా' అనే బాక్టీరియా వల్ల కలరా వ్యాధిపై పరిశోధనలు చేసిన రాబర్ట్ కోచ్ అనే జర్మన్ శాస్త్రవేత్త కనుగొన్నప్పుడు, అతని సిద్ధాంతాన్ని పెట్టెంకొఫర్ నమ్మలేదు. బాక్టీరియా వల్ల కలరా రాదనేది ఆయన ప్రగాఢ విశ్వాసం. కోచ్ చెప్పిన సిద్ధాంతం తప్పని రుజువు చేయాలనే ఉద్దేశంతో అతను జ్యూస్‌లో కలరా బాక్టీరియాలను పెద్దమొత్తంలో కలుపుకొని తాగేసి, ప్రాణాల మీదకు తెచ్చుకున్నాడు. కలరా సోకిన అతనిని వెంటనే ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. అతి కష్టం మీద పెట్టెంకొఫర్ బతికిబట్టకట్టాడు. ఇంత జరిగినప్పటికీ కోచ్ సిద్ధాంతం తప్పని అతను వాదించడం విచిత్రం. ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన తర్వాత, తనకు కలరా వ్యాధి సోకడానికి బాక్టీరియా కారణం కానేకాదని వింత వాదన చేశాడు. మరో శాస్త్రవేత్తకు పేరుప్రఖ్యాతులు రాకూడదన్న అతను ప్రయత్నిస్తున్నాడనే విషయం స్పష్టమైంది.

మేధావులంతా ఒకే చోట...

ప్రపంచ మేటి శాస్త్రవేత్తలంతా ఒకే చోటు చేరితే.. గ్రూప్ ఫొటో తీసుకుంటే... ఇలాగే ఉంటుంది. 1927లో తీసిన ఈ ఫొటోలో మేరీ క్యూరీ, అల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి ఎంతో మంది హేమీహేమీలు ఉన్నారు. వెనుక నిల్చున్న వారు అగస్టే పికార్డ్, ఎమిలీ హెన్రియట్, పాల్ ఎహ్రెన్‌ఫెస్ట్, ఎడోర్డ్ హెర్జెన్, థియోఫిల్ డె డోండెర్, ఇర్వీన్ ష్రోడింగెర్, జెఫ వెర్స్చాఫెల్ట్, ఊల్ఫ్‌గాంగ్ పౌలీ, వార్నర్ హెసెన్‌బర్గ్, రాల్ఫ్ ఫౌలర్, లియాన్ బ్రిలోయిన్.

మధ్య వరుసలో.. పీటర్ డెబే, మార్టిన్ నుడ్సేన్, విలియమ్ లారెన్స్ బ్రాగ్, హెడ్రిక్ ఆంథోనీ క్రామెర్స్, పాల్ డిరాక్, ఆర్థర్ కాంప్టన్, లూయిస్ డె బ్రాగ్లీ, మాక్స్ బోర్న్, నియెల్స్ బొర్.

కింద వరుసలో.. మాక్స్ ప్లాన్క్, మేరీ క్యూరీ, హెడ్రిక్ లోరెంజ్, అల్బర్ట్ ఐన్‌స్టీన్, పాల్ లాంగెవిన్, చార్లెస యుగేన్ గయే, సిటిఆర్ విల్సన్, ఒవెన్ రిచర్డ్‌సన్.

పోటీ కోసం జికె

(గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)

- బ్రెజిల్ రాజధాని ఏది?
  బ్రెసిలియా.
- 'క్వీన్ ఆఫ్ పాప్' అని ఎవరిని పిలుస్తారు?
  మడోన్నా.
- ఏ ఖండాన్ని 'చీకటి ఖండం' అని పిలుస్తారు?
  ఆఫ్రికా.
- ప్రపంచంలో అతిపెద్ద ద్వీపం ఏది?
  గ్రీన్‌ల్యాండ్
- 'ది గ్రేట్ గాట్స్‌బై' ఎవరు రాశారు?
  స్కాట్ ఫిట్జ్‌గెరాల్డ్
- కాంతి వేగం ఎంత?
  సెకనుకు దాదాపు 299,792 కిలోమీటర్లు.
- 'ల్యాండ ఆఫ్ ది మిడ్నైట్ సన్' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
  నార్వే.
- పెన్సిలిన్‌ను ఎవరు కనుగొన్నారు?
  అలెగ్జాండర్ ఫ్లెమింగ్.
- రష్యా కరెన్సీ ఏమిటి?
  రష్యన్ రూబుల్.
- మొదటి చంద్రుని ల్యాండింగ్ ఏ సంవత్సరంలో జరిగింది?
  1969.
- అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి మహిళ ఎవరు?
  వాలెంటినా తెరేష్కోవా.
- భారతదేశ రాజధాని ఏది?
  న్యూఢిల్లీ.
- 'బ్లూ ప్లానెట్' అని ఏ గ్రహాన్ని పిలుస్తారు?
  భూమి.
- 'ది లాస్ట్ సప్పర్' ఎవరు చిత్రించారు?
  లియోనార్డో డావిన్సీ.
- ఐక్యరాజ్యసమితి (UN) ఏ సంవత్సరంలో ఉనికిలోకి వచ్చింది?
  1945.
- జపాన్ కరెన్సీ ఏమిటి?
  జపనీస్ యెన్.
- చంద్రునిపై అడుగు పెట్టిన మొదటి మనిషి ఎవరు?
  నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్.
- గ్వాకామోల్‌లో ప్రధాన పదార్థం ఏమిటి?
  అవకాడో.
- అమెరికన్ సివిల్ వార్ ఏ సంవత్సరంలో ముగిసింది?
  1865.
- 'కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో' ఎవరు రాశారు?
  కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్.
- దక్షిణ కొరియా రాజధాని ఏది?
  సియోల్.
- భూమి యొక్క వాతావరణంలో ఎక్కువ భాగాన్ని ఏ వాయువు కలిగి ఉంటుంది?
  నైట్రోజన్.
- మెక్సికో కరెన్సీ ఏమిటి?
  మెక్సికన్ పెసో.
- ప్రచ్ఛన్న యుద్ధం ఏ సంవత్సరంలో ముగిసింది?
  ప్రచ్ఛన్న యుద్ధం సాధారణంగా 1990ల ప్రారంభంలో ముగిసినట్లు పరిగణించబడుతుంది.
- అర్జెంటీనా రాజధాని ఏది?
  బ్యూనస్ ఎయిర్స్.

అమరుల ఉద్యమ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగించాలి

● సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ● బొల్లోజు రామాచారికి ఘన నివాళి

ప్రజాపక్షం/మణుగూరు : అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం మణుగూరు మండలం రామంజవరం గ్రామంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.అయోధ్య సోదరుడు బొల్లోజు రామాచారి సంతాప సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోరాటాలకు పురిటి గడ్డైన ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం నుండి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఆనాడు పార్టీ కుటుంబం అయినటువంటి వీరు 1960 సంవత్సరంలో మణుగూరుకు వచ్చి ఈ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై బి అయోధ్యకి అండగా చేదోడువాదరిగా ఉన్నారు. అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారని, వారి పోరాటం స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. బొల్లోజురామాచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నెల్లూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పట్టం నారాయణ , వాసిరెడ్డి చలపతిరావు, దొబ్బల వెంకటప్పయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీవాణి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు, కుర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీ కుమారి, సారెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, దుర్గాల సుధాకర్, ఎడారి రమేష్, కామిశెట్టి రామారావు, ఆర్ లక్ష్మీ నారాయణ, గడ్డం వెంకటేశ్వర్లు, బాడిస సతీష్, ఎస్ కే సర్వర్, మంగి వీరయ్య, కుటుంబరావు, వేల్పుల మల్లికార్జున్, పేరాల శీను, మువ్వ వెంకటేశ్వరరావు, వంగర సతీష్, మనోరచారి, పత్తిపాటి నాగేశ్వరరావు, మూలగని సమ్మక్క, నిర్మల, ప్రమీల, సుజాత, సిపిఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని వెంకటేశ్వరరావు, ఎస్వీ నాయుడు, తోట రమేష్, కొత్తపల్లి సీతారాములు మరియు వివిధ పార్టీలకు చెందిన నాయకులు అనేక మంది నాయకులు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

భవిష్యత్తు కమ్యూనిస్టులదే..

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి : సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తి కావస్తున్న సందర్భంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కోరారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం వరిపెల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా దేశంలో గ్రామ, గ్రామాన, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వంద సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అన్నారు. దేశంలో వంద సంవత్సరాల నుండి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పేద ప్రజల కోసం పోరాడుతుందన్నారు. పెట్టుబడిదారీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టిన పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. రానున్న రోజులు క మ్యూనిస్టులదే భవిష్యత్తు అన్నారు. వెనిజులా, శ్రీలంకలో మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తథ్యమని చెప్పారు. దేశంలో జమిలి ఎన్నికల మాట వినిపిస్తుందని, ఇది కేవలం పెట్టుబడిదారుల కోసమే ప్రధాని మోడీ జమిలి ఎన్నికలు

తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. కానీ దేశంలో ఇది సాధ్యం కాదు అన్నా రు. రాష్ట్రాల హక్కులను హరించడానికి దేశంలో బిజెపి పార్టీ ఒకటే ఉండాలని ఎంత ప్రయత్నం చేసినా రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బిజెపికి కొంత బుద్ధి చెప్పారని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెపుతారని, హర్యానా ఎన్నికల్లో కేవలం 0.5 శాతం ఓట్లతోనే బిజెపి అధికారంలోకి వచ్చిందని, అది బిజెపి గెలుపు కాదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల కోసం పని చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తా చాటాలని కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టుల వైపు ప్రజలు ఉన్నారని, స్థానిక సంస్థల్లో సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, వరిపెల్లి వెంకన్న, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి
స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

ఘన సన్మానం

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా ఇటీవల ఎన్నికై మొట్టమొదటి సారి మహబూబాబాద్ జిల్లా సమితి సమావేశానికి విచ్చేసిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తక్కెళ్లపల్లి శ్రీనివాసరావుపై పూలవర్షం కురిపించారు. అనంతరం మండలాల వారీగా, నియోజక వర్గాల వారీగా శాలువాలు కప్పి బొకేలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంతో అనుబంధం మరువలేనిది అన్నారు. భవిష్యత్తులో మానుకోట ఉద్యమానికి అండగా ఉంటానని ఎపుడు పిలిచినా మానుకోటకు వస్తానని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడిగా శీనన్న ఎన్నో సేవలు అందించాడని అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాటాలు చేశాడని తెలంగాణ ఉద్యమంలో శీనన్న చేసిన పోరాటం మరువలేనిది అన్నారు.

భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

ప్రజాపక్షం / సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతి నగర్‌కు చెందిన సర్వే నెంబర్ 1581లో రెండు ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమిని సిరిసిల్ల పట్టణానికి చెందిన భూ కబ్జాదారులు కబ్జా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అట్టి భూమిని కాపాడాలని కోరుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేములవాడలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు ఆ భూమికి 15కోట్ల విలువ ఉంటుందని, అట్టి భూమిని కాపాడడం కోసం ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. దీని కోసం సిపిఐ బలమైన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ భూమిని కాపాడలని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు బాచుపల్లి శంకర్, బాల రాజయ్య, శ్రీనివాస్, రాములు, రాజేందర్, మల్లయ్య, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలలో రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలి : గోదా శ్రీరాములు

ప్రజాపక్షం/భువనగిరి: ఇందిరమ్మ గ్రామ వార్డు కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలని జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల పట్టణ సమితి సమావేశం కామ్రేడ్ చొప్పరి సత్తయ్య అధ్యక్షతన భువనగిరిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సిపిఐ కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలోని 17 మండలాలలో, పురపాలక సంఘ వార్డులలో ప్రభుత్వం ఇందిరమ్మ గ్రామ కమిటీలు వేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మాత్రమే ఏకపక్షంగా నియమించుకుంటున్నారు. ఈ రకంగా గ్రామ కమిటీలు వేయడం వలన ఆపార్టీకి నచ్చిన వారినీ మాత్ర మే జాబితాలు తయారు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు సూచనలు కమిటీలు ఏ విధంగా నియమించాలో నిర్ణయించినదని ఇప్పుడు వేసుకుంటున్న కమిటీల వల్ల నిజమైన ఇల్లు లేని వారందరికీ అన్యాయం జరుగుతుందన్నారు. శాసనసభ్యులు ఏకపక్షంగా నియమించే విషయాన్ని వ్యతిరేకిస్తున్నాం. గ్రామ కమిటీలలో అన్ని రాజకీయ పార్టీలు ఎస్సి, బిసి, మైనార్టీలను పార్టీలను దృష్టిలో పెట్టుకొని నియమిస్తే ఇల్లులేని వారికి ఉపయోగం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ అర్హుల జాబితా మంజూరు చేయాలని కోరారు. భారత కమ్యూని స్టు పార్టీ జాతీయ సమితి పిలుపుమేరకు డిసెంబర్ 26 న 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శత వార్షికోత్సవాలు గ్రామ గ్రామాన జరపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత, సిపిఐ భువనగిరి మండల కార్యదర్శి మరిపెల్లి రాములు, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 16న బీడి యూనియన్ జిల్లా మహాసభ

ప్రజాపక్షం, నిజామాబాద్ అర్బన్ : జిల్లాలో బీడీ కార్మిక సంఘం మహాసభలు నవంబర్ 16న నిర్వహిస్తున్నామని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య అన్నారు. శుక్రవారం జిల్లా ఎఐటియుసి కార్యాలయంలో బీడీ కార్మిక సంఘంకు సంబంధించిన జిల్లా మహాసభలు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభలకు జిల్లాలోని బీడీ కార్మికులు,బట్టివాల, ప్యాకర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. జిల్లాలో బీడీ పరిశ్రమ అభివృద్ధిపై మహాసభలో చర్చించి ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటానికి కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయటం జరుగుతుందన్నారు. ఇట్టి మహాసభలకు ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, నాయకులు విలాస్, రాములు, గోవర్ధన్, ముక్కురాం పాల్గొంటారన్నారు. ఈ మహాసభల్లో బీడీ కార్మికులకు 26 రోజుల పని కల్పించాలని, టేకేదారు కమీషన్ పెంచాలని, కార్మికుల వేతనాలు పెంచాలని, బీడి పరిశ్రమపై జిఎస్‌టిని ఉపసంహరించుకోవాలని, డేంజర్ బొమ్మ గుర్తును రద్దు చేయాలని, కనీస పెన్షన్ ఏడున్నర వేలు నిర్ణయించి అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జీవనభృతి 4016 అమలు చేయాలని తదితర డిమాండ్లతో పాటు నిర్వహిస్తున్నందున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు చక్రపాణి, భానుచందర్, మహేష మల్లుబాయి, సాయి పాల్గొన్నారు.

31 నుండి 5వ తేదీ వరకు ఎఐటియుసి 105వ వారోత్సవాలు

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య గౌడ కళ్యాణ మండపంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 31 నుండి వచ్చే నెల ఐదవ తేదీ వరకు ఎఐటియుసి 105వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. 1920అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మికసంఘం ఎఐటియుసినే అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కార్మికుల హక్కుల సాధనకై అనునిత్యం పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసినే అన్నారు. ఎఐటియుసి పోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన అ న్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారాం, ఉపాధ్యక్షులు శ్యామ్‌సుందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఒడిశాలో తీరం దాటిన 'దానా' తుపాన్

- శుక్రవారం ఉదయం 8-30కు తీరం దాటిందని 'ఐఎండి' నిర్ధారణ
- పశ్చిమబెంగాలలో ఒకరు మరణించారని సిఎం మమత వెల్లడి
- ఒడిశా, బెంగాల్ రాష్ట్రాలలో శుక్రవారం ఉదయం నుంచి రైళ్లు, విమాన సర్వీసుల పునరుద్ధరణ

భువనేశ్వర్ / కోల్‌కతా / రాంచీ : వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ 'దానా' తుపాన్ గురువారం అర్ధరాత్రి తర్వాత (1205గంటలకు) అంటే శుక్రవారంలోకి ప్రవేశించిన సమయాన తీరం దాటింది. ఒడిశా రాష్ట్రం కేంద్రపారలోని భితర్కనికభద్రక్ జిల్లాలోని ధమ్రా మధ్య గురువారం అర్ధరాత్రి దాటిన అనంతరం తీరం దాటే ప్రక్రియ ప్రారంభమైందన్న విషయాన్ని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ధృవీకరించింది.'దానా' తుపాన్ తీవ్రస్థాయికి మారిన సమయంలో గంటకు 110కి.మీ.ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచి బీభత్సకర పరిస్థితి నెలకొంది. తీవ్రతుపానుగా రూపాంతరం చెంది తీరం దాటే ప్రక్రియ సమయంలో ఒడిషా రాష్ట్రం అంతటా భారీ వర్షాలు కురిశాయి. 'దానా' తుపాను ప్రభావం వల్ల ఒడిశాలోని ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో ఇళ్లు, మౌళికసదుపాయాలకు తీవ్ర నష్టమేమీ సంభవించలేదు. కానీ వృక్షాలు కూకటివేళ్లతో కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తుపాను ప్రభావిత ఒడిశా, పశ్చిమ బెంగాల్ రెండు రాష్ట్రాలలో దానా తుపాను తీరం దాటిన అనంతరం రైళ్లు, విమానసర్వీసులు పునరుద్ధరింపబడ్డాయి. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన చర్యల ('జీరో కాజువాలిటీ మిషన్') ఫలితంగా ఎలాంటి ప్రాణనష్టం నమోదు కాలేదని సంతృప్తి వ్యక్తంచేశారు. అయితే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు 'దానా' తుపాను కారణంగా రాష్ట్రంలో ఒకవ్యక్తి మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తీవ్రతుపాన్ తీరం దాటే పూర్తి ప్రక్రియకు కనీసం 830గంటల సమయం పట్టిందని ఐఎండి తెలియజేసింది. గురువారం అర్ధరాత్రి దాటాక 1205గంటలకు తీరం తాకిన 'దానా' తుపాన్ భూమార్గం చేరి శుక్రవారం ఉదయం 830గంటల సమయంలో తీరాన్ని దాటిందని భారత వాతావరణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉంటే శుక్రవారం ఉదయం ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝీ భువనేశ్వర్‌లో తుపాన్ పరిస్థితిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తీవ్ర తుపాన్ 'దానా' మూలంగా ఒడిశా రాష్ట్రంలో ప్రజలు ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం కానీ, గాయపడ్డ వివరాలు కానీ నమోదు కాలేదని ప్రకటించారు. గురువారం రాత్రి బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలకు కూలిపోయిన చెట్లు రహదారులపై రాకపోకలను స్తంభింపజేశాయని, వాటన్నింటినీ పూర్తిగా తొలగించి రాకపోకలను పునరుద్ధరించే పనుల్లో రెస్క్యూ బృందాలు, ఒడిశాకు చెందిన సంబంధిత శాఖల సిబ్బంది శ్రమిస్తున్నారని చెప్పారు. నేలకొరిగిన విద్యుత్‌స్తంభాలు, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేపట్టి వెంటనే వాటిని పునరుద్ధరించే కార్యక్రమం యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు. తుపాను ప్రభావిత జిల్లాలైన కేంద్రపారా, బాలసోర్, భద్రక్ జిల్లాలలో శుక్రవారం ఉదయం 6గంటల వరకు విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించనున్నట్లు చెప్పారు. పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ శుక్రవారం నాడు మాట్లాడుతూ అధికార యంత్రాంగం దానా తీవ్ర తుపాను బీభత్సం వార్తల నేపథ్యంలో అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వెంటనే లోతట్టు ప్రాంతాలకు చెందిన దాదాపు 2.16లక్షల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అయితే ఒక వ్యక్తి మరణించినట్లు సమాచారం అందిందన్నారు. మమతాబెనర్జీ రాష్ట్ర సచివాలయం 'నబన్న'లో రాత్రి అంతా సమయాన్ని వెచ్చించి అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీచేస్తూ సురక్షిత ప్రాంతాల ప్రజలకు పునరావాస శిబిరాలలో కల్పిస్తున్న ఏర్పాట్ల గురించి వాకబు చేస్తూ సంబంధిత అధికారులు అందరినీ అప్రమత్తం చేశారు.దానా తుపాను మూలంగా దక్షిణ బెంగాల్‌లోఈదురుగాలులతో కూడిన వర్షాలకు అతలాకుతలమైంది. పుర్బా మేదినీపుర్‌లోని మందర్‌మణిలో వివిధ ప్రాంతాలు, దక్షిణ 24పరగాణాల జిల్లాలోని గోసబ ప్రాంతాలు జల దిగ్బంధం అయినట్లు నివేదికలు అందాయి. పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా విమానాశ్రయంలో గురువారం రాత్రి నుంచి విమానసర్వీసులు రద్దు కాగా, శుక్రవారం ఉదయం 8గంటల నుంచి తిరిగి విమానాల రాకపోకల కార్యకలాపాలు పునరుద్ధరించబడ్డాయి.ఈస్టర్న్ రేల్వే పరిధికింది సీల్దా డివిజన్‌లో రైళ్ల సర్వీసులు శుక్రవారం ఉదయం 10గంటలకు తిరిగి ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం బిజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఉదయం 9గంటలకు తొలి విమానం ల్యాండింగ్ కావడంతో కార్యకలాపాలు పునరుద్ధరింపబడ్డాయి.

'దానా'తుపాన్ వర్ష దిగ్బంధంలో 'జార్ఖండ్' గజగజ

'దానా' తీవ్ర తుపాను బీభత్సం జార్ఖండ్ రాష్ట్రానికి చేరింది. భారీ వర్షాల ఉధృతికి జార్ఖండ్‌లోని పలు ప్రాంతాలు గజగజవణుకుతున్నాయి. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరేన్ శుక్రవారం మాట్లాడుతూ తాను తుపాన్ పరిస్థితిని గత 24గంటలుగా ఎప్పటికప్పుడు సమీక్షించినట్లు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు. ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా అప్రమత్తంగా ఉండి చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. కోల్‌కతా రీజియన్‌కు ఆనుకుని ఉన్న జార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భమ్, సెరాయ్‌కెలాఖర్స్‌వాన్, తూర్పు సింగ్‌భమ్ జిల్లాలలో గురువారం రాత్రి నుంచి భారీవర్షాలు కురుస్తూనే ఉన్నాయి. తన కున్న సమాచారం మేరకు మరికొద్ది గంటలలో 'దానా' తీవ్ర తుపాన్ నెమ్మదిస్తుందని హేమంత్ సోరేన్ చెప్పారు. తాజా వాతావరణ పరిస్థితి జార్ఖండ్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో ఎన్నికల కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నాయి. శుక్రవారం నాడు ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం బొకారోలో ఎన్నికల ర్యాలీలో పాల్గొనాల్సి ఉంది. అయితే వాతావరణ పరిస్థితి దృష్ట్యా ఆ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.

ధాన్యం సేకరణలో జాప్యంపై
పంజాబ్‌లో ఎస్‌కెఎం ఆందోళన

అనేక ప్రాంతాల్లో రోడ్ల దిగ్బంధనం : వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం

లూధియానా/ కపుర్తల : ధాన్యం సేకరణ, తరలించడంలో జాప్యానికి వ్యతిరేకంగా పంజాబ్‌లో రైతులు ఆందోళన నిర్వహించారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యంలో అన్నదాతలు పలు ప్రాంతాల్లో రోడ్లు దిగ్బంధించారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లూధియానాలో సామ్లర్, ఖన్నా, దోర్హా, మచ్చివారా, జాగ్రాన్, ముల్లాన్‌పూర్, రాయ్‌కోట్ సహా అనేక ప్రాంతాల్లో రైతులు రోడ్లపై ధర్నాలు చేశారు. ఎస్‌కెఎం నేత బాల్బీర్ సింగ్ రాజేవల్ మాట్లాడుతూ పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ రెండు కూడా ఈ గందరగోళానికి కారణమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో బ్లేమ్ గేమ్ ఆడవద్దని సూచించారు. దేశం, రైతుల ప్రయోజనాల మేరకు వారి విధులను సక్రమంగా నిర్వర్తించాలని బాల్బీర్ డిమాండ్ చేశారు. ఇక కపుర్తలలో మహిరా వద్ద జలంధర్–అమృత్‌సర్ జాతీయ రహదారిపై, ధిల్‌వాన్ టోల్‌ప్లాజా వద్ద, ముండి మౌర్ గ్రామ సమీపంలో కపుర్తల– గోఇండ్వాల్ రోడ్, న్యూ గ్రెయిన్ మార్కెట్ కపుర్తల–సుల్తాన్‌పుర్లోధి రోడ్‌పై రైతులు ట్రాఫిక్‌ను అడ్డుకున్నారు. రోడ్ల మధ్యలో కూర్చుని ధర్నా చేశారు. ఖరీఫ్ పంట సేకరణ, తరలింపులో జాప్యం చేస్తుండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర కంటే తక్కువగా దళారులు కోనుగోలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని పలువురు అన్నదాతలు మండిపడ్డారు. పంజాబ్ కిసాన్ యూనియన్ (బఖీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్దీప్ సింగ్ మాట్లాడుతూ కపుర్తల లోని అనేక ప్రాంతాల్లో ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఉదయం 11 గంటలకు మొదలైన ఆందోళనలు మధ్యాహ్నం 3 గంటలకు వరకు కొనసాగాయన్నారు. ఇదిలా ఉండగా, ఫగ్వారాలో భారతి కిసాన్ యూనియన్ (దౌబా) ఆధ్వర్యంలో చేస్తున్న రైతుల నిరవధిక ఆందోళన శుక్రవారం ఐదువ రోజుకు చేరింది. బికెయు (డి) ప్రధాన కార్యదర్శి సట్నాసింగ్ సాహ్ని మాట్లాడుతూ శనివారం పెద్ద ర్యాలీ, నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 26వ తేదీ నుంచి పంజాబ్‌లోని అనేక ప్రాంతాల్లో నిరవధికంగా రోడ్లను దిగ్బంధిస్తామని బికెయు(డి)లో భాగమైన కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) గు రువారం ప్రకటించింది. కాగా, తమ డిమాండ్ల నెరవేర్చవరకు ధాన్యాన్ని కొనగోలు చేసేందుకు రాష్ట్ర రైస్ మిల్లర్లు నిరాకరించడంతో అనేక మండీ ల వద్ద ధాన్యం పేరుకుపోయింది.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మంగళవారం కేం ద్ర హోంమంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి రాష్ట్ర రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశా రు. అయితే బిజెపి నేతృత్వంలోని కేంద్ర సర్కార్ రాష్ట్రం నుంచి ఆహారపదార్థాల నిల్వలను ఖాళీ చేయడం లేదని అధికార ఆప్ మండిపడింది. కొత్త పంటలకు స్థలం లేకుండా ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించింది.

అన్మోల్ బిష్ణోయ్‌పై రూ.10లక్షల రివార్డ్ ప్రకటించిన 'ఎన్ఐఎ'

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా హడలెత్తిస్తున్న జైలులోని గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌కు స్వయానా సోదరుడైన అన్మోల్ బిష్ణోయ్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) రూ.10లక్షల రివార్డు ప్రకటించింది. ఈ విషయాన్నిశుక్రవారం నాడు ఎన్ఐఎ అధికారులు వెల్లడించారు. అన్మోల్ అరెస్ట్‌కు దోహదపడేలా ఆచూకీ తెలియజేసిన వారికి రూ.10లక్షల మొత్తాన్ని అందజేస్తామని తెలిపారు. ముంబైలో ఏప్రిల్‌లో ప్రముఖ బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ నివాసం వద్ద కాల్పులు జరిగిన ఘటనలో, ఇటీవల మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్య ఘటన వెనక అన్మోల్ భాగస్వామి అయ్యాడని ఎన్ఐఎ భావిస్తోన్న క్రమంలో ఆయన్ను మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చి ఎన్ఐఎ ఆయన అరెస్ట్‌కోసం తీవ్రంగా గాలిస్తోంది. అన్మోల్ బిష్ణోయ్ అలియాస్ భాను కెనడాలో జీవిస్తున్నాడని దర్యాప్తు సంస్థ అధికారులు, అతడు తరచుగా అమెరికా వెళ్లి వస్తున్నట్లు అధికారులు గత నెలలో వెల్లడించారు. సల్మాన్‌ఖాన్ ఇంటి బయట కాల్పులు జరిగిన ఏప్రిల్ మాసంలోనే అన్మోల్‌పై ఎన్ఐఎ లుక్ ఔట్ నోటీసులను జారీచేసింది. దేశ రాజధాని ఢిల్లీ, దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించేందుకు నిధులు సేకరణతో పాటు, యువతను రిక్రూట్‌చేసే కుట్రల్లో భాగస్వాములైనందుకు బిష్ణోయ్ సోదరులు సహా 9మందిపై ఎన్ఐఎ 2022 ఆగస్టులోఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

సామాన్యుల కూడు లాక్కుంటున్న ట్రిపుల్ ఇంజిన్ సర్కార్

న్యూఢిల్లీ : ఆహార పదార్థాల ధరలు పెరుగుతుండడంతో బిజెపిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన మహారాష్ట్రలోని ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ సాధారణ ప్రజల పళ్లాల్లో నుంచి ఆహారాన్ని లాక్కుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి, దాని మిత్రపక్షాలకు వీడ్కోలు తలుపులు పూర్తిగా తెరవాలని మహారాష్ట్ర ప్రజలు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో నవంబరు 20వ తేదీన ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి విధించిన ద్రవోల్బణంతో మహారాష్ట్ర సహా దేశ ప్రజలు కష్టాలు పడాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీని పారద్రోలాల్సిన అవసరం ఉందని ఖర్గే హిందీలో ఎక్స్‌లో పోస్టు చేశారు. సాధారణ 'థాలి' ధర కేవలం ఏడాది కాలంలోనే 52 శాతం పెరిగిందని ఖర్గే పేర్కొన్నారు. 'అక్టోబర్ 2023–అక్టోబర్ 2024 మధ్య, సాధారణ శాకాహార థాలీలో ఉపయోగించే పదార్థాలు టమోటా ధరలు 247 శాతం పెరిగాయని, బహుశా ఆర్థిక మంత్రి తినని వెల్లుల్లి ధర 128 శాతం పెరిగిందని, సగటున, అన్ని కూరగాయల ధరలు 89 శాతం పెరిగాయని ఖర్గే పేర్కొన్నారు. వంటనూనె, ఉప్పు, మైదా వాటి ధరలు 18 శాతం వరకు పెరిగాయన్నారు. ద్రవ్యోల్బణ వలయం ద్వారా మహారాష్ట్ర ప్రజల ఆకాంక్షలను బిజెపి నొక్కేసిందని కాంగ్రెస్ చీఫ్ అన్నారు. 'ఈసారి బిజెపి, దాని మిత్రపక్షాలకు వీడ్కోలు తలుపులు పూర్తిగా తెరవాలని మహారాష్ట్ర నిర్ణయించుకుందని ఖర్గే ఉద్ఘాటించారు.

'వికసిత్ భారత్' సాకారంలో
వైద్యులదే కీలక పాత్ర

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్బోధ

రాయ్‌పూర్ : వైద్య వృత్తిదారులు మారుమూల శివారులలో నివసించే ప్రజల శ్రేయస్సు కోసం అపారమైన బాధ్యతలను నిర్వర్తిస్తుంటారని, వారి నిర్ణయాలు ప్రజల ప్రాణాలను రక్షించడానికి అనుసంధానించబడటమే కాకుండా వైద్యరంగంలోని ఆధునిక సాంకేతికతలను అందించడం కోసం అనుక్షణం తాపత్రయపడుతూనే ఉంటారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రస్తుతించారు. శుక్రవారం నాడు ఛత్తీస్‌ఘర్ రాష్ట్రం రాయ్‌పూర్ లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎఐఐఎంఎస్) రెండవ స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై తన సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న వైద్య విద్యార్థులను ఉద్దేశించి ద్రౌపదిముర్ము ప్రసంగిస్తూ విధినిర్వహణలో ఉన్న వైద్యవృత్తిదారులు మితిమీరిన భావోద్వేగం, సున్నితత్వంతో కూడిన అభిప్రాయాల నడుమ ఒక చిన్న అంతరంతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. 2047నాటికి 'వికసిత్ భారత్' కలను సాకారం చేసుకోవడంలో వైద్యవృత్తిదారులు ఒక కీలక పాత్రను పోషించనున్నారని చెప్పారు. మానవ జీవితాలు శీఘ్రగతిన ప్రభావితమయ్యేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అధిక ప్రభావాన్ని చూపిస్తుందనడంలో ఎంత మాత్రం అతిశయోక్తిలేదన్నారు. మారుమూల శివారు ప్రాంతాలలో నివసించే ప్రజల సంక్షేమానికి వైద్యులు అలాంటి ఆధునిక సాంతేతిక పరిజ్ఞానాలను వినియోగించాలని రాష్ట్రపతి సూచించారు. రాయ్‌పూర్ ఎఐఐఎంఎస్ ఆ దిశగా ప్రయత్నాలు సాధించగలదన్న ఆశాభావాన్ని ముర్ము వ్యక్తంచేశారు. అత్యవసర పరిస్థితులలో వాస్తవిక కాలం సమయంలో సహాయం అందించాలని అర్థించే వారి కోసం రాయ్‌పూర్ ఎఐఐఎంఎస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఆర్ఐ) బేస్డ్ క్లినికల్ డిసిషియన్ సపోర్ట్ సిస్టమ్‌పై పనిచేయాలని తాను చెప్పినట్లు ద్రౌపది ముర్ము తెలిపారు.

భారత్‌ను మించిన పెట్టుబడుల కేంద్రం మరొకటి లేదు

జర్మనీకి భారత్ వర్క్‌ఫోర్స్ వీసాలసంఖ్య పెరిగింది
జర్మన్ వాణిజ్య సమావేశంలో మోదీ

న్యూఢిల్లీ : భారత్ అభివృద్ధిలో జత కలిసేందుకు ఇదే సరైన తరుణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జర్మనీ వాణిజ్యవేత్తల ఆసియా–పసిఫిక్ వేదిక 18వ సదస్సులో శుక్రవారంనాడు ప్రధానమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడులు పెట్టేందుకు భారత్‌ను మించిన మరో ఉత్తమమైన ప్రదేశం ఎక్కడా లేదని అన్నారు.పెట్టుబడులు పెట్టడంద్వారా భారత పురోభివృద్ధిలో వాణిజ్యవేత్తలు భాగస్వాములు కావాలని మోదీ ఆకాంక్షించారు. అదేసమయంలో భారత్ నుండి నైపుణ్యంగల మానవ వనరులను తరలించేందుకు జర్మనీ ప్రతి ఏటా ఇచ్చే వీసాలసంఖ్యను 20న వేల నుండి 90 వేలకు పెంచిందని, జర్మనీ ఆర్థికవృద్ధికి భారత్ నైపుణ్యం మరింత దోహదపడుతుందని అన్నారు. సాంకేతికతను భారతదేశం ప్రజాస్వామ్యీకరణ చేసిందని, టెక్నాలజీ, ఇన్నొవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే నాలుగు మూలస్తంభాలు భారత అభివృద్ధి ఇతివృత్తాంతంలో కీలకపాత్ర వహిస్తున్నాయని, అందువల్ల పెట్టుబడులు సమకూర్చేందుకు భారత్‌ను మించిన అత్యుత్తమ కేంద్రం మరొకటి ఎక్కడ దొరుకుతుందని ఆయన ప్రశ్నించారు. దాదాపు 12 సంవత్సరాల విరామం తర్వాత ఈ సదస్సు మళ్ళీ జరిగింది. రెండుదేశాలమధ్య ప్రస్తుతం 30 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరుగుతున్నది. వందలసంఖ్యలో జర్మన్ కంపెనీలు భారత్‌లో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా భారత కంపెనీలు ఉనికి కూడా జర్మనీలో రోజు రోజుకూ పెరుగుతున్నది.

భారతదేశ నైపుణ్యం, భారత మానవ వనరుల నైపుణ్యం, సమర్థత, దీక్షాదక్షతలపై జర్మనీ దేశం ఎంతో ఆశాభావంతో, విశ్వాసంతో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా నరేంద్రమోదీ జర్మనీ వాణిజ్యవేత్తలకు గుర్తుచేశారు. భారతదేశం నుండి నైపుణ్యంగల మానవ వనరులను తరలించేందుకు భారతదేశ నైపుణ్యం, భారత మానవ వనరుల నైపుణ్యం, సమర్థత, దీక్షాదక్షతలపై జర్మనీ దేశం ఎంతో ఆశాభావంతో, విశ్వాసంతో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా నరేంద్రమోదీ జర్మనీ వాణిజ్యవేత్తలకు గుర్తుచేశారు. అందువల్ల భారత దేశ అభివృద్ధి ఇతివృత్తంలో జత కలిసేందుకు జర్మనీ వాణిజ్యవేత్తలకు ఇదే సరైన తరుణమన్నారు. జర్మనీ సంస్థలకు భారీ వాణిజ్య, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు, సమస్యలు లేని వాణిజ్య, తయారీ ఉత్పత్తులకు భారత్ ఒక ప్రధాన కేంద్రంగా రూపుదాల్చిందని మోదీ అన్నారు. తయారీరంగంలో,ప్రపంచ వాణిజ్యానికి భారత్ ప్రధాన కేంద్రంగా మారుతోందని మోదీ అన్నారు. దీంతోపాటు భారతదేశంలో ఎంతో శక్తిమంతమైన ప్రజాస్వామ్యవ్యవస్థ ఈ వాణిజ్య కార్యకలాపాలకు పెద్ద అండగా నిలిచిందని అన్నారు. భౌగోళికంగా, గిరాకీపరంగా, డేటా పరంగా భారత్‌కు ఎంతో ప్రాధాన్యం ఉందని ఆయన అన్నారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులకు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు రికార్డు స్థాయిలో ఉన్నాయని, ప్రపంచంలో తదుపరి భారతదేశం భవిష్యత్‌లో ఎంతో కీలకమైనపాత్ర నిర్వహించనున్నదన్నారు. భారత్‌లో పర్యటించే ఆసక్తిగల పెట్టుబడిదారులు భారతదేశ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని కూడా తనివితీరా చూసి ఆస్వాదించాలన్నారు.

2047 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఒక బృహత్తర ప్రణాళిక సిద్ధంగా ఉందని, అందువల్ల కీలకతరుణంలో జర్మనీ మంత్రివర్గం భారత్‌పై దృష్టి కేంద్రీకరించేందుకు ఒక పత్రాన్ని విడుదలచేసిందన్నారు. రెండు దేశాల వాణిజ్య అనుబంధాన్ని తదుపరి మరింత బలోపేతం చేసేందుకు ఈ పత్రం ఉపయోగపడుతుందన్నారు.

శాంతి పునరుద్ధరణ కృషికి భారత్ సిద్ధం

జర్మన్ ఛాన్సలర్‌తో మోదీ ఐజిసి భేటీ

న్యూఢిల్లీ : ఉక్రేన్, పశ్చిమాసియా ప్రాంతాలలో జరుగుతున్న యుద్ధాలు తీవ్ర ఆందోళనకరంగా ఉన్నాయని, ఈ తరుణంలో శాంతి పునరుద్ధణ కృషికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. భారత్–జర్మనీ ప్రభుత్వాలమధ్య ఏడవసారి జరుగుతున్న సంప్రదింపుల (ఐజిసి) సమావేశం సందర్భంగా జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ షుల్జ్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఉక్రేన్‌లో జరిగే సంఘర్షణకు ఒక రాజకీయ పరిష్కారం సాధించడానికి భారత్ తనవంతు కృషి చేయాలని ఐజిసిలో షుల్జ్ కోరడంతో మోదీ పైవిధంగా స్పందించారు. 21వ శతాబ్దంలో ఎదురవుతున్న సవాళ్ళను, సమస్యలను పరిష్కరించడానికి 20వ శతాబ్దంలో ఏర్పాటు చేసి ప్రపంచ వేదికల ద్వారా సంపూర్ణ, సంతృప్తికరమైన పరిష్కారాలు సాధ్యం కాదని, అరకొర పరిష్కారాలే ఉంటాయని ఈ సందర్భంగా షుల్జ్ అంగీకరించారని కూడా మోదీ పేర్కొన్నారు.ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సహా అంతర్జాతీయస్థాయిలో పనిచేసే బహుముఖ సంస్థలలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కూడా ప్రధానమంత్రి మోదీ అన్నారు. అంతకుముందు ఐజిసిని ఆయన ప్రారంభిస్తూ, ప్రపంచం తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న సమయంలో భారత్–జర్మనీ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఎంతో బలపడిందన్నారు. ప్రపంచం ఇప్పుడు అనిశ్చితిలో, ఉద్రిక్తతలమధ్య కొట్టుమిట్టాడుతోందని, ఇండో–పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛానౌకాయానం చేయడానికి చట్ట నిబంధనల అమలు విషయంలో కూడా తీవ్ర ఆందోళన నెలకుని ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో భారత్, జర్మనీమధ్య వ్యూహాత్మక బంధం వేళ్ళూనుకుని ఉందన్నారు. ఇరుదేశాల మైత్రీబంధానికి చిహ్నంగా షుల్జ్ భారత్‌లో మూడోసారి పర్యటిస్తున్నారన్నారు. 2022లో ఐజిసి బెర్లిన్‌లో జరిగింది. ఈ సమావేశంలో రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక సహకారంపై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ రెండు సంవత్సరాలలో వివిధ రంగాలలో వ్యూహాత్మక సంబంధాలలో జరిగిన పురోగతిని వారు సమీక్షించారు.

భర్తను చెట్టుకు కట్టేసి.. భార్యపై అత్యాచారం

పాల్ : మధ్యప్రదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. రాష్ట్రంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలపై లైంగిక దాడికి తెగబడ్డారు. రేవాలో భర్తను చెట్టుకు కట్టేసి.. భార్యపై లైంగిక దాడి చేశారు. అంతేకాకుండా దానిని వీడియో సైతం తీశారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేస్తే.. సోషల్ మీడియాలో ఈ వీడియో పోస్ట్ చేస్తామని దంపతులను బెదిరించారు. ఈ ఘటన ఈ నెల 21వ తేదీన చోటు చేసుకుంది. ఈ ఘటనపై దంపతులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అందులోభాగంగా పలువురు అనుమానితులను అరెస్ట్ చేశామని పోలీసులు వెల్లడించారు. దంపతులు పిక్నిక్‌లో భాగంగా రేవాకు వచ్చారని తెలిపారు. ఆ క్రమంలో ఈ దారుణం చోటు చేసుకుందని పేర్కొన్నారు.

ఇండోర్‌లో దారుణాతి దారుణం...

ఇక మరో ఘటన దేశంలోనే అత్యంత పరిశ్రుభమైన నగరంగా పేరు పొందిన ఇండోర్‌లో చోటు చేసుకుంది. నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మహిళపై లైంగిక దాడి జరిగింది. అనంతరం బాధితురాలు అయిన మహిళ.. సదర్ బజార్ ప్రాంతంలో అర్ధనగ్నంగా తిరుగుతుండడాన్ని పోలీసులు సిసి ఫుటేజ్‌లో గమనించారు. దీంతో అంతకు ముందు ఏం జరిగిందనే విషయాన్ని పోలీసులు నిర్ధారణ చేసుకున్నారు. దీంతో లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి సోనుగా గుర్తించారు. నిందితుడు సోనుగా నిర్ధారించి.. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పోలీసులు ప్రశ్నించారు. తానే ఈ నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోను దినసరి కూలిగా పని చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఇక ఈ రెండు వేర్వేరు ఘటనల్లో లైంగిక దాడి జరిగిన మహిళలను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ వరుస ఘటనలపై మధ్యప్రదేశ్ పిసిసి చీఫ్ జీతూ పట్వారీ అధికార బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈవెంట్‌లో ఉంటే... ఓ ఆడ కూతురు రోడ్డుపై నగ్నంగా

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
శనివారం, అక్టోబరు 26

నిర్ణయం వెంటనే చర్యలు

2020లో గాల్వాన్ ప్రాంతంలో భారత్–చైనాల సరిహద్దు ఘర్షణకు, నాలుగేళ్లుగా ఇరుదేశాల సంబంధాల్లో ఉద్రిక్తతకు హేతువైన వివాదాస్పద ప్రాంతంలో గస్తీ పునరుద్ధరణకు ఇరుదేశాల మధ్య ఒప్పందం జరిగినట్లు ప్రకటించటం, ఆ రెండోరోజున రష్యాలో 'బ్రిక్స్' సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశమై ఆ స్ఫూర్తిని ముందుకుగొనిపోయేందుకు తదనంతర చర్యలు ప్రారంభించాలని నిర్ణయించిన వెనువెంటనే తూర్పు లఢాక్‌లోని డెప్సాంగ్–డెమ్‌చోక్‌లో ఘర్షణ పాయింట్ల నుండి ఇరుదేశాల సైన్యాలు ఉపసంహరణ చర్యలకు ఉపక్రమించటం శుభసూచకం. ప్రస్తుతం గుడారాలు, ఇతర సైనిక సామాగ్రి తొలగింపు మొదలైంది. దాని కొనసాగింపుగా ఇరుదేశాల సైన్యాలు తమ పాత స్థావరాలకు ఉపసంహరించుకుంటాయి. ఆ తదుపరి సరిహద్దు నిర్ణాయక ఉన్నతాధికార కమిటీ చర్చలు ప్రారంభిస్తుంది. ''ఉపసంహరణలు పరస్పరం జరుగుతున్నాయి. 2020 ఏప్రిల్ ఘర్షణల తర్వాత అక్కడ జరిగిన నిర్మాణాల తొలగింపు తర్వాత గస్తీ ప్రారంభం కావటానికి కొంత సమయం పడుతుంది'' అని చెప్పారు ఒక అధికారి. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఢిల్లీలో ఒక సమావేశంలో ప్రసంగిస్తూ, ''విస్తృతమైన స్థూల ఏకాభిప్రాయం కుదిరింది. సాంప్రదాయకమైన ప్రాంతాల్లో గస్తీ, పశువులు మేపుకోవటం అందులో ఉంది. సంభాషణలకున్న శక్తి అటువంటిది'' అన్నారు.

దౌత్యరంగంలో ముమ్మరంగా సాగిన కృషి ఫలించి అది కజాన్‌లో నరేంద్రమోదీ, జిన్‌పింగ్ సమావేశానికి దారితీసింది. 2020లో సరిహద్దుపై సైనిక మోహరింపు తర్వాత ఇదే వారి తొలి సమావేశం. ద్వైపాక్షిక సంబంధాల స్థిరీకరణకు, పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఇరువురూ అంగీకరించారు. ఇరుదేశాలమధ్య కమ్యూనికేషన్, కోపరేషన్ మరింతగా పెంచుకోవాలని జిన్‌పింగ్ వక్కాణించారు. 1993 నాటి సరిహద్దు శాంతి, సామరస్యం ఒప్పందం, 2013 నాటి సరిహద్దు రక్షణ సహకార ఒప్పందం ప్రాతిపదికపై సరిహద్దు చర్చలు సీరియస్‌గా ప్రారంభించాలి. సమస్యను సమగ్రంగా పరిశీలించేందుకై భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ త్వరలోనే చైనా భద్రతా సలహాదారుని త్వరలోనే కలవనున్నారు.

ద్వైపాక్షిక సంబంధాల వృద్ధి కేవలం సరిహద్దు ఉద్రిక్తతల సడలింపు, వ్యాపారాభివృద్ధిపైనే ఆధారపడిలేదు. ఇరుదేశాల విదేశాంగ విధానాలు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయి. చైనా రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అమెరికాను ఢీ కొంటున్నది. భారత్ కనీసం 2030 నాటికి మూడవ స్థానానికి చేరుకోవాలని ఆశిస్తున్నది. ఆ ప్రయత్నం ఫలించాలంటే చైనాతో ఆర్థిక, పారిశ్రామిక , 'సాంకేతిక సహకారం చాలా అవసరం. రెండోవైపున, అన్ని అగ్రరాజ్యాలతో స్నేహం పేరుతో మోదీ ప్రభుత్వం అమెరికా వైపు బలంగా మొగ్గింది. వర్ధమాన దేశాలకు దూరమైంది. ఎస్‌సిఒ, బ్రిక్స్ లాంటి అమెరికా ఆధిపత్య వ్యతిరేక బహుళపక్ష వేదికల్లో భాగస్వామిగా ఉన్నా క్రియాశీలత తగ్గించుకుంది. ఆసియా – పసిఫిక్‌లో చైనాకు వ్యతిరేకంగా అమెరికా ఏర్పరిచిన క్వాడ్‌లో ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలిసి భాగస్వామి అయింది. ఇక రక్షణ ఒప్పందాలు కోకొల్లలు. పర్యవసానంగా గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని ఖండించలేని దుస్థితిలో ఉంది. ఈ భావనలో మార్పు తేవలసిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉంది.

ఆర్థికరంగంలో వాణిజ్యం యథావిధిగా జరుగుతున్నా చైనా పెట్టుబడులపై మన ప్రభుత్వం విధించిన ఆంక్షలవల్ల చైనా కంపెనీల నుండి ప్రత్యక్ష పెట్టుబడులు, చైనా నుండి ఉపసంహరించుకుంటున్న అమెరికా కంపెనీల పెట్టుబడులు భారత్‌ను దాటవేసి ఇండోచైనా దేశాల దారి పట్టాయి. రష్యా, చైనా, భారత్ ఒకమాటపై ఒక బాటలో నడవగలిగితే అంతర్జాతీయ సంబంధాలను శాసించగలుగుతాయి. ఈ దిశలో భారత్–చైనాల మైత్రి, స్నేహ సంబంధాలకు విశేష ప్రాధాన్యత ఉం ది. అయితే అది నెరవేరటం అనుకునేంత సులభం కాదు.

పవన్ సనాతన ధర్మరక్షణ నినాదం వెనుక...

సురవరం సుధాకరరెడ్డి
సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి

నినాదం వెనుక ఏ ప్రయోజనాలు వున్నాయో పరిశీలించాలని మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ ఉపదేశించారు. చేగువేరా భక్తుడినని చెప్పుకున్న పవన్‌కల్యాణ్ హఠాత్తుగా సనాతన ధర్మం గురించి తిరుపతిలో ఊగి ఊగి ఉన్మత్తోపన్యాసం చేయడం చాలామందికి ఆశ్చర్యం కలిగింది.

ఈ అంశంపైన కామ్రేడ్ డి.వి. వి.ఎస్.శర్మగారు ఒక మంచి వ్యాసం రాసారు. నేనుకూడా కొన్ని అంశాలు జోడిస్తున్నాను. కొన్ని విషయాలు పునరావృతం కావచ్చు.

సనాతన ధర్మం అంటే ఏమిటి అనే అంశం దానిని బలపరిచే వారు చెప్పలేకపోతున్న ఒక బ్రహ్మపదార్థం. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమంటే హిందూ మతాన్ని వ్యతిరేకించడమనే ఒక అబద్ధపు వాతావరణాన్ని కలగజేస్తున్నారు.

ఇప్పుడు దానిపైన బెనారస్‌లో 1904లో హిందూ కాలేజీ ట్రస్టీలు ప్రచురించిన ఒక ఇంగ్లీషు పుస్తకాన్ని ఒక మిత్రుడు వాట్స్–అప్‌లో అందించాడు. 247 పేజీల ఈ పుస్తకం ద్వారా ''సనాతన ధర్మం'' ఏమిటో వారు నిర్వచించారు. ఈ పుస్తకంలో మూడు భాగాలు వున్నాయి. మొదటిపార్టు 6 ఛాప్టర్లులో హిందూమత మౌలిక భావనలు, రెండవ పార్టులో ఏడు చాప్టర్లు, సనాతన ధర్మము – హిందూ ఆచార వ్యవహారాలు, మూడవ పార్టులో సనాతన ధర్మము – నైతిక బోధనలు వున్నాయని వివరించారు.

బొల్లోజి బాబాగారు ''సనాతన ధర్మం కొన్ని చర్చనీయాంశాలు''గా అందులోని ప్రధాన అంశాలను చర్చించారు. వారి ప్రకారం సనాతన ధర్మం హిందుమత విశ్వాసాలు, ఆచారాలు, సాంప్రదాయాలు కలిపి ''సనాతన ధర్మం'' అవుతుంది. ఇందులో మనుధర్మ శాస్త్రం కూడా కలిసి వుంది. ప్రధానమైన సారాంశం బ్రాహ్మణాధిక్యతతో కూడిన వర్ణ విభజన. ఈ భూగోళంలోని సంపదంతా బ్రాహ్మణులదే. శూద్రులకు చదువుకునే హక్కు లేదు. వారు పై వర్గాలకు సేవచేయాలి. అస్పృశ్యతలు వారు సహజంగా సంఘ బహిష్కృతులే.

సనాతన ధర్మమని చెప్పబడే దానిని అనేక మంది హిందూ మత ప్రచారకులు కూడా నిరాకరించారు. ఉదాః వివేకానందుడు. కుల వివక్షను, అస్పృశ్యతను తీవ్రంగా నిరసించాడు. ఇతర మతాలలోకి వెళ్ళిన హిందువులను, మళ్ళీ హిందూమతంలోకి చేర్చి శుద్ధి చేసి, హిందూమతాన్ని సంస్కరించడానికి ప్రయత్నించిన ఆర్య సమాజ్ సంస్థాపకుడు స్వామి దయానంద సరస్వతి దీనిని నిరసించాడు.

సనాతన ధర్మానికి నిర్వచనం మారుతూ వచ్చినట్లు కనపడినా మౌలికంగా బ్రాహ్మణాధిక్యత, కులవివక్ష, అస్పృశ్యత. వేదాలలో యజ్ఞయాగాదుల్లో బలి ఇచ్చిన ఎద్దులు – దూడలు వాటి మాంసాన్ని, యజ్ఞం నిర్వహించిన బ్రాహ్మణులు భుజించేవారు. వందల వేల పశువుల వధ నిరంతర యజ్ఞాలలో కొనసాగడం పట్ల, రైతులు వ్యవసాయదారుల ఆగ్రహానికి గురికావడం, యజ్ఞయాగాదులు లేని పశువధలేని బౌద్ధమతం విస్తృతానికి తోడ్పడి వుండవచ్చు. ఆఖరి మగధరాజును హత్యచేసిన పుష్యమిత్రుడు బౌద్ధుల మీద దారుణమైన హింసాకాండ సాగించినా, హిందుమత పునరుద్ధరణ జరగలేదు. శంకరాచార్య హిందూమత పునరుద్ధరణ పెద్ద ఎత్తున సాగించిన సందర్భంలో యజ్ఞయాగాదులు లేని మతాన్ని, బ్రాహ్మణులకు మాంసభక్షణను నిషేధించినట్లు కనపడుతున్నది.

భగవద్గీతపై ఒక వివరమైన విశ్లేషణ చేసిన ప్రొ॥ రామకృష్ణ సనాతన ధర్మం మీద, ఆచార వ్యవహారాల మీద అనుమానాలు,

> **''సనాతనం అంటే చలనం లేని, మార్పును అంగీకరించని విశ్వాసం'' అని చెప్పవచ్చు. సనాతనం సమాజాన్ని వెయ్యేళ్లు వెనక్కు తీసుకెళ్తుంది.**
>
> **సనాతనం అంటే మార్పులేని పూర్వ ఆచార వ్యవహారాలు ఐతే సతీసహగమనం మళ్లీ ప్రవేశపెట్టాలి. ఆడపిల్లలకు ఎనిమిది సంవత్సరాలకే వివాహం చేయాలి. స్త్రీలకు ఆస్తిహక్కు వుండకూడదు. స్వతంత్రంగా జీవించకూడదు. శూద్రులు చదువుకోకూడదు.**
>
> **ఇందులో అన్ని విషయాలు కాకపోయినా కొన్నయినా పవన్‌కల్యాణ్‌కు తెలిసి వుండాలి. నిచ్చెనమెట్ల కులవ్యవస్థను, అస్పృశ్యతను ఆయన అంగీకరిస్తున్నట్లా? దానికి ఆయనే సమాధానం చెప్పాలి.**

వ్యతిరేకత ప్రారంభమైనప్పుడు ''శ్రీకృష్ణుడి'' ద్వారా భగవద్గీతను ప్రబోధింపజేసి వివక్షతతో కూడిన హిందూమత సనాతన ధర్మాన్ని కాపాడే ప్రయత్నం జరిగిందని, మాన్యుఫ్యాక్చరింగ్ కన్‌సెంట్ ''నీకు తెలియకుండానే నీ మెదడును నీ మనసును ''సనాతన ధర్మానికి సమ్మతిని'' పుట్టుక నుండి రుద్దుతున్నారు అన్నారు.

''సనాతన సంస్థ'' అనే ఒక సంస్థ గోవాలో వుంది. దాని కార్యక్రమాలు, సంస్థ అధినేతలు రహస్యం. ''అంధ వ్యతిరేక లేదా మూఢ విశ్వాసాల వ్యతిరేక ఉద్యమం నడుపుతున్న డా॥ నరేంద్ర దబోల్కర్‌ను, ప్రొఫెసర్ కుల్‌బర్గీని, కమ్యూనిస్టు నాయకుడు వామపక్ష రచయిత గోవింద పన్సారేను, ప్రగతిశీల జర్నలిస్టు గౌరి లంకేశ్‌ను హత్యచేసింది ఈ సనాతన సంస్థవారేనని పోలీసులు నిర్ధారణకు వచ్చి కేసులు పెట్టారు. అరెస్టులు చేశారు. కానీ ఎవరికీ శిక్షలు పడలేదు. 20 సంవత్సరాల క్రితమే ఆ సంస్థను నిషేధించాలని మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేసినా, అప్పటి కాంగ్రెసుగాని, ప్రస్తుత బిజెపి ప్రభుత్వంగాని స్పందించలేదు.

దీని అర్థం సనాతనమంటే ఒక మతవిశ్వాసమే కాదు. మూఢవిశ్వాసాలను వ్యతిరేకించకూడదు. సైన్సును అంగీకరించరాదు. మూఢవిశ్వాసాలను వ్యతిరేకించేవారిని హత్యలు చేసి, భయోత్పాతాన్ని సృష్టించాలి.

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి మరణించినప్పుడు, ఆయనకు నివాళి అర్పించడానికి వచ్చిన ఆర్యసమాజ్ నాయకుడు స్వామి అగ్నివేశ్‌ను బిజెపి కేంద్ర కార్యాలయంలో దుర్భాషలాడి, భౌతికదాడిచేసి, బట్టలు చించి అవమానించి పంపించారు. బహుశా స్వామి వివేకానంద బతికుంటే ఆయన మీద కూడా దాడి చేసేవారు. ''సనాతనం అంటే చలనం లేని, మార్పును అంగీకరించని విశ్వాసం'' అని చెప్పవచ్చు. సనాతనం సమాజాన్ని వెయ్యేళ్లు వెనక్కు తీసుకెళ్తుంది.

సనాతనం అంటే మార్పులేని పూర్వ ఆచార వ్యవహారాలు ఐతే సతీసహగమనం మళ్లీ ప్రవేశపెట్టాలి. ఆడపిల్లలకు ఎనిమిది సంవత్సరాలకే వివాహం చేయాలి. స్త్రీలకు ఆస్తిహక్కు వుండకూడదు. స్వతంత్రంగా జీవించకూడదు. శూద్రులు చదువుకోకూడదు. ఇందులో అన్ని విషయాలు కాకపోయినా కొన్నయినా పవన్ కల్యాణ్‌కు తెలిసి వుండాలి. నిచ్చెనమెట్ల కులవ్యవస్థను, అస్పృశ్యతను ఆయన అంగీకరిస్తున్నట్లా? దానికి ఆయనే సమాధానం చెప్పాలి.

సనాతన ధర్మాన్ని సమర్థించే ఆయన నినాదం వెనుక ఒక రాజకీయ ప్రయోజనం వుంది. మాజీముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి క్రిష్టియన్ కాబట్టి ఆయనను ఇరుకున పెట్టేందుకు తనను తాను హిందూధర్మ పరిరక్షకుడిగా ప్రతిష్టించుకొని, కేంద్ర బిజెపి మద్దతుతో తన బలాన్ని పెంచుకోవడం. దానికంటే ముఖ్యమైంది, టిడిపి నాయకుడు చంద్రబాబు కుమారుడు లోకేశ్ తదుపరి ముఖ్యమంత్రి కాకుండా, తాను ముఖ్యమంత్రి కావడానికి హిందూమతోద్ధారకుడిగా, సనాతన ధర్మపరిరక్షకుడిగా ముందుకు వచ్చి, ప్రభుత్వ వైఫల్యాల నుండి అసమర్థత నుండి దృష్టి మళ్లించే వాగాడంబరం.

అధికారం కోసం ఏ నినాదాన్నైనా ఉపయోగించుకోవచ్చునన్న ధర్మ సూక్ష్మం పవన్‌కల్యాణ్‌కు అర్థమైనట్లు కనబడుతుంది.

తటస్థ ఓటర్లే నిర్ణేతలు

అమెరికా ఎన్నికల్లో హోరాహోరీ పోరు!

అమెరికా అధ్యక్ష ఎన్నికలకు (నవంబర్ 5) మరో పదిరోజుల సమయం మాత్రమే మిగిలివుంది. అధ్యక్ష స్థానానికి ఎవరిని ఎన్నుకోవాలో ఇంకా తేల్చుకోలేక అమెరికా సమాజం తీవ్ర సందిగ్ధంలో పడింది. స్వాతంత్ర్యం వచ్చిన 248 ఏళ్ల తర్వాత కూడా ఒక మహిళను అధ్యక్షురాలిగా ఎన్నుకోవడానికి అమెరికన్ సమాజపు విజ్ఞత ఇంకా తడబాటు పడుతోంది. పరిపాలన చేయడంలో ఒక మహిళ కంటే పురుషుడే సమర్థుడనే ధోరణిలో అమెరికా మీడియాలో చర్చ జరగడం దిగ్భ్రాంతి కలిగించక మానదు.

'కొత్త అధ్యాయం తెరుద్దాం , కొత్త దారిలో ముందడుగు వేద్దాం' అంటూ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ ఇస్తున్న నినాదం జాతీయస్థాయిలో ఉత్తేజాన్ని, ఉద్వేగాన్ని , ఊపును తెచ్చిన దాఖలా కనిపించడం లేదు. అమెరికన్ చరిత్రలో తొలిసారిగా మహిళా అధ్యక్షురాలిని ఎన్నుకునేందుకు వీలుగా పార్టీలకు అతీతంగా ఒక విస్తృత ప్రజా కూటమిని సృష్టించడంలో డెమొక్రటిక్ పార్టీ వ్యూహకర్తలు విజయం సాధించలేక పోయారు. అలాగని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్ ట్రంప్ వాగ్దానం చేస్తున్న 'అమెరికన్ స్వర్ణ యుగం'

డి.సోమసుందర్,
సీనియర్ పాత్రికేయుడు,
(న్యూయార్క్ నుండి)
23.10.2024

నినాదం కూడా విస్తృత ప్రజామోదాన్ని పొందుతున్న ఆనవాళ్ళేమీ కనిపించడం లేదు.

మర్యాద హద్దులను అతిక్రమించి, ఒక్కోసారి అసభ్యతను కూడా జోడించి స్వసంకీర్తనం చేసుకుంటూ దూషణ ప్రసంగాలు సాగిస్తున్న డోనాల్ ట్రంప్ ను కట్టడి చేయడానికి రిపబ్లికన్ పార్టీలోని విద్యాధికులు ముందుకు రాకపోవడం కూడా విస్మయాన్ని కలిగిస్తున్నది. అమెరికన్ రాజకీయ చర్చలో ప్రస్తుతం కనిపిస్తున్న అనిశ్చితి, సందిగ్ధత , రాజకీయ ప్రతిష్టంభన ఎన్నికల తర్వాత కూడా కొనసాగ వచ్చునని పలువురు విశ్లేషకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ బహుళత్వం, వైవిధ్యం విస్తారంగా ఉన్న అమెరికన్ సమాజపు సమస్యలను అర్థం చేసుకోవడంలో, వాటికి తగిన పరిష్కారాలను రూపొందించడంలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు విఫలం అవుతున్నాయని ఎన్నికల సందర్భంగా జరుగుతున్న బహిరంగ చర్చ తేటతెల్లం చేసింది.అభ్యర్థుల ఉధృత ప్రచారం మధ్య అమెరికా అధ్యక్ష ఎన్నికల ముందస్తు పోలింగు ముమ్మరంగా కొనసాగుతోంది. మొత్తం నమోదైన ఇరవై నాలుగున్నర కోట్ల ఓట్లలో అక్టోబర్ 22వ తేదీ నాటికే సుమారు రెండుకోట్ల ఓట్లు పోలయ్యా యి. ముందస్తు పోలింగులో ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య 4.35 కోట్ల కు చేరింది. దాదాపు 35 రాష్ట్రాల్లో ముందస్తు పోలింగు ప్రారంభం కాగా, రానున్న వారంలో మరో 12 రాష్ట్రాలలో ముందస్తు పోలింగు జరగనున్నది. దాంతో ముందస్తు పోలింగు శాతం మరింతగా పెరుగుతుందని అంచనా. ఇద్దరు ప్రధాన అభ్యర్థుల మధ్య పోటీ అత్యంత హోరాహోరీగా నువ్వా నేనా అనే స్థాయికి మారింది. తాజా సర్వేల్లో ఇద్దరి మధ్య వ్యత్యాసం ఒకటి లేదా రెండు శాతపు పాయింట్లకు మించడం లేదు. తమ గణాంకాలలో మూడు శాతం అటూ ఇటూ మారవచ్చుననే షరతును అన్ని సర్వే సంస్థలూ ప్రకటిస్తున్నాయి. దీనినిబట్టి అంతిమ విజేత ఎవరో తుది పోలింగు తర్వాతే తేలుతుందని న్యూయార్క్ టైమ్స్, సి.ఎన్.ఎన్., వాల్ స్ట్రీట్ జర్నల్, బీబీసీ, అల్ జజీరా, ఫోర్బ్స్, వంటి సంస్థలు అంటున్నాయి. ఎవరికీ ఆధిక్యత రాని పక్షంలో ఏం జరుగుతుందనే అంశంపై కూడా కొందరు చర్చ ప్రారంభించారు. దేశంలో వెలువడుతున్న వందలాది సర్వేల సగటును బట్టి ఇప్పటికీ కమలా హారిస్ 1.9శాతం ఆధిక్యతతో ఉన్న ట్లు ప్రాజెక్ట్ 538డాట్ కామ్ సంస్థ చెప్పిం ది. అయితే గత ముప్పై రోజులుగా ఆమె వైపు కనిపించిన మొగ్గులో ఒకటి, రెండు శాతపు పాయింట్లు తగ్గుముఖం పట్టినట్లు, ఆ మేరకు డోనాల్ ట్రంప్ వైపు మొగ్గు పెరిగినట్లు ఆ సంస్థ పేర్కొన్నది.

అయితే దాదాపు ఐదు శాతం మంది ఓటర్లు ఎవరికి ఓటేయాలో ఇంకా నిర్ణయించు కోలేదని సర్వేలన్నీ వెల్లడించా యి.

ప్రచారం ఆఖరు వారాల్లో ఐదు శాతం తటస్థ ఓటర్లను ఆకట్టుకోవడం అభ్యర్థుల ముందు ఒక సవాలుగా మారింది.

జాతీయస్థాయి పాపులర్ ఓటులో అక్టోబర్ 22 నాటికి డోనాల్ ట్రంప్ కంటే కమలా హారిస్ 1.9 శాతం ఆధిక్యతలో ఉన్నారు. అలాగే రాష్ట్రాల వారీగా చూస్తే 19 రాష్ట్రాల్లో డెమొక్రటిక్ పార్టీ కచ్చితంగా గెలుచుకునే ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు 224 కాగా, 21 రాష్ట్రాల్లో రిపబ్లికన్ పార్టీ గెలుచుకునే ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు 218 ఉండవచ్చునని ప్రాజెక్టు 538 డాట్ కామ్ సంస్థ అంచనా వేసింది. అధ్యక్ష స్థానం గెలవాలంటే కనీసం 270 ఓట్లు ఖచ్చితంగా రావాల్సి ఉంటుంది.

పోల్ సర్వేల అంచనాలు అనేకసార్లు ఘోరంగా తప్పినప్పటికీ, వాటి ఆధారంగా ప్రచార వ్యూహాలను రూపొందించుకోవడం మినహా రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు వేరే గత్యంతరం లేదు. ఎన్నికల్లో మొదటి నుండి అనిశ్చిత ఫలితాలకు పేరుపడ్డ పెన్సిల్వేనియా, జార్జియా, అరిజోనా, నెవాడా, మిషిగాన్, నార్త్ కరోలినా, విస్కాన్సిన్ రాష్ట్రాలలో మొత్తం తొంభైమూడు ఎలక్టోరల్ కాలేజీ ఓట్లున్నాయి.

వాటిని దక్కించుకోవడానికి గత పదిరోజులుగా అభ్యర్థులు ఇద్దరూ ఈ రాష్ట్రాలలో కేంద్రీకరించి చావో రేవో తేల్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. గత వారమంతా అనిశ్చిత రాష్ట్రాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ, కార్యక్రమాల్లో పాల్గొంటూనే కమలా హారిస్ పలు చానెళ్లకు, రేడియో పాడ్ కాస్టర్లకు, ఇంటర్వ్యూలు ఇచ్చారు. నల్లజాతి పురుషుల కోసం కొన్ని ప్రత్యేక పథకాలను ప్రకటించారు.

ఫాక్స్ న్యూస్ గతవారంలో నిర్వహించిన సర్వేలో యాభై రెండు శాతం ఓటర్లు ట్రంప్ కు మద్దతు ఇవ్వగా కమలా హారిస్‌కు 48శాతం మద్దతు ఇచ్చారు. డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ కు వ్యతిరేకంగా అవాస్తవాలను వండి వార్చడంలో ఫాక్స్ న్యూస్ చానల్ బాగా పేరు పొందింది.

చానల్ రాజకీయ వ్యాఖ్యాత బ్రెట్ బేయర్ నిర్వహించిన కమలా హారిస్‌తో ఇంటర్వ్యూ 'ట్రంప్ – హారిస్ రాజకీయ చర్చ' మాదిరిగా ఉందని, దాన్ని జర్నలిజంగా పిలవడమే అవమానం అంటూ తోటి ఛానళ్ళ యాంకర్లు ఆయన్ను దుమ్మెత్తి పోశారు. 'అమెరికాను తిరిగి గొప్ప దేశంగా మారుద్దాం' అనే డోనాల్డ్ ట్రంప్ నినాదానికి, 'కొత్త అధ్యాయాన్ని తెరుద్దాం కొత్తదారిలో ముందడుగు వేద్దాం' అంటూ కమలా హారిస్ ఇస్తున్న నినాదానికి మధ్య ఎటూ తేల్చుకోలేక అమెరికన్ సమాజం నిట్ట నిలువునా రెండుగా చీలిపోయి కనిపిస్తున్నది.

ప్రస్తుతం 36 ట్రిలియన్ డాలర్ల అప్పులతో, 2.4 శాతం ద్రవ్యోల్బణంతో, 4.2 శాతం నిరుద్యోగంతో, పెరిగిన ధరలతో, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, రవాణా, ఇంధనం, బీమా ఖరీదైపోయిన తరుణంలో అమెరికన్లు సతమతం అవుతున్నారు. సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన ప్రధాన రాజకీయ పార్టీలు ఆ విషయం లో విజయవంతం కాలేక పోతున్నా యి. కోవిడ్ అనంతరం ధ్వంసం అయిన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టలేక తొలుత ట్రంప్, ఆ తర్వా త జో బైడెన్ ప్రభుత్వాలు చతికిలపడ్డాయి.

వాదనల్లో వైరుధ్యాలు!

విదేశాంగ విధానం విషయంలో ఇరువురి వాదనలను అమెరికన్లు ఎలా స్వీకరిస్తారనేది ఒకింత ఆసక్తికరం.

తమకు అంతర్జాతీయ స్థాయిలో ఆధిపత్యం ఉండటాన్ని అమెరికన్లు గొప్పగా భావిస్తారు. దాన్ని కొనసాగించే సమర్థుడైన అధ్యక్షుడు కావాలని కోరుకుంటారు, కానీ అమెరికా యుద్ధ వ్యయం పెరగడం వల్ల తమకు పెనుభారం పడుతుందని, అలాంటి భారాలు తగ్గించే అధ్యక్షుడు కావాలని కూడా వారు భావిస్తారు. దీన్ని ట్రంప్ సమర్థంగా వాడుకున్నారు.

'సమర్థుడైన అధ్యక్షుడు ఉంటే యుద్ధాలు ఉండవు, ప్రపంచాన్ని శాసిస్తాం, చైనాను, రష్యాను కట్టడి చేస్తాం, నాటోను అదుపులో ఉంచుతాం' అంటారు ట్రంప్.

'అంతర్జాతీయంగా మన ఆధిక్యాన్ని నిలుపుకోవాలి, అందుకు మనం మన చిరకాల మిత్రులను, కూటములను విశ్వాసంలోకి తీసుకోవాలి, వారి తో కలిసి పనిచేయాలి, అంతర్జాతీయంగా మన ఒప్పందాలకు, అంగీకారాలకు కట్టుబడి ఉండాలి' అంటారు కమలా హారిస్. 'యుద్ధాలను తక్షణం నిలిపివేయడానికే ప్రయత్నిస్తున్నాం' అంటారామె. ఆర్థిక వ్యవహారాల్లో పన్నులు లేని ఆర్థికవ్యవస్థ గురించి ట్రంప్ మాట్లాడుతుంటారు.

'టారిఫ్‌ల ద్వారా దేశానికి ఆదాయం వస్తుంది, అవసరం అయితే పది ఇరవై శాతం విధిస్తా ను, వాళ్ళు దారికి రాకపోతే 50శాతం విధిస్తాను, అదే చైనా అయితే 60 శాతం టారిఫ్ విధి స్తాను' అని ట్రంప్ అన్నారు. 'టారిఫ్ ఎక్కువ అనుకునే విదేశీ కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి చేయవచ్చు, అలాంటి వారికి పన్ను రాయితీలు ఉంటాయి, అమెరికన్లకు ఉద్యోగాలు వస్తా యి' అంటా రు ట్రంప్. ' కమలా హారిస్ ఆర్థిక విధానాలు అందుకు భిన్నం గా ఉన్నాయి. 'టారిఫ్‌లు సమతూకంగా ఉండాలి, టారిఫ్‌లు పెంచి తే అమెరికన్ వినియోగదారులకు భారం, ధరలు పెరుగుతాయి, కొన్ని రంగాల్లో ఇక్కడి తయారీ పరిశ్రమలు దెబ్బ తింటాయి ' అంటారు కమలా హారిస్.

'మిలియన్ డాలర్లు మించి ఆదాయం ఉన్నవారిపై ప్రస్తుతం ఉన్న 20 శాతం పన్నును 28 శాతం చేస్తాం, కార్పొరేట్ పన్నును, సంపద పన్నును 35 శాతానికి పెంచుతాం, ఆ విధంగా వచ్చి న ఆదాయాన్ని పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తాం, బిలియనీర్ల అనుకూల విధానాలను మార్చి, శ్రమజీవుల, కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తాం' అంటారు కమలా హారిస్.

అక్రమ వలసదారుల విషయంలో కూడా ఇరు పక్షాల వాదనలు భిన్నంగా ఉన్నాయి. 'దేశంలో ఒక కోటి పది లక్షల మంది అక్రమ వలసదారుల ఉన్నారు, వారిని సామూహికంగా బైటికి పంపిస్తాను, ఆరోజు ఒక రక్తపాత దినంగా మారుతుంది, నిజంగా రక్తపాతం, అయినా వెనుకంజ వేయను, సరిహద్దుల భద్రత పటిష్టం చేస్తాను,' అంటారు ట్రంప్.

'వలస వచ్చిన వారివల్లే దేశంలో నేరాలు, హింస పెరిగిపోతున్నాయి, వాళ్ళు మన పిల్లల్ని చంపుతున్నారు, వాళ్ళు మన పెంపుడు జంతువులను తింటున్నారు, వాళ్ళ వల్ల మన ఉద్యోగాలు పోతున్నాయి' అంటారు ట్రంప్. 'కమలా హారిస్ వస్తే మీ పన్నుల సొమ్ముతో వలస వచ్చిన వారికి సంక్షేమం చేస్తుంది' అంటారాయన. కమలా హారిస్ వాదన వేరుగా ఉం ది.

'ట్రంప్ చెప్పే అంకెలు నిజం కాదు, వారి వల్లే నేరాలు, హింస పెరుగుతున్నాయనడం పచ్చి అబద్ధం' 'అక్రమంగా వలస వచ్చిన వారిని చట్టబద్ధంగా బైటికి పంపిస్తాం. వలస చట్టాలను కఠినతరం చేస్తాం, సరిహద్దులో భద్రతా దళాల సంఖ్యను పెంచుతాం, చట్టబద్ధంగా వచ్చినవారు మనకు అనేక సేవలు చేస్తున్నారు, మనం చేయలేని పనులు వారు చేస్తున్నారు, వారు మనలో ఒక భాగం, మన సంపద సృష్టిలో వారు పాలు పంచుకుంటున్నారు' అంటూ కమలా హారిస్ అంటారు.

'కాలిఫోర్నియా అటార్నీగా ఉన్నకాలంలో అక్రమ వలసదారులను కఠినంగా అడ్డుకున్నాను' అంటూ కమల తన పాత రికార్డును గుర్తు చేస్తుంటారు. శ్వేత జాతి దురహంకార వ్యాఖ్యలకు, విద్వేష వ్యాప్తికి పేరు పొందిన ట్రంప్ ఇప్పుడు నల్లజాతి వారి ప్రేమికునిగా మాట్లాడుతున్నారు. మహిళల గర్భస్రావపు హక్కులు, పిల్లల సంరక్షణ, ఆరోగ్యం, లింగమార్పిడి స్వేచ్ఛ, స్వలింగ వివాహాలు వంటి విషయాల్లో కమలా హారిస్‌కు నలుపు తెలుపు తేడా లేకుండా మహిళల్లో పెద్ద ఎత్తున మద్దతు, అత్యధిక సానుకూలత ఉన్నది.

అయితే గర్భస్రావపు హక్కుల విషయంలో నల్లజాతి పురుషుల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. నల్లజాతి జనాభా తగ్గకుండా ఉండాలంటే తమ స్త్రీలు ఎక్కువ మంది పిల్లల్ని కనాల్సి ఉంటుందని, ఈ విషయంలో స్త్రీలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వడం మంచిది కాదని, దీనిపై కుటుంబమే నిర్ణయం తీసుకోవాలని నల్లజాతి పురుషులు భావిస్తున్నట్లు కొన్ని సర్వేల్లో వెల్లడైంది. అలాగే చాందసవాద

అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికీ అందాలి

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందాలని, అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేషం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ, నగర కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గవర్నర్‌కు వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతీరు బాగుందని ప్రశంసించారు. ఖమ్మంజిల్లాను దారిద్ర్యరేఖ నుంచి పైకి తీసుకువచ్చే లక్ష్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు భాగస్వామ్యం కావాలన్నారు. విద్య, వైద్య రంగంలో జిల్లా మెరుగైన స్థానంలో ఉండాలన్నారు. జిల్లాలో మరోసారి పర్యటించినప్పుడు ప్రముఖులతో పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తానని గవర్నర్ తెలిపారు. ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌మాట్లాడుతూ ఖమ్మంజిల్లా పర్యాటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య , నంది అవార్డు గ్రహీత కవి దేవేంద్ర,

కళాకారులు కుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు చంద్రమోహన్, కాళోజీ అవార్డు గ్రహీత, కవి డా.సీతారాం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, జెడ్పి సిఇఒ దీక్షారైనా, డిఆర్‌డిఒ సన్యాసయ్య, డిఈవో సోమశేఖరశర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణకు చర్యలు

భద్రాచలం : మారుమూల అదివాసీ గిరిజన కుటుంబాల్లో చిన్నపిల్లల నుండి మొదలుకుని పెద్దల వరకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్‌లో నిర్మించిన 20 పడకల తలసేమియా సికెల్ ఎనీమియా వార్డును ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రెటరీ టూ గవర్నర్ వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ టు గవర్నర్ భవాని శంకర్, సిఎస్ కమిటీ సభ్యుల సమక్ష్యంలో ఆయన ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన

గవర్నర్‌కు ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ అశోక్‌తో పాటు కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వార్డులను పరిశీలించిన ఆయన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారిని పరామర్శించి నూతన వస్త్రాలు బహుకరించారు. రక్తనిధిని పరిశీలించి తలసేమియా వ్యాధి నిర్ధారణ పరికరాలు అందిజేస్తున్న ఐటిసి పిఎస్‌పిడి వారిని అభినందించారు. ఈ వ్యాధిని ఆరోగ్య శ్రీలో పొందు పరిచినందున మారుమూల ప్రాంతాల్లో ఉన్న రోగులకు కూడా మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో టిడబ్ల్యు ఇఇ తానాజీ, డిఇ హరీష్, ఎఇ శ్రీనివాస్, ఐఆర్‌సిఎస్ సంస్థ సభ్యులు రాములు, సూర్యనారాయణ, భానుప్రసాద్, రాజారెడ్డి, కామేశ్వరరావు, పాకాల దుర్గాప్రసాద్, ఎంవిఐ పుల్లయ్య, అబ్రహాం, సత్యనారాయణ, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను తిలకించిన గవర్నర్

ఖమ్మం అర్బన్ : ఖమ్మంజిల్లాలోని పర్యాటక ప్రదేశాలు, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించి తిలకించారు. శుక్రవారం కలెక్టరేట్‌కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను తిలకించారు. ఈసందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివిధశాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను గవర్నర్‌కు వివరించారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేషం,అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఎఫ్‌ఒ సిద్దార్థ్ విక్రం సింగ్, డిఆర్‌పిఒ సన్యాసయ్య, డిఇఒ సోమశేఖరశర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలతో 'కుడ' ఏర్పాటు

జిఒ నెం.177 జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

కూనంనేని విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం

ప్రజాపక్షం/కొత్తగూడెం : కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండిఎ తరహాలో కొత్తగూడెం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిఒ నెం.177 జారీ అయ్యింది. 'కుడ' ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమ్రగంగా అభివృద్ధి సాధిస్తాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జిఒ జారీ చేసింది. ఈసందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో 'కుడ' ఏర్పాటు వల్ల ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు అభివృద్ధి సాధించాలంటే 'కుడ' ఏర్పాటుతో సాధ్యమవుతుందని ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లండంతో సానుకూలంగా స్పందించి 'కుడ' ఏర్పాటుకు ఆమోదం తెలిపి జిఒ జారీచేసిందన్నారు. కుడ'ఏర్పాటుతో జంట పట్టణాలతోపాటు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించబడతాయని తెలిపారు. తన విజ్ఞప్తిపై స్పందించి 'కుడ'ఏర్పాటుకు జిఒ జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కూనంనేని అభినందనలు తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన కూనంనేని

ప్రజాపక్షం/భద్రాచలం : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా కొత్తగూడెం కలెక్టరేట్ భవన సముదాయానికి చేరుకున్న గవర్నర్‌ను కలుసుకున్న కూనంనేని పుష్పగుచ్చాన్ని అందజేశారు.

కార్మికోద్యమంలో పెద్దన్న పాత్ర

ఎఐటియుసి సంఘం రాష్ట్ర కార్యదర్శి నర్సింహ్మారావు

ప్రజాపక్షం/ఖమ్మం : కార్మికోద్యమంలో పెద్దన్న పాత్ర పోషిస్తూ నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతూ అనేక హక్కులు సాధించిన ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహ్మారావు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. అక్టోబరు 31న వాడవాడల ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తూ పతకాలను ఆవిష్కరించాలని ఆయన కోరారు. ఎఐటియుసి సమావేశం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో నర్సింహ్మారావు మాట్లాడుతూ ప్రైవేటీకరణ, హక్కుల హనానికి వ్యతిరేకంగా ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు జాకీరుద్దీన్, పిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ సీనియర్ నాయకుడు మల్లయ్య మృతి : ప్రసాద్ నివాళి

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలోని కాచిరాజుగూడెం గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు యర్రబోయిన మల్లయ్య(80) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కాచిరాజుగూడెం గ్రామానికి చేరుకొని మల్లయ్యభౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తినాయక్, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రామ్మూర్తి, జగన్, భాస్కర్ ఉన్నారు.

నష్టపరిహారం పొందిన రైతుల వివరాలు వెల్లడించండి

రైతు సంఘం నాయకుడు పారుపల్లి డిమాండ్

ప్రజాపక్షం/బోనకల్ : నష్టపరిహారం పొందిన, సమగ్ర పంట నష్ట సర్వేలో నమోదు చేసిన రైతుల వివరాలను వెల్లడించాలని రైతు సంఘం జిల్లా సమితి సభ్యుడు పారుపల్లి నరసింహరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి సిపిఐ కార్యాలయంలో రైతుసంఘం మండల సమితి సమావేశం గుడిద కృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు కాసులకు కక్కుర్తి పడి తప్పుడు సర్వేలు చేపట్టి అర్హులైన రైతులను నష్టపరిచారన్నారు. భూమి లేని వారికి కూడా పంట నష్టపరిహారం అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, రైతు సంఘం నాయకులు తూము రోషన్‌కుమార్ కొంగర కృష్ణయ్య, వంగాల నరసింహ, గాలి కోటయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్

ప్రజాపక్షం/భద్రాచలం : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలో పర్యటించిన ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉదయం వాకర్స్, క్రీడాకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు కోదండరామ్ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లారు. స్పందించిన కోదండరాం సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించి విద్యార్థిలతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పరీక్షల్లో చక్కటి ఫలితాలు సాధించి ఉన్నతస్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ సీతారామ చంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు తిప్పన సిద్దులు నివాస గృహానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమాల్లో నాయకులు గోపకాని శంకర్ రావు, మల్లె రామనాథం, పూనెం ప్రదీప్, రేపాక రామారావు, గుప్తా నాగిరెడ్డి, నసి సాహెబ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: ప్రొఫెసర్ కోదండరామ్‌ను సారపాకలోని ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వరరెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా బూర్గంపాడు మండల నాయకులు కలిశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఐఎన్‌టియుసి నాయకులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మహమ్మద్ ఖాన్, గోన రామారావు, యారం పిచ్చిరెడ్డి, గోనె దారుగా, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చల్లా వెంకటనారాయణ, బెల్లంకొండ రామారావు, ఇంగువ రమేష్, టి.శ్రీనివాస్, పందిల్ల రాజశేఖరరెడ్డి, యోగానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండె బలమే కాదు.. కండబలమూ ఉంది

ప్రజాపక్షం/భద్రాచలం : ప్రజా, రాజకీయ నాయకునిగా పేరున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తనకు గుండె బలమే కాదు... కండ బలం కూడా ఉందంటూ చెప్పకనే చెప్పారు. జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆయన శుక్రవారం వెయిట్ లిఫ్టింగ్ పరికరాన్ని ఎత్తి అబ్బురపరిచారు. అనంతరం కలెక్టరేట్ భవన సముదాయంలో చిన్నారులతో కరచాలనం చేసిన కూనంనేని వారిని ఆశీర్వదించారు.

ప్రతీఉద్యోగి కుటుంబమూ సంస్థకు ముఖ్యమే

ఆర్‌టిసి ఎండి సజ్జనార్ ఆదేశాలతో డిపోలో

గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రారంభించిన డిఎం రాజ్యలక్ష్మి

ప్రజాపక్షం/సత్తుపల్లి : ఆర్‌టిసి సంస్థకు ఉద్యోగి ఎంత ముఖ్యమో ఉద్యోగి కుటుంబమూ కూడా అంతే ముఖ్యమని సత్తుపల్లి ఆర్‌టిసి డిపో మేనేజర్ యు..రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌టిసి డిపోలో ఉద్యోగుల కుటుంబాలకు గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌ను ఆర్‌టిసి ఎండి సజ్జనార్ ఆదేశాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఆర్‌టిసి సంస్థలో పనిచేస్తున్న ప్రతీ ఉద్యోగి ఆరోగ్యం సంస్థకు ముఖ్యమన్నారు. ఆర్‌టిసి ఎండి సజ్జనార్ ఆదేశాలతో డిపోలో ప్రతి ఉద్యోగికి ఆరోగ్య పరీక్షకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆర్‌టిసి ఉద్యోగుల ఆరోగ్య భద్రతతో పాటు వారి కుటుంబాల ఆరోగ్యం కూడా ముఖ్యమనే ఉద్దేశ్యంతో సిబ్బంది కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ ఈనెల 25,26 తేదీలతో పాటు 28,29 తేదీల వరకు డిపో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదావకాశాన్ని ఉద్యోగుల జీవిత భాగస్వాములు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గవర్నర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మంజిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్వాగతం పలికారు. శుక్రవారం ఖమ్మం పర్యటనలో భాగంగా నగరంలోని ఎన్నెస్పి అతిథి గృహానికి వచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్‌దత్, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యలు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్‌కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

అక్రమ కేసులతో లొంగదీసుకోలేరు

రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర

ప్రజాపక్షం/ఖమ్మం : అక్రమ కేసులతో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను లొంగదీసుకోలేరని రాజ్యసభ సభ్యులు, బిఆర్‌ఎస్ నాయకులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. ఇటువంటి బెదిరింపు చర్యలతో కాంగ్రెస్ పార్టీ ఏదో జరుగుతుందని ఆశిస్తే ఆడిఆశ కాక తప్పదన్నారు. చింతకాని మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య అరెస్టు నేపథ్యంలో రవిచంద్ర శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పుల్లయ్యను అరెస్టు చేసి జైలులో నిర్బంధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పుల్లయ్య అరెస్టు ముమ్మాటికి రాజకీయ ప్రేరేపిత చర్య అని రవిచంద్ర తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి ప్రజల మద్దతుతో తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. పుల్లయ్యపై పెట్టిన తప్పుడు కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని వద్దిరాజు డిమాండ్ చేశారు.

రుణమాఫీ, రైతు భరోసా ఏదీ?

ఎఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వనాధం

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి : రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం(ఎఐకెఎస్) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం, జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రకుమార్ తెలిపారు. ఎఐకెఎస్ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో శుక్రవారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. రైతులు తీసుకున్న పంట రుణ మాఫీ, రైతు భరోసా ఏదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కలెక్టరేట్ ముట్టడికి రైతాంగం తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపూరి బ్రహ్మం, సపావత్ రవి, యాస రోశయ్య, సీతారాంరెడ్డి, పద్దం విజయలక్ష్మి , పాండవులు బిక్షం, వాడే లక్ష్మి , కోటి నాగేశ్వరరావు, మోహన్ పాల్గొన్నారు.

ఖమ్మం కమిషనరేట్‌లో ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ : సిపి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ ఖమ్మం కమిషనరేట్‌లోకి అందుబాటులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేర, న్యాయ వ్యవస్థ నిర్వహణలో విశ్వసనీయమైన శాస్త్రీయ సేవలను అందిస్తూ పురోగతిని సాధిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీని ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు అందుబాటులో ఉండేవిధంగా ఖమ్మం నగరంలో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరిని ఏర్పాటు చేశారని సిపి తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాలు సందర్శించిన ఐఎఎస్‌ల బృందం

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : మారుమూల గ్రామాల్లో జీవిస్తున్న గిరిజనుల జీవన శైలి, స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు తిరుమలాయపాలెం మండలంలోని ఇస్లావత్ తండాకి వచ్చిన ఐఎఎస్ అధికారుల బృందానికి మండల అధికారులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. తొలుత మండల కేంద్రంలోని రైతు వేదిక, ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలు, పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. కెజిబివిలో విద్యార్థులకు తయారు చేస్తున్న వంటలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి బోధన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ను, ఓపి వివరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు సేకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పివి.రామక్రిష్ణ, ఎంపిఒ సూర్యనారాయణ, ఎస్ఐ కూచిపూడి జగదీష్, వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కె.నరసింహారావు, గిర్దావర్ ఆర్.వీరయ్య, లహరి, ఇఐయస్ ఎపిఒ కె.నరసింహారావు, ఐసిడిఎస్ ఎసిడిపిఒ ఉషారాణి, సూపరింటెండెంట్ శారద, కార్యదర్శి సురేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులతో భయపెట్టలేరు

కేసులు ఉపసంహరించుకోండి

బిఆర్‌ఎస్ నేతల డిమాండ్

ప్రజాపక్షం/ఖమ్మం : కేసులతో తమ పార్టీ కార్యకర్తలను, నాయకులను భయపెట్టలేరని బిఆర్‌ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుండడంతో వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని వారు తెలిపారు. శుక్రవారం స్థానిక బిఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్సి, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లుగా చెలరేగితే భవిష్యత్తులో వడ్డితో సహా చెల్లించక తప్పదన్నారు. స్వామి మాలలో ఉన్న వ్యక్తిని ప్రైవేటు వాహనంలో వచ్చి భయభ్రాంతులకు గురిచేసేవిధంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిప్పాల్సిన అవసరం ఏమి ఉందని ఆయన ప్రశ్నించారు. పోలీస్ ఉన్నతాధికారులు హుందాగా పనిచేయాలని ఎవరి మెప్పు కోసమో తప్పుడు కేసులు పెడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ముగ్గురు మంత్రులు పోటీపడి అభివృద్ధి చేస్తారనుకుంటే బిఆర్‌ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలోనే పోటీ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో స్వేచ్ఛను అనుభవించిన భట్టివిక్రమార్క ఇప్పుడు ప్రశ్నిస్తే కేసులు ఎందుకు పెడుతున్నారని తాతా మధు అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయమని అడిగిన వారిని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. విద్యుదాఘాతంతో చనిపోయిన వ్యక్తికి పరిహారం కోసం చింతకాని మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య ప్రయత్నిస్తే అక్రమ కేసు పెట్టడం ఎక్కడ న్యాయమన్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో రైతును పొట్టనపెట్టుకున్న ఘటన మంత్రి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే తప్పుడు కేసులు పెడుతున్నారని పోలీసులు ఊడిగం చేస్తున్నారని ఎవరికి అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రజల సొమ్ముతో వేతనం పొందుతూ ప్రజాప్రతినిధుల కాళ్లపై ఎందుకు పడాలని ఆయన ప్రశ్నించారు. రైతులకే న్యాయం జరగడం లేదని వారు ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ నాయకులు సంద్ర వెంకటవీరయ్య, జెడ్పి మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, బిఆర్‌ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతి థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి హాజ రై మాట్లాడారు. ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా చాలా ఆస క్తికరమైన క్రీడగా పరిగణించడం జరు గుతున్నదని, ఈ క్రీడ పట్ల చాలా మంది ఆసక్తి కనబర్చడమే కాకుండా పట్టు సాధించడానికి నిష్ణాతులచే శిక్షణ పొందుతు న్నారన్నా రు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహమిస్తూ చేయూతనిస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఇటీ వల కాలంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి ఆర్చరీ పోటీలలో పాఠశాలకు చెందిన కె.వందన (10వ), కె.మణికేశ్వర్ (9వ), జి.హర్షిణి (9వ), జి.హర్షిత (9వ), అండర్ 17 బాలబాలికల విభాగంలో అసమాన ప్రతిభతో పతకాలు సాధించడమే కాకుండా త్వరలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిం చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారిని జాతీ యస్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపల్, వ్యా యామఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాభినందనలు తెలియజేశారు.

పోలీసు అమరవీరుల సంస్మరణార్థం సైకిల్ ర్యాలీ

ప్రారంభించిన కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : పోలీసు అమరవీరుల సంస్మరణ వారో త్సవాలలో భాగంగా శుక్రవారం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ నుంచి సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరి స్తూ, సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి పట్ల ప్రజలకు అవగాహ న కలిగే విధంగా ఈ సైకిల్ ర్యాలీ ఉప యోగపడుతుందని భావిస్తున్నామ న్నారు. కమిషనరేట్‌లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు నగరంలోని పలువురు సభ్యులు పెద్దసంఖ్యలో ఈ ర్యాలీ పాల్గొన్నార న్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (ఏఆర్) అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసిపిలు విజయ్‌కుమార్, మాధవి, నరేందర్, వెంకటరమణ, కమిషనరేట్‌లోని ఇన్స్‌పెక్టర్లు కోటేశ్వర్, విజయ్‌కుమార్, జాన్‌రెడ్డి, స్వామి, ప్రకాష్‌గౌడ్, రిజర్వు ఇన్స్‌పెక్టర్లు రజనీకాంత్, కుమారస్వామి, జానీ మియా, శ్రీధర్‌రెడ్డి, సురేష్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు

అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప గడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్ జి.వి. శ్యామ్‌ప్రసాద్‌లాల్ తెలిపారు. శుక్రవారం రామగుండం మం డలంలోని తహసీల్దార్ కార్యా ల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చే శారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలో పెం డింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మీసేవ కేంద్రాలకు ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీ లిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ ఆక్ట్ రికవరీ ఫైల్స్ సమీక్షించిన అదనపు కలెక్టర్ వాటిపై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తహసీల్దార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లోగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పనులు పూర్తి : కలెక్టర్ సత్యప్రసాద్

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణా ల పనుల్లో వేగవంతం పెం చి డిసెంబర్ నెలలోగా పను లు పూర్తి చేయాలని జగి త్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదే శించారు. శుక్రవారం జగి త్యాల సమీపంలోని నూక పల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో 32.36 కోట్లతో జరుగుతున్న పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లా డుతూ డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్‌ల నిర్మాణం నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు పనులను పరిశీలించి పనులను వేగవంతం గా పూ ర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీని వాస్, పిఆర్ ఈఈ రెహమాన్, అశోక్‌రెడ్డి, హౌజింగ్ డిఇ రాజేశ్వర్, సంబం ధిత అధికారులు తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యం

న్యూమిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి

ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని న్యూమిలీనియం స్కూ ల్స్‌లో శుక్రవారం ఘనంగా లెడ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా న్యూమిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి మాట్లాడు తూ విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానాన్ని పెం పొం దించేందుకు న్యూమి లీనియం స్కూల్స్ వారిని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. శుక్ర వారం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో విద్యార్థులు ఇంటి వద్ద తయారు చేసిన ప్రాజెక్టులను తీసుకుని వచ్చి పాఠశాలో ప్రజెంటేషన్ చేశారు. ఈ సం దర్భంగా యాజమాన్యాన్ని అభినందించారు. మిలీనియం స్కూల్స్ ప్రిన్సి పల్స్ పి.విశ్వనాథరెడ్డి, వరుణ్‌రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు హజార్, ప్రి యాంక, శారద, మినహాజ్, లావణ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయుల హెల్త్‌కార్డుల మంజూరుకు కృషి

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : తన విద్యాసం స్థల్లో నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డా.నరేందర్‌రెడ్డి స్ప ష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ మండలం లోని పలు విద్యాసంస్థల్లో ఓటరు అవగాహన స దస్సు నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్ని కల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యా రంగంలో ఆల్ఫోర్స్ సంస్థలను స్థాపించి క్రమశి క్షణ విలు వలతో కూడిన విద్యను అందిస్తూ లక్ష లాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీ ర్లుగా భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది తనకం టూ ఒక బ్రాండ్ ఇమేజ్‌ను దక్కించుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విద్యా రంగ సమస్యలపై అవగాహన ఉన్న తనను పట్టభ ద్రులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు భారీ మె జార్టీతో గెలిపించాలని కోరారు. ఓటరు అవగా హన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి నాలుగు జిల్లాలు పర్యటించానని, అన్ని వర్గాల నుంచి తనకు సానుకూలంగా స్పందన వస్తుందన్నారు. ప్రస్తుతం తాను ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. నవంబర్ 6 లోపు ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవా లని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు సులభ తరం చేసేందుకు తాను మిస్డ్‌కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు వెల్లడించారు. తాము కేటాయించిన నంబ ర్‌కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది నేరుగా వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తార న్నారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి తాను రాజకీయంలోకి వస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించానని, ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే డబ్బు లను పట్టభద్రుల అభివృద్ధికి, నిరుద్యోగ యువత కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పడ తానని ఇప్పటికే ప్రకటించినట్లు పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగు లకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లాలో బెజ్జంకి, హుస్నాబాద్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ గోదాంలను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సెంటర్లలో సరిపడివున్న గ న్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమశాతం కొలిచే యంత్రాలు, వరి తా లు తీసే యంత్రాలు , బరువు తూకే యంత్రాలు ప్రతిధి సరిపడి ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రతి సెంటర్లు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. రైతులను గుర్తించేందుకు వీలుగా ఐరిస్ స్కా నర్ విధానం గురించి కేంద్ర ఇన్‌చార్జిలకు సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలన్నారు. హామాలీ ఎల్లప్పుడు కొనుగోలు కేంద్రాల్లో ఉండి ధాన్యం వెంటవెంటనే లోడ్ చేయాలన్నారు. వ్యవసాయ క్షేత్రంలో అరబెట్టి తీసు కొస్తే వెంటనే కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని సూచించా రు. రైతు లకు ఎక్కడ ఏలాంటి ఇబ్బంది కలుగకుండ కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకు విజయవంతంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట పిడి డిఆర్‌డిఎ జైదేవ్ ఆర్య, ఏపిఎం, అయా కేంద్రాల ఇన్‌చార్జిలు తదితరులు హాజరైనారు.

జగిత్యాల సంజయ్‌కుమార్‌పై కోరుట్ల ఎంఎల్ఎ ఆగ్రహం

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల నియోజకవర్గంలో రాజ కీయ హత్యలు, రాజకీయ వ్యభిచారానికి అక్కడి నాయకులు అర్థం చెబుతున్నారని కోరుట్ల బిఆర్ఎస్ ఎంఎల్ ఎ కల్వకుంట్ల సంజయ్ మండిపడ్డారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎంఎ ల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్ వ్యవహారంపై కోరుట్ల ఎంఎల్ఎ స్పందిం చారు. జగిత్యాల బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం మాజీ జడ్పీ టిసి చైర్ పర్సన్ దావ వసంతతో కలిసి కోరుట్ల ఎంఎల్ఎ సంజయ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నుండి గెలిచిన జగి త్యాల ఎంఎల్ఎ సంజయ్‌కుమార్ తన స్వార్థం కోసం పార్టీ ఫిరా యించి సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కార్యక్ర మాల్లో పాల్గొంటూ కూడా తాను కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేద నడం సరికాదన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎంఎల్ఎ సంజయ్ కుమార్‌కు సిఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఫొటోను విలేఖరులకు చూపించారు. సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డికి రైతు నాయకుడిగా మంచి పేరుందని చెబుతూ కానీ ఆయన ఇప్పుడు రాజ కీయ హత్యల గురించి మాట్లాడుతున్నాడని సంజయ్ విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ మార్క్‌ఫెడ్ లోక బాపురెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్‌రావులు ఉన్నారు

గీత కార్మికుల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం

* ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజాపక్షం/ఎండపల్లి : గీత కార్మి కుల అ భ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభు త్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. మండలంలోని గుల్లకోట గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగ తుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గీ తా కార్మికులకు ప్రభుత్వం నుం డి అందిస్తున్న క ల్లుగీత కార్మికుల కాటమయ రక్షణ కవచం (కిట్లు) శుక్రవారం ప్రభుత్వవిప్, ధర్మపురి ఎమ్మె ల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, అధికారులు, మం డల కాంగ్రెస్ నాయకులతో కలిసి సుమారు 100 కి పైగా కిట్లను గీతకార్మికులకు పంపిణీ చేశా రు. వారు మాట్లాడుతూ గీత కార్మికులకు కాటమయ రక్ష ణ కవ చం కిట్లను పంపిణీ సంతోషంగా ఉందని, ఈ కా టమయ కిట్ల వలన గీత కా ర్మికు లకు చాలా ఉపయోగాలు ఉన్నాయని, ప్రభు త్వం గీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ఈత వనాలను పెంచడానికి ప్రభుత్వమే ఈత చెట్లను గీత కార్మికులకు పంపిణీ చేయడం జరుగుతుం దని, అర్హులైన ప్రతి గీత కార్మికుడికి కిట్లను అం దేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్ల బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి సాయి బా బా, ఎక్సైజ్ సిఐ మ హేందర్ సింగ్, ఎంపివో శ్రీని వాస్, వివిధ శాఖల అధికారులు, పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేం దర్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సత్యం, ఉపాధ్యాక్షు లు బిసగోని అంజి, పాలక వర్గం సభ్యులు పార్టీ నాయకులు గౌడ సంఘం సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

అవ్వకు అడ్లూరి భరోసా ఆత్మీయ పలకరింపు..

గుల్లకోటలో గౌడ సోదరులకు కాటమయ్య కిట్ల పంపిణీ చేసి తిరిగి వెళ్తున్న క్రమంలో ఓ అవ్వ తన సమస్య చెప్పుకోవడానికి రాగానే అవ్వను దగ్గరికి రమ్మని ఆమె సమస్యను విని సానుకూలంగా స్పందించారు. సమస్య పరి ష్కారం దిశగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌కు అవ్వ కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ వెన్నంటి ఉన్నవారికే పదవులు

ప్రజాపక్షం/మల్లాపూర్ : పార్టీ కోసం అహర్ని షలు కృషి చేస్తూ వెన్నంటే ఉన్నవారికి తప్ప కుండా పదవులు వరిస్తాయని ప్రభుత్వ విప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ధర్మపురి ఎమ్మె ల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇటీవలే నియామకమైన నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమా ణ స్వీకార మహోత్సవానికి కోరుట్ల నియోజక వర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎఎంసి చైర్మన్‌గా అంతడుపుల పుష్పలత నర్స య్య, వైస్ చైర్మన్‌గా ఇట్టేడి నారాయణ రెడ్డి, డైరెక్ట ర్లుగా నల్ల శ్రీనివాస్, నూతిపెల్లి రాజం, చిలివేరి రాములు, చౌదారపు శ్రీనివాస్,రాజారెడ్డి, ఆకా ంక్ష, రాధా, వాసు రామ్, గంగారెడ్డి, జమాలుద్దిన్ లతో మార్కెటింగ్ ఏడి ప్రమాణస్వీకార కార్యక్ర మాన్ని చేయించారు. అనంతరం మాట్లాడుతూ పదేళ్లపాటు ప్ర భుత్వం అధికారంలో లేకున్న పార్టీని కష్టకాలంలో సైతం వీడకుండా ఉన్న ప్రతి కార్యకర్తకు గుర్తి ంపు ఉంటుందని, అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయ కుడు కృష్ణారావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, సేవాదళ్ మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల బాపు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

మహిళల ఆరోగ్యం కోసమే 'శుక్రవారం సభ'

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి : పోషకాహార లోపం బారిన పడకుండా మహిళలను ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేందుకే 'శుక్రవారం సభ 'శ్రీ కారం చుట్టినట్లు కలెక్టర్ పమేలా సత్పతి అ న్నారు. శుక్రవారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం వెంక ట్రావుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి శుక్ర వారం నిర్వహించే శుక్రవారం సభకు మహిళలు తప్పనిసరిగా రావాలని, దీంతో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అం దించే సంక్షేమ పథకాలపై అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలు మొదట తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 రకాల వైద్య పరీక్షలు ఉచి తంగా చేస్తారని, మహిళలందరూ మూడు నెలలకోసారి వెళ్లి వై ద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భ్రూణ హత్య లు జరగకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని విజ్ఞ ప్తి చేశారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశా య్ మాట్లాడుతూ ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉండి విద్యావంతురాలైతే కుటుంబం బాగుంటుందని, కుటు ంబం బాగుంటేనే ఊరు, తద్వారా సమాజం బాగుపడు తుందన్నారు. మహిళలు తప్పనిసరిగా స్వ యం సహా యక సంఘాల్లో సభ్యులుగా చేరి ఆర్థిక ప్రగతి సాధి ంచా లన్నారు. ఆర్డీవో మహేష్ బాబు, డిఎంహెచ్‌వో సుజా త, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ కనుక య్య, అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు

డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య

ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ : మంత్రి శ్రీధర్ బాబును, శ్రీను బాబును విమర్శించే స్థాయి పుట్టమధుకు లేదని, మాట్లాడే ముందు ఎవరి స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడా లని డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ కేశోరం కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షులు సూర సమ్మయ్య అన్నారు. శుక్రవారం పాలకుర్తి ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటుచేసిన విలే కర్ల సమావేశంలో మాట్లాడుతూ మాజీ జడ్‌పి చైర్మన్ పుట్ట మధు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుక లారీ లను హైదరాబాద్‌కు పంపించి దందా నడిపి కోట్ల రూపా యలు సంపాదించి, పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబును విమర్శించడం సరికాదని,అడ్డు వచ్చిన వారిని విచక్షణ రహితంగా దాడులు చేసి, పార్టీ అధికారం లో ఉన్నప్పుడు సౌండ్ రీచ్ అనే వ్యవత్సను నాశనం చేసిన మీరు దయ్యాలు వేదాలు వలిచినట్టుగా ఉందన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు అభివృద్ధిపథంలో అటు రాష్ట్రాన్ని, ఇటు పెద్దపల్లి జిల్లాను, మంథని నియోజక వర్గాన్ని అభి వృద్ధిలో ముందు వరసలో ఉంచు తన్నరని, అందుకే ఓర్వలేకనే మంత్రిపై లేనిపోని ఆ బాండాలు వేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో బామ్లా నాయక్ తండా మా జీ సర్పంచ్ లాల్సింగ్,మాజి ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్,రానాపూర్ మాజి ఉప సర్పంచ్ కొమురల్లి గౌడ్,వైస్ ప్రెసిడెంట్ దండుగుల శ్రీకాంత్, బడుగు మ హేందర్, కాదశి నర్సయ్య, బొల్లు శేఖర్, వస్రం నాయ క్, బాలు నాయక్, రాజు, అజయ్, దండుగుల సది, కు మార్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : రాష్ట్ర ఆటవి,దేవదాయ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖను సిద్దిపేట సీనియర్ నేత, మాజీ పట్టణ అధ్యక్షుడు గుండ్రేటి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలసి, శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ నేత, మాజీ పట్టణ అధ్యక్షుడు గుండ్రేటి శ్రీనివాస్ సిద్దిపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని మంత్రి కొండ సురేఖకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేయాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సిద్దిపేట మెజార్టీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసు కోవాలన్నారు. అలాగే సిద్దిపేట జిల్లా పరిషత్‌పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటేడ్ పోస్టుల్లో అధిక ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. త్వరలోనే సిద్దిపేట నియోజక వర్గంలో మార్కెట్ కమిటి చైర్మన్‌లతో పాటు, సుడా చైర్మన్ పదవులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముదిగొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోతే సర్కార్‌పై మిలిటెంట్ పోరాటాలే

* రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబ ర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మిలిటెంట్ పోరాటాలు చేస్తామని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి హెచ్చరించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి విద్యా ర్థుల పోరా టం వారి తల్లిదండ్రుల సహకారం ఉందన్న విషయం సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకో వాలన్నారు. ఫీజు బకాయలను ఈనెల 27 లోపు విడుదల చేయకుంటే ఛలో ఇందిరాపార్కు నిర్వహి స్తామని, వేలాదిమంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధం చేస్తామని, సిఎం రేవంత్‌రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని కసిరెడ్డి మణికంఠరెడ్డి హెచ్చరిం చారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో జరిగిన ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజూ రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ బకాయిలు విడుదల లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేటు డిగ్రీ, ఫీజి, ఇంజనీరింగ్, ఫార్మాసి కళాశా లల యజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోం టున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకా యిలు విడుదల చేయటంలో నిర్లక్ష్యం వహిస్తుం దని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకా యిలు ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పిసిసి అధ్యక్షుడు, నేటి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్న ఇప్పటికి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకా యిల విడుదల చేయటంలో నిర్లక్ష్యం చే యటం సరికా దన్నారు. పాలకులు మారి న విద్యార్థ

పోలీస్ ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాపక్షం/సూర్యాపేట: సమాజంలో శాంతిభద్రత ఏర్పాటులో ఆయుధాల వినియోగం తప్పనిసరి అని జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా ఓపెన్ హౌజ్‌ను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆయుధాల ప్రదర్శన చేసి కేసుల దర్యాప్తు, క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబు స్క్వాడ్ విధులను విద్యార్థులకు వివరించారు. మహిళల రక్షణలో షీటీం ప్రాముఖ్యతను తెలిపారు. ఎఆర్ అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, డిఎస్పి నరసింహ చారి, పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఐ నారాయణ రాజు పాల్గొన్నారు.

క్రైస్తవ పుస్తక ప్రదర్శన ప్రారంభం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: ఆధ్యాత్మిక అభివృద్ధికి బైబిల్ గ్రంథాలను వివిధ బాషాలల్లో అందుబాటులో తీసుకరావడం అభినందనీయమని రెవ. డాక్టర్ ప్రభుదాస్, బిషప్ సిహెచ్ సాల్మన్ రాజు, డాక్టర్ పి జాన్ మార్క్, రెవ. హజార్య, జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్‌లు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో లెమన్ ఇవాంజెలీకల్ ఫెలోషిప్ మినీస్ట్రీస్ వారి బ్యూటిఫుల్ బుక్స్ చెన్నై క్రైస్తవ పుస్తక ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక ప్రదర్శనలో ఆధ్యాత్మికతతో పాటు కామెంట్రీలు, భక్తుల జీవిత చరిత్రలు, య్యానులకు, పిల్లలకు ఉపయోగకరంగా పుస్తకాలు, గిఫ్ట్స్ బైబిల్, కవర్స్ స్టిక్కర్స్, వాల్ టెక్స్‌లు తక్కువ ధరకు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన నిర్వహకులు సూరపెల్లి డేవిడ్, పాస్టర్లు ఇంజమూరి గాబ్రియేల్, జేమ్స్, జాకబ్ రాజు, రాజాబాబు, రమేష్ బాబు, జాకబ్, దేవదాస్, మార్క్, బాలాజీ నాయక్, రవి కుమార్, క్రిస్టోఫర్, పద్మారావు, దయాకర్ పాల్గొన్నారు.

తక్షణం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆర్‌విఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, జిల్లా అధ్యక్షులు బంటు సందీప్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్‌విఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డికి మూసీ మురికి నీటిని శుద్ధి చేయడంపై శ్రద్ధ విద్యార్థులకు బకాయి ఫీజులను విడుదల చేయడంపై లేదన్నారు. సకాలంలో బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్‌విఎస్‌పి నాయకులు మహేందర్, డి తరుణ్, వెంకటేష్, అఖిల్, సమీర్, కార్తీక్, ఉమేష్, మనోజ్, వినయ్, వాసు, గోపి, మోహన్ పాల్గొన్నారు.

42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రాష్ట్రంలో సమగ్ర కులగణన సర్వేను వేగవంతం చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం హైద్రాబాద్‌లో బీసీ కమీషన్‌ఛైర్మన్ నిరంజన్‌ను కలిసి వినతిపత్రం అందచేసి ఆయన మాట్లాడారు. సమగ్ర కులగణనకు తక్షణమే ప్రశ్నావళిని రూపొందించి మార్గదర్శకాలను విడుదల చేసి, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను లెక్కించాలని కోరారు. రాష్ట్ర బీసీ కమీషన్ ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో బీసీ కులాలను అధ్యయనం కోసం చేపట్టనున్న జిల్లాల పర్యటనకు బీసీ సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ, యువజన సంఘాలు మద్దతు తెలుపుతున్నాయన్నారు. కార్యక్రమంలో అయిలి వెంకన్న, దుర్గయ్య, మణి మంజరి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ చేయకుండా డిఎస్‌సి నియామకాలు సరికాదు

ప్రజాపక్షం/సూర్యాపేట: ఎస్‌సి వర్గీకరణ చేయకుండా డిఎస్‌సి నియామకాలు చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం సరికాదని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవి కుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి వర్గీకరణ అమలుకు సుప్రీంకోర్టు రాష్ట్రాల వారిగా విభజన చేసుకోవాలని ఇచ్చిన తీర్పును అన్ని రాష్ట్రాల కంటే అమలు చేస్తామని అసెంబ్లీలో చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండానే నియామకాలు చేపట్టడంతో మాదిగలకు, ఉప కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈ విషయమై సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆదేశాలతో ఈనెల 26న ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేయాలని ఆయా నియోజకవర్గాల నాయకులను కోరారు. నవంబర్ 3న రాష్ట్ర కమిటీ సమావేశానికి జిల్లా, మండల కమిటీల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్ళచెరువు ముక్కంటి మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తాల సైదులు మాదిగ, పెద్దపంగ కాటయ్య మాదిగ పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి

రైతులు భూములు ఇచ్చేదే లేదు

భువనగిరి ఆర్డీఓ ఆఫీస్ ఎదుట ఆర్ఆర్ఆర్ రైతుల ధర్నా

ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ఆర్ఆర్ఆర్ 'అవార్డ్' మీటింగ్ బహిష్కరణ

ప్రజాపక్షం /భువనగిరిరూరల్: రీజినల్ రింగ్ రోడ్ భూ సేకరణలో భాగంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవార్డ్ మీటింగ్ను భువనగిరి మండలంలోని ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు బహిష్కరించారు. ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న భువనగిరి మండలం గౌస్ నగర్, తుక్కపురం రైతులతో భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో మీటింగ్ ఏర్పాటు చేశారు. సమావేశానికి ఆర్డీవో అమరేందర్ హాజరై సుమారు మూడు నాలుగు గంట పాటు వేచి చూసినా సంబంధించిన రైతులెవరూ రాలేదు. అయితే భువనగిరి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చిన రైతులు మాత్రం లోపలికి రాకుండా బయటే గేటు దగ్గర కూర్చుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డుకు 40 కిలోమీటర్ల దూరంలోఆర్ఆర్ఆర్ నిర్మించాల్సి ఉండగా భువనగిరి జిల్లా కేంద్రంలో మాత్రం 28 కిలోమీటర్ల దూరంలోనే నిర్మిస్తున్నారన్నారు. కొంత మంది పెద్దల భూములకు ప్రయోజనం చేకూర్చేందుకే ఇక్కడ దూరం తగ్గించారని ఆరోపించారు. ప్రభుత్వ రూల్స్ ప్రకారం 40 కిలోమీటర్ల తర్వాతే రోడ్డు వేయాలని, అలా కాకుండా ప్రస్తుత అలైన్‌మెంట్ ప్రకారం ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణం జరిగితే అట్టి రోడ్డు నిర్మాణంలో చిన్న, సన్నకారు రైతులు, ఎకరం, రెండు, మూడు ఎకరాల భూములున్న రైతులే ఎక్కువ మంది ఉన్నారని, ఈ భూములను కోల్పోతే తమకు జీవనోపాధి లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొదట నిర్ణయించిన అలైన్‌మెంట్ కాకుండా రెండో అలైన్‌మెంట్ రైతుల భూములు ఎక్కువగా పోతున్నాయని రైతులు పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ మేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి, అనీల్ కుమార్ రెడ్డి దృష్టి సారించి వెంటనే ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్చేందుకు కృషి చేయాలని, అప్పటి వరకు గజం భూమి కూడా ఇచ్చేది లేదని డిమాండ్ చేశారు. కాగా మీటింగ్‌కు హాజరుకావాలని ఆర్డీవో అమరెందర్ కోరినా రైతులు ఒప్పుకోలేదు. అక్కడి నుంచి నేరుగా తమ గ్రామాలకు వెళ్లిపోయారు. కాగ ఇదే సమావేశం మరో రెండు మూడు రోజులు కొనసాగుతుందని రైతులు ఎప్పుడైనా వచ్చి తమ భూములకు సంబంధించిన పాస్ బుక్, పేపర్ లను అందించాలని ప్రభుత్వ అనుగుణంగా రివార్డులు ప్రకటించడం జరుగుతుందని రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అవిశెట్టి పాండు, టి రవికుమార్, రాములు, శ్రీనివాస్, నరసయ్య, భూమయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలు పెంచేందుకు అవకాశం

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ప్రజాపక్షం/ నల్లగొండ : నవంబర్ 10 లోపు ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పెంచేందుకు రైతులను గుర్తించి డీడీలు చెల్లించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ఆయిల్ పామ్ తోటల పెంపకంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన అధికారులు, మైక్రో ఇరిగేషన్ జిల్లా కోఆర్డినేటర్లు, పతంజలి ఫుడ్ ఫీల్డ్ స్టాఫ్ హాజరైన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను పెంచడం రైతులకు ఒక మంచి అవకాశం అని, ఈ పంటలు వేసిన రైతులు ఎట్టి పరిస్థితులలో నష్టపోయేది ఉండదని, అలాగే ఆయిల్ పామ్ తోటలు సాగు చేయడం సులభమని, పంట వచ్చిన తర్వాత కొంటారో లేదో అన్న అనుమానం అవసరం లేదని, ప్రభుత్వం ముందే ఆయిల్ పామ్ తోటలు పండించిన రైతులతో ఒప్పందం కుదుర్చుకొని ,ధరను సైతం ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. ఇదివరకే నల్గొండ జిల్లాలో 10,000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలను పండించడం జరుగుతున్నదని, వ్యవసాయ విస్థరనాధికారులు, రైతులు మరి కొంచెం కష్టపడి మరో 15000 ఎకరాలలో ఆయిల్ పామ్ పండిస్తే సంక్రాంతి నాటికి జిల్లాలో ఆయిల్ పామ్ కంపెనీ ఎక్కడ పెట్టాలో ప్రణాళిక సిద్ధం చేస్తామని తెలిపారు. అందువల్ల వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో కనీసం 150 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు నవంబర్ 10లోగా గుర్తించడమే కాకుండా, రైతుల ద్వారా డిడీలు చెల్లించేలా చూడాలని అన్నారు. వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కొంచెం మందగించిందని, ఈ నెల 26 తర్వాత ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు.జనవరి 1 నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి సాయిబాబా,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్,ట్రైనర్ సుబ్బారావు తడితరులు హాజరయ్యారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన

ప్రజాపక్షం/చింతలపాలెం: మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గత నెల రోజులుగా గ్రామంలో ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. రోగుల పరిస్థితిని ఆసరాగా చేసుకోని ప్రైవేట్ వైద్యులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. మండల కేంద్రం ఏర్పడిన తరువాత నేటికి శాశ్వత ప్రభుత్వ వైద్యశాల లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రోగాలబారిన పడుతున్న ప్రజలకు చికిత్స అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను డిమాండ్ చేశారు. వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షురాలు భీమిశెట్టి పద్మ, నాయకురాళ్లు బోరెడ్డి హైమావతి, సాగిరెడ్డి చంద్రకళలు పాల్గొన్నారు.

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ : క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని అబ్బా అబ్బాసియా కాలనీ, అశోకా గార్డెన్స్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్ఐ స్పోర్ట్స్ క్లబ్ ను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామానికి కొంత సమయం తప్పనిసరిగా కేటాయించాలని, క్రీడలతోనే శరీరక, మానసిక దృఢత్వం పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తామన్నారు. స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు ముజఫర్, ఇసాక్ మాట్లాడుతూ...తమ ఈ స్పోర్ట్స్ క్లబ్ లో బాక్స్ వాలీబాల్, బాక్స్ ఫుట్బాల్, బాక్స్ క్రికెట్, స్నూకర్ మరియు క్రికెట్ వంటి క్రీడలకు అనుగుణంగా సకల సౌకర్యాలతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిష్ణాతులైన కోచ్ లతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారగోని గణేష్, మాతంగి సత్యనారాయణ, ఇబ్రహీం, సమీ, అమీర్ , అబ్రర్, రేహన్, హాఫిజ్, వాహిద్, అల్లు, సమి, ఇస్మాయిల్,జామిర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మగ్దూమ్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తెలిపారు.సమావేశానికి సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి హాజరవుతున్నారు. కావున నల్లగొండ,సూర్యాపేట,యాదాద్రి భువనగిరి జిల్లాల పార్టీ కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరుకాగలరు కావాలని కోరారు.

పేట మున్సిపాలిటీని సందర్శించిన ఖమ్మం జిల్లా అధికారులు

ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట మున్సిపాలిటిలో అమలు అవుతున్న నూతన పారిశుధ్య విధానాన్ని అధ్యాయనం చేసేందుకు శుక్రవారం ఖమ్మం జిల్లాలోని మదిరా, వైరా మున్సిపాలిటీల అధికారులు, జిల్లాలోని కోదాడ, హూజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల అధికారులు సందర్శించారు. పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు సమీపంలో ఉన్న సీవరేజ్ ట్రిట్మెంట్ ప్లాంట్, బాలెంల సమీపంలోని డంపింగ్ యార్డును సందర్శించిన వారు వాటి పనివిధానంను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్త సేకరణ, సేంద్రియ ఎరువుల తయారి, ప్లాస్టిక్ వెస్టు క్యారీబ్యాగులను శుద్ధిచేసి గ్రేడింగ్ ద్వారా ముడి పదార్థాలను తయారు చేయడాన్ని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కమిషనర్ బి శ్రీనివాస్‌తో సమావేశమై అమలు తీరు అడిగి తెలుసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా, మదిరా మున్సిపల్ కమిషనర్లు చింత వేణు, సంపత్, కోదాడ, హూజూర్ నగర్, తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్లు రమాదేవి, యాకూబ్ పాషా, బుచ్చిబాబు, అశోక్ రెడ్డి, డిఇ సత్యారావు, శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా పశుగణన నిర్వహణ

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: పశు గణనను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 21వ జాతీయ పశుగణనను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు గణన ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి లెక్కిస్తారని తెలిపారు. 25అక్టోబర్ నుండి 2 ఫిబ్రవరి 2025 ఈ గణన చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి నోడల్ అధికారిగా, 37 మంది డాక్టర్లు సూపర్‌వైజర్లుగా, 139మంది ఎన్యూమరేషన్‌గా పశుసంవర్ధక సహాయకులు, పారా సిబ్బంది, గోపాలమిత్రలు ఉంటారని తెలిపారు. గేదెలు, ఆవులు, ఎద్దులు, మేకలు, గొర్రెలు, కోళ్లు, పందులు, గాడిదలు, గుర్రాలు, బాతులు, కుక్కలు, కుందేళ్ళలాంటి 16 రకాల పెంపుడు జంతువుల సమాచారాన్ని జాతుల వారిగా సేకరించాలన్నారు. పశువు గణననకు సంబంధించి ఏలాంటి తప్పులకు అవకాశం లేకుండా ఇంటింటికి వెళ్లి క్షేత్ర స్థాయిలో లెక్కించి అంతర్జాలంలో నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్, చర్చిలు, మసీదులో కూడా కుక్కలు పెంచుతారని, దేవాలయాలు, గోశాలలో ఆవులు, డైరీఫాంలలో ఉన్న పశువుల వివరాలను సేకరించాలన్నారు. ఎడి డాక్టర్ వెంకన్న, డాక్టర్ పెంటయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన చేసే తీరుతాం : ఎంఎల్ఎ

ప్రజాపక్షం/అడ్డగూడూరు: మూసీ పునర్జీవం, ప్రక్షాళన చేసే తీరుతామని తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండలంలోని మానాయికుంట గురజాల మూసీ వాగు బ్రిడ్జి పైనా ఆదివారం నిర్వహించే మూసీ పునర్జీవం మద్దతు సభకు స్థలం పరిశీలించి విజయవంతం చేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. ఎవరు అడ్డుపడ్డా మూసీ పునర్జీవం ఆగదు చేసేతీరుతాం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్లు కెటాయించి ఏమిచేయకుండా కమీషన్లు దండుకొని దాచుకున్నారని విమర్శించారు. విషపు నీళ్ళతో పంటలు పండక అవి తిన్న ప్రజలు రోగాలకు గురౌతున్నారు. పశువులు, ప్రజలు నీళ్లు తాగి జబ్బులు వస్తున్నాయి. కనుక హైదరాబాద్ నుండి పూర్వం మూసీ ఎలా ఉండెనో ఇప్పుడు ముఖ్యమంత్రి మూసీ ప్రక్షాళనకు సంకల్పంతో కార్యచరణ చేస్తుండగా ప్రతిపక్షాలు అడ్డతగులుతున్నాయి. మూసీ పరివాహక మండలాలు అడ్డగూడూరు, మోత్కూర్, శాలీగౌరారం, అర్వపల్లి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తుంగతూర్తి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యేనైన నేను, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరం ముఖ్యమంత్రి సహకారంతో తుంగతూర్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ నిరసనలో జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపి, జిల్లా మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్, పిఏసిస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, పలు మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర ఘరానా దొంగ అరెస్టు

ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట పట్టణ పోలీసులు శుక్రవారం అంతరాష్ట్ర ఘరానా దొంగను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టిఆర్ జిల్లాలోని మచిలీపట్నం గోడుగుపేటకు చెందిన విన్నకోట సాయికుమార్ రాపిడో వాహనంపై జనగాం నుండి సూర్యాపేటకు రాగా పోలీసుల తనిఖీలో పట్టుబడ్డాడు. అతని అదుపులో తీసుకోని విచారించగా ఎపిలోని పడమట, నున్న, కృష్ణ లంక, మండపేట, గాజువాక, వైజాక్ రూరల్, తాడేపల్లిగూడెం, గుడివాడ, నందిగామ, భీమవరం, ఆలమూర్, దవళేశ్వరం, మాచవరం, పెంటపాడు, పామర్రు, అరందలపేట, అద్దంకితో పాటు ఖమ్మం జిల్లా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఓఎక్స్ఎల్‌లో పెట్టిన మోటార్ సైకిళ్లను కొనుగోలు చేస్తానని నమ్మబలికి టెస్టు రైడింగ్ పేరుతో 50 మోటార్ సైకిళ్ళను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. హనుమకొండ నుండి జనగాంకు మోటార్ సైకిల్‌ను దొంగిలించేందుకు జనగాం వరకు వచ్చాడు. అక్కడ వీలుకాకపోవడంతో అదనంగా మరో రూ. వెయ్యి ఇస్తానని సూర్యాపేటలో డ్రాప్ చేయమని చెప్పాడు. అనుమానస్పదంగా ఉన్న అతనిని పట్టుకునందుకు ప్రయత్నించగా పారిపోతుండగా పోలీసులు చేధించి పట్టుకున్నారు. అచని నుండి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోని రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ కుశలవ్, సిబ్బంది ఉన్నారు.

రైతాంగం ఆందోళన చెందవద్దు: ఎంఎల్ఎ జయవీర్

ప్రజాపక్షం /నిడమనూరు : ఇటీవల కురిసిన వర్షాలలో పంట దెబ్బతిన్న రైతాంగం ఆందోళన చెందవద్దని నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జయ వీర్ రెడ్డి రైతులకు భరోసా కల్పించారు, శుక్రవారం మండల పరిధి ముప్పారం, గుంటుకగూడెం గ్రామాల్లో వర్షానికి పంట దెబ్బతిన్న పొలాలను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడుతూ గత మంగళవారం కురిసిన అకాల వర్షం ఈదురుగాలులకు పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని పంట నష్టపరిహారం విషయంలో ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కు తగు సూచనలు చేస్తానని ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు, మండలంలో సుమారు1350 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు నివేదిక అందజేసేయడం జరిగిందని ఈ విషయం జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో మాట్లాడుతానని ఆయన రైతులకు తెలిపారు, మంగళవారం కురిసిన భారీ వర్షం మూలంగా మండలంలోని పలు గ్రామాల్లో రైతులు కోటి ఆశలతో సాగు చేసుకున్న పంట పొలాలు చాప చుట్టిన సందర్భంగా నేలపాలయ్యాయి, వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసుకున్న రైతులు అకాల వర్షానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోలేక గుండెలవిసేలా రోదిస్తున్నారు, ఈ సందర్భంగా రైతులు తమకు జరిగిన పంట నష్టం వివరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు,ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మునికృష్ణ, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ జెడ్పిటిసి వెంకట్ రెడ్డి, బొల్లం శ్రీనివాస్ యాదవ్, పగిళ్ల శివ, రైతులు మేరెడ్డి రాజిరెడ్డి, ఆలంపల్లి కృష్ణ, మైసయ్య, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

భయపెడుతున్న అతిసార

మెంద్రరాతి రవి కుటుంబానికి సిపిఐ అండ : తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

ప్రజాపక్షం / నర్సంపేట : డెంగ్యూ జ్వరంతో మరణించిన సిపిఐ నర్సంపేట మండల సమితి సభ్యులు మెంద్రరాతి రవి కుటుంబానికి సిపిఐ అండగా ఉందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. నర్సంపేట మాదన్నపేట రోడ్ సిపిఐ కాలనీవాసి మెంద్రరాతి రవి డెంగ్యూ వ్యాధితో నిన్న ఎంజీఎం ఆసుపత్రిలో మరణించగా వారి కుటుంబాన్ని శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించి రవి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ రవి కమ్యూనిస్టు పార్టీలో చురుకైన కార్యకర్తగా యువజన సమాఖ్య నాయకుడిగా నర్సంపేట ప్రాంతంలో పార్టీ అభివృద్ధి కోసం అశేష కృషి చేసిన నాయకుల్లో ఒక్కరని కొనియాడారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారధి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ ,సిపిఐ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు ,కొలుగూరి సది, వడ్లకొండ యశోద, ఐత శ్రీకళ, శైలజ ,దివ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

చంద్రమౌళికి ఘన సన్మానం

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఎఐటియుసి బ్రాంచి నాయకులు నూకల చంద్రమౌళి కాంట్రాక్ట్ కార్మికుల భూపాలపల్లి ఏరియా ఇన్చార్జిగా నియమితులయ్యారు.మొదటిసారిగా భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి హాస్పిటల్‌కు విచ్చేసిన సందర్భంగా ఎఐటియుసి ఫిట్ కమిటీ, కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో నూకల చంద్రమౌళిని సన్మానించారు. ఏరియా హాస్పిటల్ బ్రాంచ్ నాయకులు తాళ్ల పోషం ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ రమేష్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ఎన్ సతీష్, క్లర్క్ ఇంచార్జి ధనంజయ, షిఫ్ట్ కమిటీ సభ్యులు శివ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, కృష్ణ, రమేష్, సంపత్, పిట్ కమిటీ సలహాదారు నూనె రమేష్, రాయ నర్సు, కాంట్రాక్ట్ వర్కర్స్ సీతక్కలక్ష్మి, చైతన్య, వసంత, కావ్య, శ్రీలత, భారతి, సమ్మక్క, సలోమి, ప్రశాంత్, తిరుపతి, సురేష్,అనిల్, కిరణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం భారీగా పట్టివేత

ప్రజాపక్షం/గీసుకొండ: అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ పట్టుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. టాస్క్ ఫోర్స్ పోలీసుల కథనం ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు గీసుకొండ పీఎస్ పరిధిలోని విశ్వనాథపురం(కొమ్మాల)లోని మారుతి మిల్ టెక్ రైస్ పరిశ్రమ ఫారానికి చేసుకొని 95 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా ఈ బియ్యం విలువ సుమారు రూ. 2.47 లక్షలు ఉంటుందన్నారు. కాగా మిల్లు యాజమాని కొమ్మాల చుట్టుపక్కల గ్రామాల నుంచి పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. నిందితులతోపాటు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమ్తితం గీసుకొండ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

పిల్లల సంరక్షణ కోసం కృషి

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : పిల్లల సంరక్షణ కోసం కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని వరంగల్ జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో డాక్టర్ కె వెంకట రమణ అధ్యక్షతలో వైద్య ఆరోగ్య శాఖ,ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా ఎస్ఎ ఎం (సివియర్ ఆక్యూట్ మాల్యూట్రిషన్) ఎంఎఎం(మోడరేట్ ఎక్యూట్ మాల్యూట్రిషన్) లపై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. వెంకటరమణ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా గుర్తించాలని, తల్లిదండ్రులు ఆర్థిక, మానసిక క్షోభకు గురికాకుండా సేవలందించాలని కోరారు. వరంగల్ జిల్లా వెల్ఫేర్ అధికారిని రాజమణి మాట్లాడుతూ ప్రతి బిడ్డను పరీక్షల ద్వారా వారి అవసరాల నిమిత్తం సేవలందించి ఆ వివరాలను పోషణ అభియాన్ యాప్ లో అప్‌లోడ్ చేయాలని కోరారు. జిల్లా ఎమనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్‌బిఎస్ కే వైద్యాధికారులు, సిడిపిఓలు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారులపై దుండగులు దాడి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి మండలం ఆముదాలపల్లి అటవీ ప్రాంతంలో గురువారం రాత్రి అటవీ ప్రాంతాన్ని పోడు చేస్తున్నారనే సమాచారంతో అటవీశాఖ భూపాలపల్లి రేంజ్ అధికారి నరేష్ సిబ్బందితో కలిసి పోడు చేసే సంఘటన స్థలానికి వెళ్లగా చెల్పూర్ బేస్ క్యాంప్ సిబ్బంది సురేష్‌పై దుండగులు కర్రలతో దాడి చేయగా తీవ్రగాయాలు కాగా భూపాలపల్లి ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అటవీ ప్రాంతంలో మూడు ట్రాక్టర్లను సీజ్ చేసి అటవీ శాఖ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుచనున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి వసంత తెలిపారు. పోడు చేసేదెవరని, దాడికి పాల్పడిన వారెవరని తమ సిబ్బంది విచారణ చేస్తున్నారు. ఘటన స్థలంలోనే ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందని, మిగిలిన వారిని గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని అటవీశాఖఅధికారి వసంత తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే బంగారు భవిత

మంత్రి సీతక్క దిశానిర్దేశం

ప్రజాపక్షం/కొత్తగూడ : విద్యార్థులను తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండలంలోని పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పోగుల్లపల్లి జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో మౌరిటేక్ వారి సౌజన్యంతో, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కంప్యూటర్లను పాఠశాలకు అం దజేశారు. సీతక్క మాట్లాడుతూ, తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలి. ఎక్కువ మొత్తంలో పిల్లలు ప్రభుత్వ బడులలో విద్యా బోధనకై చేర్పించాలి. నాణ్యత గల విద్యను అం దించే ఉన్నత ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు పిల్లలకు విద్యను అందిస్తారు. ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో మాత్ర మే చదివించాలన్నారు. పాఠశాలలో మౌలికమైన వసతులు విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, కంప్యూటర్ సౌకర్యం ఇతర ఇతర

సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ప్రజాపక్షం/ములుగుప్రతినిధిః ములుగు పట్టణం పాలంపేట్‌పల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీకాంత్, దామెర సరోజనలు ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు, అదే గ్రామానికి చెందిన ఉకంటి కిరణ్ అనారోగ్యంతో బాధపడుతుండగా బాధితున్ని ఓదార్చారు. వారికుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. అదేవిధంగా సఫాయిగడ్డకు చెందిన ఎంపెల్లి సారయ్య మరణించారు. వారి కుటుంబాన్ని సందర్శిం చి వారి కుటుంబ సభ్యులకు అం డగా ఉంటానని భరోసా కల్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పశుగణన సిబ్బందికి సహకరించండి

జయశంకర్ కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పశు మరియు ఇతర జంతువుల గణన నిర్వహణకు వచ్చే సిబ్బందికి సమగ్ర సమాచారాన్ని ఇవ్వాలని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం లో పశుగణన గోడ పత్రికను ఆవిష్కరించి 21వ అఖిల భారత పశు, ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ అఖిల భారత పశుగణన ముఖ్య ఉద్దేశ్యం మేత, పాలు, పాల ఉత్పత్తుల నాణ్యతతో పాటు స్వయం ఉపాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్స

హించడం, పశువుల అభివృద్ధికి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సమాచార సేకరణదారులు ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సమగ్ర సమాచారం సేకరిస్తారన్నారు. జిల్లాలో గణన సేకరణలో56మంది సిబ్బంది, 11మంది సూపర్ వైజర్లు, ఒక నోడల్ అధికారి పాల్గొననున్నారని తెలిపారు. జిల్లాలోని 253 గ్రామాల్లో గణన కార్యక్రమాలు జరుగుతాయని,సమగ్ర సమాచారం అందించి తద్వారా పశుగణ రంగ అభివృద్ధిలో పథకాల రూపకల్పనకు సహకరించాలని సూచించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమార స్వామి, సహాయ సంచాలకులు డా॥గోపాలకృష్ణమూర్తి, వెంకన్న, పశు వైద్యులు డా॥ ప్రశాంత్, తిరుపతి పాల్గొన్నారు.

ఆరోగ్య సేవలో 'ఆశా'లది ప్రత్యేక స్థానం

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/హనుమకొండప్రతినిధి: ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని, కోవిడ్ సమయంలో ఏఎన్ఎంలు, ఆశాలు అందించిన సేవలు మరువలేనివని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ ఐఎంఏ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటైనకార్యక్రమంలో ఆయన ముఖ్య అతి

థిగా పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలకు రిజిస్ట్రర్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఏఎన్ఎంలు, ఆశాలు పని ఒత్తిడిని ప్రభుత్వం గుర్తించిందని ప్రజా ఆరోగ్యం కోసం పనిచేసే వారికి ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ప్రజా ప్రభుత్వంలో, ప్రజారోగ్యంలో పనిచేసే వారికే ప్రత్యేక గుర్తింపు స్థానాన్ని కల్పిస్తామన్నారు. ఇం దిరమ్మ ఇళ్లలోఅర్హులైన ఏఎన్ఎంలు, ఆశాలకు అవకాశం కల్పిస్తామన్నారు. మైముద తమ సమస్యలను, పనిభారాన్ని వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి, అహ్మద్ ప్రోగ్రాంఅధికారిఎన్‌సిడి,డాక్టర్ఇఫ్తాకర్, ఐఎంసి హెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాజు, డెమో వి అశోక్‌రెడ్డి,హెచ్ఈఈఒ ఎల్ చంద్రశేఖర్, కార్పొరేటర్, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు ఖాయం

వరంగల్ కలెక్టర్ సత్యశారద

ప్రజాపక్షం/సంగెం:ప్రభుత్వపాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని కాపులకనపర్తి హైస్కూల్‌లో కలెక్టర్, డీఈఓ జ్ఞానేశ్వర్‌తో కలిసిపాఠశాలలనుపరిశీలించారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం, మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులను వంటలు ఎలా ఉన్నాయి.. రుచిగా ఉన్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులువిద్యార్థులకుసరైన పౌష్టికాహారం, నాణ్యమైన వంటలు సరిగా వండకపోవడంతో నిర్వాహకులను వెంటనే తొలగించాలని, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల భోజనంపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై షోకాజు నోటీసులు జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఫిర్యాదు బాక్స్ ఎక్కడ ఉందని కలెక్టర్ అడుగగా ఆఫీసు రూమ్‌లో ఉందని హెచ్ఎం

శోభారాణి చెప్పగా ఆఫీసులో ఎలా పెట్టావు అని మందలించారు. ఫిర్యాదు బాక్సులో ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అని బాక్స్ తాళం తీయగా అందులో ఒక ఫిర్యాదు చిట్టి ఉండటంతో ఆ చిట్టీలో రాసి ఉన్న అక్షరాలను కలెక్టర్ చదివారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు కూరలు మంచిగా ఉంటేనే పాఠశాలలో అన్నం తింటాం. లేకపోతే ఇంటి వద్దనే తింటామని రాసి ఉండటంతో కలెక్టర్ హెచ్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనపర్తి ప్రైమరీ స్కూల్‌లో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో మునగ చెట్లు నాటాలని సూచించారు. మన ఊరు మన బడి పథకంలో చేపట్టిన పనులు పూర్తయిన తరువాత క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలని లేకపోతే ఇవ్వకూడదన్నారు. కొత్తగూడెం స్కూల్ పరిశీలించగా మూడో తరగతిలో ఒక విద్యార్థి, నాలుగో తరగతిలో ముగ్గురు విద్యార్థులు మొత్తం నలుగురు విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఒకరిని డిప్యుటేషన్‌పై పంపించాలన్నారు. మంజూరైన పనులు పూర్తిస్థాయిలో చేయకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఇఒ జ్ఞానేశ్వర్, ఎఎంఓ సృజన్‌తేజ, తహసీల్దారు రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

త్వరలోనే నెరవేరనున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కల

ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి: ఎన్నో రోజుల నుండి జర్నలిస్టులు ఎదురుచూస్తున్న ఇండ్ల స్థలాల చిరకాల వాంఛ త్వరలోనే నెరవేరబోతుందని టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడి పెల్లి మధు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజెయుఅనుబంద సంస్థ) ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు,జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్‌కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల దరఖాస్తు పత్రాన్ని ఆవిష్కరించారు. గాడిపల్లి మధు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమాన్ని గత పాలకులు విస్మరించారని ఆరోపించారు. మొట్టమొదటిసారిగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కమిటీ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం దరఖాస్తు స్వీకరణ పత్రాన్ని విడుదల చేయడంసంతోషమని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ లకు యూనియన్లకు అతీతంగా ఇంటి

స్థలాల కోసం అప్లికేషన్ నింపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీకి పంపిచాల్సిందిగా తెలిపారు. జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యామల శ్రీనివాస్, తెంజు అధ్యక్షులు సాంబయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ తోపాటు సీనియర్ రిపోర్టర్ సర్వేశ్వర రావు, సనిగల లక్ష్మన్, మెండ మల్లేష్, బత్తుల మల్లయ్య,గోవు రామస్వామి, గజ్జల రాజయ్య, లక్ష్మణ్, దూలం రవి, సుధాకర్ తో పాటు జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు, ఐజేయు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ప్రజాపక్షం/వర్ధన్నపేట : మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని కొనారెడ్డి చెరువులో ముదిరాజ్ కులస్తులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్‌నాయకులు, అధికారులతో కలిసినాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సుమారు 1లక్షల 40వేల చేప పిల్లలను చెరువులోవదిలారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ చేప పిల్ల ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని అన్నారు. మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సుధీర్, రవీందర్, జిల్లా మత్య శాఖ అధికారి నాగమణి, చీఫ్ ప్రమోటర్

సోమన్న, మత్యశాఖ మండల అధ్యక్షుడు గుడిబోయిన సారంగపాణి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గీతకార్మికుల రక్షణ కోసమే కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేస్తుందని నాగరాజు అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 194 మందికి కాటమయ్య రక్షణ కవచం(భద్రత కిట్) లను పంపిణీ చేశారు.

క్రీడల్లో రాణిస్తేనే ఉన్నతస్థితి

హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి: క్రీడల్లో రాణిస్తేనే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జె.ఎన్.ఎస్. స్టేడియంలో అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించవచ్చు అని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలో, కళాశాలలో క్రీడల్లో రాణించడం వల్ల లాభాలపై బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, అలాగే స్నేహపూర్వక వాతావరణం క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ , డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అందులో నిర్వహించబోయే క్రీడాంశాలు కోకో,టైక్వాండో,బాక్సింగ్, చెస్, జిమ్నాస్టిక్స్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ, ఫెన్సింగ్, అథ్లెటిక్స్ మొదలగు క్రీడలు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు నిర్వహించ బడునని తెలిపారు. ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, లేటెస్ట్ బోనఫైడ్, ఎస్.ఎస్.సి మెమో జిరాక్స్ ల పై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపల్ సంతకం చేయించుకొని ఉదయం 8 గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు హాజరుకావాలని సూచించారు. హనుమకొండ, వరంగల్ డిఐఈఓ గోపాల్ రావు డాక్టర్ శ్రీధర్, వెంకట్‌రెడ్డి, దస్రు నాయక్, బరపాటి గోపి, సతీష్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ రద్దుకు డిమాండ్

ప్రజాపక్షం/ధర్మసాగర్:నష్మల్ నుండి హసన్‌పర్తి వరకు కేంద్రం ప్రతిపాదించిన రైల్వే ట్రాక్‌ను రద్దు చేయాలని హనుమకోండ జిల్లా ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ డిమాండు చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రములో శుక్రవారం రైల్వే ట్రాక్‌ను రద్దు చేయాలంటూ రైతులు రాస్తారోకో నిర్వహించారు. ధర్మసాగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులు ఒకటి, రెండు ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. ఉన్న భూములను ప్రభుత్వం తీసుకుంటే రైతులు బతికేది ఎట్లా అని నిలదీశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉన్న రైల్వే పక్కనే మరో రైల్వే ట్రాక్ వేయాలని కోరుతున్నారన్నారు. రద్దు చేయని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైల్వే ట్రాక్ భూబాధితులు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల సమస్యలు పట్టవా?

ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టేపాక రవి

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : హనుమకొండలోని బాలసముద్రంలో గల జిల్లా కార్యాలయంలోఅంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజానాట్యమండలి ముఖ్య కళాకారుల సమావేశం నిర్వహించడం జరిగింది.గడ్డం రాజనర్సు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టేపాక రవి మాట్లాడారు. కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి తగిన ప్రాధాన్యత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, వృద్ధ కళాకారులకు నెలకు 6000 రూపాయిలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కళాకారులకు అరకొరా ఉద్యోగాలు ఇచ్చి నిజమైన కళాకారులనుముంచిందన్నారు. అధ్యక్షులు గడ్డం రాజనర్సు, సహాయ కార్యదర్శి పల్లె రమ, ఉపాధ్యక్షులు గాద భూషణం, కోశాధికారి అంబాల గట్టయ్య, కార్యవర్గ సభ్యులు బైరపాక అనిత, రాజారా,ం శిరీష, తాటికంటి మమత, వసంత, స్వప్న, భవాని పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : ఉమ్మడి వరంగల్ జిల్లా మున్సిపల్ ఎన్ఎమ్ఆర్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ డైలీ వేజెస్ కార్మికుల జిల్లా సదస్సు శుక్రవారం వరంగల్‌లోని పోతన ఆడిటోరియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పాశం రవి యాదవ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలీల్ సాహేబ్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోయే రెండు పిఆర్సిలో కనీస మూల వేతనం రూ. 26వేల రూపాయలు నిర్ణయించాలన్నారు. అనారోగ్యానికి గురైన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ. 5లక్షలు చెల్లించాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మున్సిపల్, కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులందరికీ ,వాహనాలు నడిపే డ్రైవర్లను అందరిని గుర్తించి కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియూసి నాయకులు ఏల్పులధర్మరాజుయాదవ్,వేల్పులసారంగపాణి, టి.ఎం. ఆర్పి.ఎస్, అధ్యక్షులు బొట్ల బిక్షపతి మాదిగ మాట్లాడారు. ఐఎన్‌టియుసి నాయకులు రామచంద్రరావు, ఉపాధ్యక్షులు కోమ్ము జ్ఞానోదర్,గ్రేటర్‌సలహాదారులు లింగం సంజీవరెడ్డి, భైరబోయిన గట్టయ్య యాదవ్, కందిక కోర్నేల్, మున్నంగి రఘు, మేకల దేవేందర్, ప్రసాద్ యాదవ్ తదితరులున్నారు.

సమాజంలోని అసమానతలు, వివక్షతపై పోరాడాలి

ప్రజాపక్షం/హనుమకొండప్రతినిధి: సమాజంలో అసమానతలు, వివక్షతలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని కేయూ ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే, ప్రొఫెసర్ లక్ష్మి నారాయణ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 ఏళ్ల పోరాట స్ఫూర్తి సభ పిడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్ రెడ్డి అధ్యక్షతన యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్‌లో జరిగింది. హనుమకొండలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కు నుండి విద్యార్థుల స్ఫూర్తి ప్రదర్శన కాళోజి జంక్షన్, అమర వీరుల జంక్షన్, సుబేదారి మీదుగా నిర్వహించడం జరిగింది. సభలో ప్రధాన వక్తలు ప్రొఫెస

మాతృత్వ మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు

కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి: జిల్లాలో మాతృత్వ మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మాతృత్వ మరణాల నియంత్రణపై వైద్యారోగ్యశాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాతృ మరణాలను నిరోధించడానికి కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో పై పవర్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. గర్భందాల్చిన వెంటనే మహిళలకు పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య స్థితిని నమోదు చేయాలన్నారు. హైరిస్క్ గర్భస్థ మహిళలని గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సను తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. గర్భిణులకు పోషకాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. హై రిస్క్ గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిని తెలుసుకుంటూ అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. హైరిస్కు గర్భిణీలను గుర్తించేందుకుగాను గ్రామీణ స్థాయిలో ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి సిబ్బందికి అవసరమైన శిక్షణలను ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పనులను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలి

కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పనులను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో నీటిపారుదల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా కలేశ్వరం 27 ప్యాకేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పథకంలో భాగంగా లక్ష్మీ నరసింహ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పనుల పురోగతి వివరాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎటువంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ రవీందర్, ఈఈ అనిల్, డిప్యూటీ ఈఈ నరేష్ కుమార్, ఏఈఈలు మీరాజుద్దీన్, గంగాధర్‌లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ భూమి కోసం కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి బాధితురాలు మృతి

ప్రజాపక్షం/పాపన్నపేట: వారసత్వ భూమి ఫౌతీ కోసం కార్యాలయం చుట్టు కాళ్లరిగేలా తిరిగినా పావన్నపేట రెవిన్యు అధికారులు కనికరించ పోవడంతో వికలాంగురాలైన తమ తల్లి కన్ను మూసిందని, మండల పరిధిలోని ఆర్కెల గ్రామానికి చెందిన జన్ముల మోహన్, గౌరమ్మ, మాణెమ్మ, వెంకటమ్మలు ఆరోపించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, తమ తండ్రి జన్ముల వెంకయ్య 23 నవంబర్ 2023లో మరణించాడని చెప్పారు. అతని పేరిట ఉన్న 18.5 గుంటల వ్యవసాయ భూమిని తమ తల్లి జన్ముల దుర్గమ్మ పేరిట ఫౌతీ చేయడానికి స్లాట్ బుక్ చేసుకున్నామన్నారు. ఈ నెల 4న ఫౌతీ కావాల్సి ఉండగా, 20 రోజులుగా తహశీల్దార్ కార్యాలయం చుట్టు తిప్పుతున్నాడని వాపోయారు. వికలాంగురాలైన తమ తల్లి బుధవారం వరకు తిరిగి తిరిగీ మనో వేధనకు గురి అయి, గురువారం రాత్రి మరణించినట్లు బాధితులు వాపోయారు. అధికారులపై తగిన చర్య తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై తహశీల్దార్ సతీష్ ను వివరణ కొరగా భూమి విస్తీర్ణంలో వ్యత్యాసం ఉండటం వల్ల ఫౌతీ చేయడం లో ఆలస్యం జరిగిందన్నారు.

డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీ

ప్రజాపక్షం/బిచ్కుంద: బిచ్కుంద మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటానమస్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా తెలంగాణ మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై బిచ్కుంద పోలీసుశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీని నిర్వహించారు. పోటీలో పాల్గొనే విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ నేడు యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని, ఇలాంటి సమకాలీన అంశాలపై విద్యార్థులు తమ సృజనాత్మకత ఆలోచనతో పోటీలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఎస్సై మోహన్‌రెడ్డి, కానిస్టేబుల్ సాయిలుయాదవ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వెంకటేశం, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఓపెన్ హౌస్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా (ఫ్లాగ్‌డే సందర్భంగా) శుక్రవారం నిజామాబాద్ ఇన్‌చార్జి పోలీసు కమీషనర్ సింధుశర్మ ఆదేశాల మేరకు అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వర్‌రావు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించగా ముందుగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వర్‌రావు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఈ ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో 303 రైఫిల్, ఎస్ఎల్ఆర్ ఇన్సాస్ ఎకె 47, ఎం, ఎం కార్బన్, గ్యాస్‌గన్, యాంటిరైడ్‌గన్, పిస్టల్, రివాల్వర్, గ్రెనేటు, ఎల్ఎంజి, బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్ కమ్యూనికేషన్స్ విభాగాలపై క్షుణ్ణంగా తెలిపారు. కాకతీయ మహిళ కాలేజీ, ప్రభుత్వ మెడికల్ కళాశాల, నిశిత డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ యందు ఆయుధాలపై అవగాహన నిర్వహించారు. ఈ ఓపెన్ హౌస్‌లో అదనపు పోలీసు కమీషనర్ శంకర్‌నాయక్, ఆర్మూడ్ రిజర్వు ఏసీపీ నాగయ్య, ఫారెన్సిక్ హెచ్ఓడీ డాక్టర్ నాగమోహన్‌రావు, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ సతీష్‌కుమార్, శ్రీనివాస్, తిరుపతి, శేఖర్, ఎస్ఐబి ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, షకీల్ పాషా పాల్గొన్నారు.

నేడు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించనునా ఎమ్మెల్యే

ప్రజాపక్షం/రామాయంపేట: తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మండలంలోని దంతెపల్లిలో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రారంబిస్తున్నట్లు బిసి సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి మెదక్ జిల్లాలోని రజక సంఘం నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

ప్రజాపక్షం/అల్లాదుర్గం: అల్లాదుర్గం మండలం రాంపూర్ రైస్ మిల్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన కూలీ వెంకయ్య అల్లాదుర్గం ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంకరంపేట వైపు నుండి వస్తున్న ఆటో రాంపూర్ గ్రామం నర్ల రవి తండ్రి సాయిలు చెందిన మహేంద్ర టక్టర్ అజాగ్రత్తగా నడపడంతో ఆటోను ఢీ కొనడంతో ఆటో నడుపుతున్న నాగయ్య తలకు గాయాలు తగలగా అదే ఆటోలో ఉన్న చినోళ్ల వెంకయ్య 64 అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు బేతయ్య ఫిర్యాదు మేరకు టక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సర్టిఫికెట్స్ అందజేయాలని ట్రిపుల్ ఐటీకి హైకోర్టు ఆదేశం..

ప్రజాపక్షం/ముధోల్ : రాష్ట్ర ప్రభుత్వం,విద్యాసంస్థలకు చెల్లించాల్సిన ఫీజు రియింబర్స్మెంట్ నిలిపివేయడం ట్రిపుల్ ఐటీ బాసరకు సంబందించిన విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని తెలంగాణ హై కోర్టు శుక్రవారం రోజు తెలిపింది.ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థి సామల ఫణి కుమార్ కు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ సోమవారం రోజు ఇచ్చేయాలని,మంగళవారం నాడు ఆ విషయాన్ని కోర్టుకి తెలపాలని ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వం విద్యాసంస్థలకు ఫీజు రియింబర్స్మెంట్ నిలిపివేయడం,మరే ఇతర కారణాల చేత కూడ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఆపకూడదని హైకోర్టు స్పష్టం చేసింది.గత ఏడాదిన్నారాగా అధికారుల చుట్టూ తిరిగా ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థి సామాల ఫణి కుమార్,గత ఏడాదిన్నరగా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని బాసర ట్రిపుల్ ఐటీ విశ్వవిద్యాలయ అధికారుల చుట్టు తిరిగాను.వైస్ ఛాన్సలర్,స్పెషల్ ఆఫీసర్,చివరికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారులను పలుమార్లు కలిసిన ఎక్కడ ఎవరు స్పందించలేదు.హేళన చేస్తూ ప్రభుత్వం కట్టవలసిన మొత్తం ఫీజు నేనే కట్టాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నా విషయంలో వెంటనే స్పందించి,ఉచితంగా న్యాయ సహాయం చేసిన హైకోర్టు న్యాయవాది తక్కురి చందనకు కృతజ్ఞతలు తెలుపారు.

విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు

ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేది జర్నలిజమే

ఎంపి రఘునందన్ రావు

ప్రజాపక్షం/మెదక్ప్రతినిధి: విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుందని, ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేది జర్నలిజ మని మెదక్ ఎంపి రఘునందన్‌రావు స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం జర్నలిస్టులకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో వార్తలప్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్తలప్ కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపి రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా వార్తలు ప్రచురించాలన్నారు. విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి మేలు చేస్తుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, జర్నలిస్టులు రాసే ప్రతి వార్త పేద వాళ్లకు ఉపయోగకరంగా ఉండేలా అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు.

గ్రామాల్లో ఏర్పడిన సంతల్లో మండల కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు అవసరాల నిమిత్తం వచ్చే విద్యార్థినిలు మహిళల కు మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారని ఇలాంటి వాటిపై వార్తలు రాసి సమాజానికి జర్నలిస్టులు మేలు చేయాలని కోరారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జర్నలిజం చాలా పవిత్రమైందని, నిజమైన వార్తలు ప్రచురించాలని, సమాజంలో ఉన్న వివక్ష, మూఢనమ్మకాలు సామాజిక బహిష్కరణ ఎస్సి ఎస్టి అట్రాసిటీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా వార్తలు రాయాలని ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణ కాంత్, శివ చరణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, డిపిఆర్‌వో రామచంద్ర రాజు, బాబురావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

15 మంది విద్యార్థినులకు అస్వస్థత

కడుపునొప్పి, వాంతులతో ఆస్పత్రికి

న్యాల్‌కల్ కస్తూర్బా పాఠశాలలో ఘటన

ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి:15 మంది విద్యార్థినులకు అస్వస్థత చేకూరి విద్యార్థినులు కడుపు నొప్పి , వాంతులతో బాదపడడం వలన ఆసుపత్రికి విద్యార్థినుల ఆసుపత్రికి తరలించిన సంఘటన న్యాల్‌కల్ కస్తూర్బా పాఠశాలలో ఈ సంఘటను చేకూరింది. ఈ సంఘటన కలుషిత నీరు ,ఆహారం వల్లే విద్యార్థినులు అస్వస్తతకు గురైనట్లు అనుమానిస్తున్నారు. కాగా చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.

దళితుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి పట్టని కెసిఆర్

ప్రజాపక్షం/గజ్వేల్: దళితులు, దళిత విద్యార్థుల సంక్షేమం పట్టని కెసిఆర్ పదేళ్లు ఫాంహౌజ్‌కే పరిమితం కాగా, అభివృద్ధి పేరిట గజ్వేల్‌లో విధ్వంసం సృష్టించినట్లు రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ శివారులోని జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డితో కలిసి తనిఖీ చేయడంతో పాటు ఇక్కడ నెలకొన్న సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులను చూసి కంటతడి పెట్టారు. ఎన్నో ఆశలతో దళిత విద్యార్థులు ఇక్కడి అద్భుత కోర్సులు అభ్యసించేందుకు కళాశాలలో చేరగా, స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ నిర్లక్ష్యంతో ఇక్కడ పరిస్థితి దారుణంగా, అధ్వాన్నంగా తయారై విష సర్పాల మధ్య చిమ్మని చీకట్లో మగ్గుతుండడం దురదృష్టకరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మినహా ఏ పేద కుటుంబం ఆర్థికంగా బలపడలేదని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్‌కు అప్పగిస్తే రూ.6 లక్షల కోట్ల అప్పులతో, ప్రజలు ఆయన అరాచకాలు భరించలేక తిరిగి కాంగ్రెస్‌కు పట్టం కట్టినట్లు తెలిపారు. పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే డంపింగ్ యార్డ్‌లో వేసిన కెసిఆర్, దళిత సంఘాలను రెచ్చగొట్టి లిబర్టీ చౌరస్తాలో అంబేద్కర్ చుట్టూ ఉన్న గోడను కూలగొట్టించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దళిత వ్యతిరేకిగా కెసిఆర్ అంబేద్కర్ విగ్రహా సుందరీకరణను జీర్ణించుకోలేకపోయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపిపి మోహన్, నాయకులు పల్లెర్ల రవీందర్ గుప్త, జహీర్, సమీర్, డాక్టర్ వహీద్, గాడిపల్లి శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగ్గయ్య గారి శేఖర్, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సమావేశానికి ట్రైనీ ఐఎఎస్ అధికారులు

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: మెదక్ మున్సిపల్ సాధారణ సర్వ సభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి మెదక్ జిల్లాలో పర్యటిస్తున్న ఐదుగురు ట్రైనీ ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు యోగేష్ కుమార్, హితేష్ ఖండేల్వాల్, ఆశిష్‌కుమార్, మొహీబుల్లాహ్ అన్సారి, సౌవ్విక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కమిషనర్ జానకి రాం సాగర్, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, ట్రైనీ అధికారులకు పుష్పగుచ్చాలు అందించి, శాలువలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ మెదక్ పట్టణ భౌగోళిక స్వరూపం, 1943 సంవత్సరంలో మొదటి మెదక్ మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటయిందని చెప్పారు. పట్టణ సమగ్ర నివేదికను ట్రైని అధికారులకు వివరించారు. పట్టణంలో దాదాపు 50 వేల జనాభా ఉందని, 32 వార్డులు ఉన్నాయని, అభివృద్ధి ఇతర అంశాలను వారికి తెలియజేశారు. పట్టణ ప్రజలంతా కులమతాలకతీతంగా అన్నదమ్ముల కలిసిమెలిసి ఉంటారని తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ సాధారణ సర్వసభ సమావేశం యొక్క ఎజెండా అంశాలు, ప్రియాంబుల్స్ పై చైర్మన్ అధికారులకు అవగాహన కల్పించారు. పట్టణ అభివృద్ధి, వార్డులలో నెలకొన్న ప్రజల సమస్యలపై, ఇతర సమస్యలపై సమావేశం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు దొంతి లక్ష్మి, ఆరేళ్ల గాయత్రి, వేదవతి, రుక్మిణి, రాగి వనజ, కళ్యాణి, బట్టి లలిత, సమీయుద్దీన్, జయశ్రీ, కృష్ణారెడ్డి, జయరాజ్, లక్ష్మీనారాయణ గౌడ్, కిషోర్, శేఖర్, వసంత రాజ్, సుంకయ్య, రాజలింగం,ఆర్కే శ్రీనివాస్, గంగాధర్ తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

అధికారులు సమయపాలన తప్పనిసరి

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: మెదక్ మండలంలోని మాచవరం గ్రామంలోఉన్న పశు వైద్య శాలను, మెదక్ పట్టణం లోని జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ నిల్వ గదిని, పశు వైద్య శాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశువైద్యులు సమయ పాలన పాటించాలని, పశువులకు సమయానికి వ్యాక్సిన్ వేయాలని, పశువులకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయం ను పరిశీలించారు. గ్రంథాలయంలోని పరిసరాలను,మరుగుదొడ్ల ను పరిశీలించారు. గ్రంథాలయం లో ఇంటర్నెట్ ను ఏర్పాటు చేయాలన్నారు. నూతన పుస్తకాలు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండగరాలన్నారు. . ఈ కార్యక్రమం లో పశు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన బోధన

జడ్‌పిహెచ్ఎస్, పిహెచ్‌సిలను సందర్శించిన కలెక్టర్

ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి: విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేలా నాణ్యమైన బోధన అందించాలని అందుకు ఉపాధ్యాయులకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌తో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం సందర్శించి ఆయా తరగతుల విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, డిజిటల్ తరగతుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఆంగ్ల మాధ్యమాలలో వేర్వేరుగా జరుగుతున్న బోధనా తీరును పరిశీలించి మాట్లాడారు. అన్ని తరగతుల విద్యార్థులు సులభంగా ఆకళింపు చేసుకునేలా వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యంశాలు బోధించాలని హితవు పలికారు. 9వ తరగతి గదిని సందర్శించి విద్యార్థినులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఆయా సబ్జెక్టుల వారిగా వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆరబయట మధ్యాహ్న భోజనం అన్నం వండుతుండటాన్ని గమనించిన కలెక్టర్ వంటగది ఎందుకు వినియోగించుకోవడం లేదని నిర్వాహకులను ప్రశ్నించారు. విద్యార్థినులకు అందించే భోజనం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా అనునిత్యం పర్యవేక్షణ జరుపాలని హెచ్ఎంను ఆదేశించారు. అంతకుముందు రుద్రూర్ పీహెచ్‌సీని కలెక్టర్ అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలన్నర రోజుల నుండి ఎన్ని డెంగ్యూ కేసులు నమోదయ్యాయి, సీజనల్ వ్యాధుల పరిస్థితి ఎలా ఉందని ఆరా తీశారు. ఆస్పత్రిలోని రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. కలెక్టర్ స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ రాజ్ ఈఈ శంకర్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ప్రజాపక్షం/పటాన్‌చెరు : రైతు సంక్షేమం ,ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం ముత్తంగి, పటాన్చెరు పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆవరణలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ క్రమంలో సన్న వడ్లకు మద్దతు ధరకు అదనంగా రూ. 500/ రూపాయ బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఏ వన్ గ్రేడ్ క్వింటాలుకు 2,320/ ,సన్న వడ్లకు క్వింటాలుకు 2,820/ రూపాయలు మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన దాన్నాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోల కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎపిఎస్ చైర్మన్లు రాఘవేంద్రారెడ్డి, బిక్షపతి , ముత్తంగ మాజీ సర్పంచ్ ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు అధికారులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వేగవంతంగా రైల్వే బ్రిడ్జి పనులు

ప్రజాపక్షం/మాక్లూర్ : మాక్లూర్ మండలంలోని అడవి మామిడిపల్లి ఆర్‌డివో శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్‌డివో రాజేందర్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు అడవి మామిడిపల్లిలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని, పనులను నిర్విహిస్తుండగా వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనదారులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నుండి ఆర్మూర్‌కి వెళ్ళే రహదారి వాహనదారులను మళ్ళించడానికి సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. నాలుగు నెలల్లో పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. ఎప్పటికప్పుడు రైల్వే పనులను పరిశీలించి నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని వారు సూచించారు. రైల్వే బ్రిడ్జి మల్లించే దారిలో గుంతలను పూడ్చి సక్రమమైన రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఏసిపి ట్రాఫిక్, ఎస్ఐ, సిఐ, మాక్లూర్ ఎస్ఐ, రాజశేఖర్, మాక్లూర్ తహసీల్దార్ శేఖర్, ఎంపివో శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, రైల్వే క

క్రీడ

భారీ లక్ష్యం దిశగా కివీస్!

టీమిండియా కొంపముంచిన రోహిత్ చెత్త కెప్టెన్సీ..

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో న్యూజిలాండ్ పట్టు బిగించింది. మరోసారి అద్భుత బౌలింగ్‌తో టీమిండియాను తక్కువ స్కోర్‌కే పరిమితం చేసిన న్యూజిలాండ్... అనంతరం సాధికారికంగా బ్యాటింగ్ చేసి భారీ లక్ష్యం దిశగా ముందుకు సాగుతోంది. మరోవైపు పేలవ బ్యాటింగ్.. రోహిత్ శర్మ చెత్త కెప్టెన్సీ టీమిండియా కొంపముంచాయి. న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్(133 బంతుల్లో 10 ఫోర్లతో 86) హాఫ్ సెంచరీతో రాణించడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి సెక్కండ ఇన్నింగ్స్‌లో 53 ఓవర్లలో 5 వికెట్లకు 198 పరుగులు చేసింది. క్రీజులో టామ్ బ్లుండెల్(30 బ్యాటింగ్) తో పాటు గ్లేన్ ఫిలిప్స్(9 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ నాలుగు వికెట్లు తీయగా.. అశ్విన్ ఒక వికెట్ పడగొట్టాడు. ప్రస్తుతం న్యూజిలాండ్ ఆధిక్యం 301 పరుగులకు చేరింది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలవడం కష్టం. మూడో రోజు ఆటలో న్యూజిలాండ్ 50100 పరుగులు జోడించడం కష్టం.

చెత్త కెప్టెన్సీ.. పేలవ బ్యాటింగ్..

రోహిత్ శర్మ చెత్త కెప్టెన్సీ న్యూజిలాండ్‌కు కలిసిరాగా.. టీమిండియా కొంపముంచింది. తొలి ఇన్నింగ్స్ తరహాలోనే డిఫెన్సివ్ ఫీల్డ్ సెటప్‌తో రో హిత్ టీమిండియాకు నష్టం చేశాడు. అంతకుముందు 16/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకు కుప్పకూలింది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్(7/53) స్టన్నింగ్ బౌలింగ్‌తో టీమిండియా పతనాన్ని శాసించాడు. గ్లేన్ ఫిలిప్స్ 2 వికెట్లు తీయగా.. టీమ్ సౌథీ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(38), యశస్వి జైస్వాల్(30), శుభ్‌మన్ గిల్(30) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

నిరాశపర్చిన కోహ్లీ, పంత్

విరాట్ కోహ్లీ(1), యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్(18), సర్ఫరాజ్ ఖాన్(11),రవిచంద్రన్ అశ్విన్(4), రవీంద్ర జడేజా(38), ఆకాశ్‌దీప్(6), జస్‌ప్రీత్ బుమ్రా(0) దారుణంగా విఫలమయ్యారు. డిఫెన్సివ్ మైండ్‌సెట్‌తో బ్యాటింగ్ చేసి మూల్యం చెల్లించుకున్నారు. రెండో రోజు టీమిండియా 140 పరుగులు చేసి చివరి 9 వికెట్లు కోల్పోయింది. దాంతో న్యూజిలాండ్‌కు 103 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. ఇక తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 259 పరుగులు చేసిన విషయం తెలిసిందే. డెవాన్ కాన్వే(141 బంతుల్లో 11 ఫోర్లతో 76), రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 65) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(7/59), రవిచంద్రన్ అశ్విన్(3/64) కివీస్ పతనాన్ని శాసించారు.

రోహిత్ శర్మా.. వ్యూహం మార్చాలి కదా!: రవిశాస్త్రి

న్యూజిలాండ్‌తో పుణె వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత్ ఆటతీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా కెప్టెన్ రోహిత్ శర్మ నిర్ణయాలపై క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే టీమ్‌ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ ఫీల్డింగ్‌ను సరిగా సర్దుబాటు చేయలేదని విమర్శించాడు. '' అప్పటికే అధిక్యంలో కొనసాగుతున్న జట్టును కట్టడి చేయాలంటే.. వికెట్లు తీయడమే లక్ష్యంగా బౌలింగ్ ఉండాలి. అందుకు తగ్గట్టుగా ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్స్ ఉండాలి. కానీ, న్యూజిలాండ్ 85 పరుగులు చేసే వరకు భారత్ కేవలం 2 వికెట్లు మాత్రమే తీసింది. ఇక్కడ రోహిత్ శర్మ కెప్టెన్సీ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది'' అని రవిశాస్త్రి పేర్కొన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసిన న్యూజిలాండ్ భారత్‌ను 156 పరుగులకే ఆలౌట్ చేసి.. 103 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

ఈ పరిస్థితుల్లో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆ జట్టును కనీసం 120 పరుగులకు కట్టడి చేసే విధంగా టీమ్ ఇండియా వ్యూహం పన్నినట్లయితే.. విజయావకాశాలు ఎక్కువగా ఉండేవని రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. ''న్యూజిలాండ్ ఒక్క వికెట్ కోల్పోకుండా 60 పరుగులు చేసినప్పుడే రోహిత్ శర్మ తన వ్యూహాన్ని మార్చాల్సింది. ఔట్ ఫీల్డ్ ఆటగాళ్లను మోహరించి.. పరుగులను తగ్గించే ప్రయత్నం చేయకుండా.. ఇన్‌ఫీల్డ్ ఉంచి వికెట్లు తీసే ప్రయత్నం చేయాల్సింది. వెంట వెంటనే వికెట్లు పడితే వాళ్లపై ఒత్తిడి పడుతుంది. ఫలితంగా పరుగులను కట్టడి చేసేందుకు వీలుంటుంది'' అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.

వార్నర్‌పై 'జీవిత కాల కెప్టెన్సీ' నిషేధం ఎత్తివేత

ఇటీవల తన టెస్టు రిటైర్‌మెంట్‌ను వెనక్కి తీసుకుంటానని ప్రకటించిన ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు ఊరటనిచ్చే వార్తను ఆ దేశ బోర్డు వెల్లడించింది. ఇప్పటి వరకు అతడిపై ఉన్న 'కెప్టెన్సీ' నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు నిర్ణయం తీసుకుంది. 2018లో సాండ్‌పేపర్ స్కాండల్ నేపథ్యంలో వార్నర్ 'జీవితకాల నాయకత్వం'పై నిషేధం పడింది. తనపై బ్యాన్‌ను తొలగించాలని ఇప్పటికే వార్నర్ విజ్ఞప్తి చేశాడు. ముగ్గురితో కూడిన రివ్యూ ప్యానెల్ సమీక్షించిన అనంతరం ఏకగ్రీవంగా నిర్ణయాన్ని ప్రకటించింది. ఇప్పటివరకు ఆస్ట్రేలియాతో లీగ్‌ల్లోనూ సా రథ్యం చేపట్టకుండా ఉన్న వార్నర్.. రాబోయే బిగ్‌బాష్ లీగ్‌లో ఫ్రాంచైజీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించేందుకు అవకాశం దొరికినట్లైంది . సిడ్నీ థండర్స్‌కు నాయకత్వం వహించనున్నాడు. ''డేవిడ్ వార్నర్ తన పొరపాటుకు బాధ్యత వహించాడు. క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయంపై రివ్యూ చేయాలని కోరాడు. పూర్తిస్థాయిలో సమీక్షించాం. ఆ సంఘటన గురించి వార్నర్ స్టేట్‌మెంట్‌ను తీసుకున్నాం. నిషేధం ఎదుర్కొంటున్నప్పటి నుంచి అతడి ప్రవర్తన, కండక్ట్ చాలా బాగుంది. ఒక్కసారి కూడా ప్ర త్యర్థి జట్టుపై స్లెడ్జింగ్, కవ్వింపు చర్యలు చేయలేదు. దీంతో రివ్యూ పానెల్ వార్నర్ పై మంచి ఉద్దేశంతోనే ఉంది. కాబట్టే అతడిపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తున్నాం'' అని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది.

ఇదీ సాండ్‌పేపర్ స్కాం కథ

స్టీవ్‌స్మిత్ నాయకత్వంలోని ఆసీస్ 2018లో నాలుగు టెస్టుల సిరీస్ ఆడేందుకు దక్షిణాఫ్రికాకు వెళ్లింది. తొలి రెండు టెస్టులను చెరొకటి గెలిచి సమం చేశాయి. మూడో టెస్టులో దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ ఆటగాడు బాన్‌క్రాఫ్ట్ బంతిని రుద్దుతున్నట్లు కనిపించాడు. సాండ్‌పేపర్‌లా ఉన్న గుడ్డ ముక్కను జేబులో దాచిపెట్టినట్లు ప్రత్యర్థి జట్టు ఆరోపించింది. దీనివెనక వైస్‌కెప్టెన్‌గా ఉన్న డేవిడ్ వార్నర్ కీలకపాత్ర పోషించాడని.. బాన్‌క్రాఫ్ట్‌ను చేయమని చెప్పినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ రోజు మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బాన్‌క్రాఫ్ట్ మాట్లాడుతూ.. సాండ్‌పేపర్‌ను ఉపయోగించినట్లు అంగీకరించడం గ మనార్హం. ఈక్రమంలో విచారణ చేపట్టిన క్రి కెట్ ఆస్ట్రేలియా స్మిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించింది. బాన్‌క్రాఫ్ట్‌పై నిషేధం ఎదుర్కొన్నాడు. ఇక వైస్ కెప్టెన్‌గా ఉన్న వార్నర్‌పైనా 'జీవిత కాలం కెప్టెన్సీ' బ్యాన్ విధిస్తూ క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయం తీసుకుంది.

రీల్

థ్రిల్లింగ్ గా 'క' ట్రైలర్..

ఈ దీపావళి కానుకగా రాబోతున్న లేటెస్ట్ చిత్రాల్లో టాలీవుడ్ యంగ్ పైనింగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా దర్శకులు సుజిత్ అలాగే సందీప్‌లు తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ సినిమా క కూడా ఒకటి. కిరణ్ అబ్బవరం కొంచెం గ్యాప్ తీసుకొని ఈ పాన్ ఇండియా సినిమా అనౌన్స్ చేయడంతోనే మంచి బజ్ ని తెచ్చుకున్నాడు. అలా టీజర్ తోనే ఆసక్తి రేపగా ఇప్పుడు సినిమా నుంచి సాలిడ్ ట్రైలర్ ని అయితే మేకర్స్ రిలీజ్ చేశారు. మరి ఈ ట్రైలర్ మాత్రం మంచి థ్రిల్లింగ్ గా కనిపిస్తుంది. మధ్యాహ్నం మూడు గంటలకే చీకటయ్యిపోయే ఓ చిన్న గ్రామంలో జరిగే అనుమానాస్పద పనులు, అక్కడ పోస్ట్ మ్యాన్ గా కనిపించే పాత్రలో కిరణ్ కనిపిస్తున్నాడు. అలాగే తన రోల్ అతడు పర్ఫెక్ట్ గా సెట్ అవ్వగా తనపై యాక్షన్ బ్లాక్ లు, ఇంటెన్స్ ఎమోషన్స్ ని చూపించాడు. అలాగే సినిమాలో ఓ మిస్టీరియస్ మ్యాన్ కూడా కనిపిస్తున్నాడు. వీటితో ట్రైలర్ మాత్రం సినిమాపై మరిన్ని అంచనాలు పెంచింది అని చెప్పాలి. అలాగే సినిమా ట్రైలర్ సామ్ సి ఎస్ స్కోర్ ఇంప్రెసివ్ గా ఉందని చెప్పాలి. మరి 31న వచ్చే సినిమా ఎలా ఉంటుందో చూడాలి.

ఓటిటిలోకి వచ్చేసిన సత్యం సుందరం

రీసెంట్ గా థియేటర్స్ లోకి వచ్చిన పలు క్లీన్ ఎంటర్టైనింగ్ సినిమాల్లో కోలీవుడ్ నుంచి వచ్చిన చిత్రం సత్యం సుందరం కూడా ఒకటి. కార్తీ అలాగే అరవింద స్వామి కాంబినేషన్ లో 96 సినిమా ఫేమ్ సి ప్రేమ్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమా తమిళ్ తో పాటుగా తెలుగులో కూడా మంచి హిట్ అయ్యింది. అయితే ఈ సినిమా ఇపుడు ఓటీటీ ఆడియెన్స్ ని అలరించేందుకు వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు దిగ్గజ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. మరి ఇందులో నేటి నుంచి ఈ చిత్రం స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి ఇందులో పాన్ ఇండియా భాషల్లో అయితే ఈ సినిమా అందుబాటులోకి వచ్చేసింది. మరి ఈ సినిమాని అప్పుడు మిస్ అయ్యినవారు ఇప్పుడు తప్పకుండా చూడొచ్చు. మరి ఈ సినిమాని సూర్య, జ్యోతికలు నిర్మాణం వహించగా తెలుగులో ఆసియన్ సురేష్ వారు విడుదల చేసారు.

స్టైలిష్ లుక్స్‌లో చిరు అండ్ నాగ్

మన టాలీవుడ్ సీనియర్ హీరోస్ లో మెగాస్టార్ చిరంజీవి అలాగే అక్కినేని నాగార్జునలు రియల్ లైఫ్ లో ఎంత మంచి ఫ్రెండ్స్ అనేది చాలా మందికి తెలుసు. మరి ఇపుడు ఈ ఇద్దరు కూడా తమ భారీ సినిమాల్లో బిజీగా ఉండగా రీసెంట్ గా దివంగత నటులు అక్కినేని నాగేశ్వరరావు గారి అవార్డ్స్ వేడుకని కింగ్ నాగ్ అట్టహాసంగా చేసేందుకు సిద్ధం అయ్యారు. మరి ఈ వేడుకకి గాను తన ఫ్రెండ్ మెగాస్టార్ చిరంజీవిని కూడా ముఖ్య అతిథిగా పిలుస్తాను అని కూడా తెలిపారు. మరి అన్నట్టే నేడు చిరంజీవిని కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. అయితే ఈ కలయికపై కొన్ని పిక్స్ అయితే క్రేజీగా మారాయి. ఇద్దరికిద్దరు కూడా ఒక ఊహించని స్టైలిష్ లుకింగ్ లో అదరగొట్టేసారు. కింగ్ నాగ్ ఎప్పటిలానే మంచి స్టైలిష్ లుక్స్ లో కనిపిస్తుండగా తనతో పాటుగా స్టైలిష్ టి షర్ట్ అండ్ జీన్స్ కాస్ట్యూమ్ లో చిరు కనిపించి ఫ్యాన్స్ కి ఫీస్ట్ అందించారు. ఇలా ఇద్దరు కూడా కిల్లింగ్ లుక్స్ తో దర్శనం ఇచ్చి ఫ్యాన్స్ కి నేడు ఊహించని ట్రీట్ ని అందించారని చెప్పాలి.

కేంద్రం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఘటనకు సంబంధించి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఎక్స్‌లో స్పందించారు. 'జమ్ముకశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో ఆర్మీ వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే వార్త చాలా బాధాకరం. ఈ దాడిలో ఇద్దరు కూలీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అమరవీరులకు నివాళి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా' అని అన్నారు. జమ్ముకశ్మీర్‌లో భద్రత, శాంతి నెలకొల్పడంలో కేంద్రంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వ విధానాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. 'వారి వాదనలకు విరుద్ధంగా, వాస్తవికత ఏమిటంటే, నిరంతర ఉగ్రవాద కార్యకలాపాలు, మన సైనికులపై దాడులు, పౌరులను లక్ష్యంగా చేసుకున్న హత్యల కారణంగా రాష్ట్రం ప్రమాదపు నీడలో జీవిస్తోందన్నారు. ప్రభుత్వం తక్షణమే జవాబుదారీతనం వహించాలని, లోయలో శాంతిని త్వరగా పునరుద్ధరించాలని, సైన్యం, పౌరులకు భద్రత కల్పించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఉగ్రదాడిలో మృతి చెందిని వారికి సంతాపం తెలిపారు. ఇలాంటి ఉగ్రవాద చర్యలను ఎంత ఖండించినా తక్కువేనన్నారు. 'జమ్ము కశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో ఉగ్రవాదుల దాడిలో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందిన వార్త చాలా బాధాకరమైనది, ఇద్దరు పోర్టర్‌లు కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నాగరిక సమాజంలో హింస, ఉగ్రవాదం ఆమోదయోగ్యం కాదని, దీనికి ఎంతటి ఖండన సరిపోదని ప్రియాంక గాంధీ అన్నారు.

2019 నుంచే సమస్యలు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ విచారణలో భాగంగా శుక్రవారం కమిషన్ చీఫ్ జస్టిస్ పిసి ఘోష్‌కు ఆయన వివరాలు అందజేస్తూ మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలకు అయిన ఖర్చుల వివరాలను తెలిపారు. బ్యారేజీలకు ఒరిజినల్ ఎస్టిమేషన్ ప్రారంభంలో మేడిగడ్డ రూ. 2591 కోట్లు, అన్నారంకు రూ. 1785 కోట్లు, సుందిళ్లకు రూ. 1437 కోట్లు అవుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులు భావించారని, అయితే ఈ మూడు బ్యారేజీలు పూర్తి అయ్యేసరికి ఖర్చులు భారీగానే పెరిగాయన్నారు. దేనికి ఎంతెంత ఖర్చు అయ్యిందన్న కమిషన్ ప్రశ్నకు సమాధానమిస్తూ మేడిగడ్డకు రూ. 4613 కోట్లు, అన్నారంకు రూ. 2700 కోట్లు, సుందిళ్లకు రూ. 2200 కోట్లకు పెరిగిందన్నారు. ఇలా వాస్తవ అంచానలతో పోలిస్తే కెసిఆర్ సర్కారు హయాంలో వ్యయం రెంట్టింపు అయ్యిందని వెల్లడించారు. కాగా మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై వేసిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పకుండా వీటిని అఫిడవిట్ రూపంలో అందజేస్తామని కమిషన్‌కు తెలిపారు. కాగా కాళేశ్వరం సవరించిన అంచనాలను ఎవరు ఆమోదించారన్న ప్రశ్నలకు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రెటరీలు ఆమోదం తెలిపారన్నారు. ఈ మేరకు శుక్రవారం కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు మూడో సారి ఆయన హాజరై పలు వివరాలు అందజేయడం గమనార్హం. కాగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకే కాళేశ్వరం డిపిఆర్ సిద్ధం చేశామని చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆచీతూచీ వ్యవహరిస్తూ కమిషన్‌కు ఆయన సమాధానాలు ఇచ్చారు. కాగా మధ్యాహ్నం భోజన విరామం అనంతరం చీఫ్ ఇంజనీర్ డిజైన్స్ కెఎస్ఎస్ చంద్రశేఖర్‌ను కూడా కాళేశ్వరం కమిషన్ విచారించింది. డిజైన్స్ అండ్ డ్రాయింగ్స్ వేసి ముందు తీసుకోవలసిన జాగ్రత్తలను తీసుకున్నారా? డిజైన్లు సరిగ్గా లేవని మీ శాఖపై ఆరోపణలు ఉన్నాయి దానిని మీరు అంగీకరిస్తారా ? అని కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ కుంగి పోవడానికి ప్రధాన కారణం డిజైన్లు సరిగ్గా లేకపోవడం వల్లనేనా అని నిలదీసింది. కాగా డిజైన్లు తయారు చేసే వరకు తమ విధి అని, పిల్లర్ల డ్యామేజీకి డిజైన్లకి ఎలాంటి సంబంధం లేదని ఆయన సమాధానం ఇచ్చారు. డిజైన్స్ అండ్ డ్రాయింగ్స్ అంశంలో సిడబ్ల్యుసి ఐఎస్ కోడ్ నిబంధనలను తాము పాటించామని, అయితే ఉన్నట్టుండి మేడిగడ్డ కుంగి పోయిందన్నారు. దయాఫ్రామ్ సిఖెండ్ ఫ్లైల్లపైనా కమిషన్ పలు ప్రశ్నలు వేయగా వాటిన్నింటికీ చంద్రశేఖర్ సమాధానాలు ఇస్తూ సైట్ కండిషన్స్ ఆధారంగా డిజైన్లు డ్రాయింగ్‌లలో మార్పులు చేయమని అప్పటి కాళేశ్వరం సిఇ ఆదేశంతోనే చేశామన్నారు.

ప్రైవేటు వైద్య సంస్థలు ముందుకు రావాలి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా

ప్రజాపక్షం / హైదరాబాద్: వైద్య సేవలు ప్రజలకు భారం కాకుండా ప్రైవేటు, చారిటీ ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని పేదలు, సామాన్యులకు నామమాత్రపు ఫీ జులతో అందించేందుకు ప్రైవేటు యాజమాన్యాలు ముందుకు రావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు. సామాన్యుడికి మెరుగైన వైద్య సేవలను ప్రభు త్వ ఆసుపత్రులలో ఉచితంగా అందజేస్తున్నామని, ప్రై వేటు వైద్య సంస్థలకు కూడా తమ వంతు సేవలు అం దించాలని ఆయన అన్నారు. మెడి స్టార్ హాస్పిటల్ తమ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభు త్వం జా రీ చేసిన తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు ఓపి సేవలకు రూ.10 ల ఫీజును మాత్రమే తీసుకోవాలని రూపొందించిన వాల్ పోస్టర్‌ను మంత్రి దామెదర రాజనర్సిం హ హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయం లో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మం త్రి రాజనర్సింహ మాట్లాడుతూ మెడిస్టార్ యాజమా న్యం ప్రభుత్వం జారీ చేసిన తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు ఓపి సేవలకు కేవలం రూ.10 ల నామమాత్రపు ఫీజు తీసుకోవడం ఆసుపత్రి సేవభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మెడి స్టార్ ఆసుపత్రి ఎండి డాక్టర్ వెంకటేశ్వర్లుతో డాక్టర్ కిరణ్, డాక్టర్ శివ మోహన్ రెడ్డి, డాక్టర్ లత పాల్గొన్నారు.

రాష్ట్రానికి నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

న్యాయ శాఖ కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శిలను ఆదేశించింది. విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. ఈలోగా కౌంటర్లు వేయాలని వాళ్లను ఆదేశిస్తూ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. చట్ట ప్రకారం ఆర్డినెన్స్ ద్వారా హైడ్రాకు అధికారులు కట్టబెట్టడానికి వీల్లేదని పిటిషనర్ వాదన. చెరువులు, సరస్సులు, కుంటలు రక్షణ కోసం హైడ్రా అధికారులు కల్పిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్ను రద్దు చేయాలని పిటిషనర్ వాదన. విచారణ 3 వారాలకు వాయిదా పడింది.

తెలంగాణలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు

మలేషియాకు మంత్రి తుమ్మల ఆహ్వానం

ప్రజాపక్షం /హైదరాబాద్ : తెలంగాణాలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పడానికి పెట్టుబడులతో ముందుకు రావాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా దేశ వ్యవసాయ మంత్రి మహ్మద్ బిన్ సాబును ఆహ్వానించారు. మలేషియా పర్యటనలో భాగంగా మూడో రోజు శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా దేశ వ్యవసాయ మంత్రి మహ్మద్ బిన్ సాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి తుమ్మల వారిని ఆహ్వానించారు. అనంతరం ఫెల్డా చైర్మన్ అహ్మద్ షాబేరి చీక్‌తో పాటు ప్రతినిధులతో సమావేశమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ పామ్ రంగంలో పెల్డా సాధించిన ప్రగతిని, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ పామ్ రైతులకు ప్రయోజన కరంగా వుండే పద్ధతిలపై చర్చించారు. అదేవిధంగా మలేసియాలో భారత హై కమిషనర్ బిఎన్. రెడ్డి ఆహ్వానం మేరకు మంత్రి తుమ్మలతోపాటు అధికారుల బృందం వారి ఆతిథ్యం స్వీకరించి, వారితో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. యాంత్రికరణకు సంబంధించి తెనాసియా ప్రైవేట్ లిమిటేడ్ కంపెనీని సందర్శించి అక్కడ వివిధ రకాల యంత్రాలు, పనిముట్లు, వాటి పని విధానాలను సైతం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారుల ప్రతినిధుల బృందం పరిశీలించింది.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com